Vol. VI

No. 1

# THE

Oral Answers to Questions

Point of Information

re : Printed Pamphlets [illegible] from Ladies Gallery.

Matters Under Rule 328 :

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker : .. Sri T. Satyanarayana.

Deputy Speaker : .. Sri A. Bheem Reddy.

Panel of Chairmen : .. 1. Sri N. Venkataratnam.

2. Sri V. Nageswara Rao.

3. Sri B. Vasudeva Rao.

4. Kum. T. Venkataratnam.

5. Sri D. K. [illegible] [illegible]

6. Sri P. [illegible] [illegible]

Secretary : .. Sri [illegible]

Deputy Secretaries : .. 1. Sri M. [illegible]

[illegible]

Assistant Secretaries [illegible]

## CONTENTS—(Contd.)


PAGES

Statement by the Chief Minister :

re : Decision taken on the Damages due to Heavy Rains in August, 1983. .. 67

Papers laid on the Table. .. 68

Presentation of the Report of the Committee of Privileges. .. 70

Government Bills :

The Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited (Merger of Certain Co-operative Societies) Bill, 1983 (Introduced). .. 70

The [illegible] Cooperative Spinning Mills (Regulation) [illegible] (Introduced) .. 71

Annual Financial Statement (Budget) for 1983-84 :

Demands for Grants .. 71

[illegible]

Vol. VI

No. 2

5th September, 1983.
(Monday)
14 Bhadra, 1905 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 101 |
| Short Notice Questions and Answers. | .. 121 |
| Written Answers to Questions. | .. [illegible] |
| [illegible] House. | [illegible] |
| [illegible] | |
| re: [illegible] by Agricultural [illegible] | |
| re: Eviction of Houses [illegible] Sections in Nasbatpalli [illegible] | |
| Business of the House. | |
| Calling Attention [illegible] | |
| [illegible] | |

## CONTENTS—(Contd.)


PAGES

Paper placed on the Table:

Adoption of the Report of the Committee on Privileges .. 163

Government Bills :

(1) The Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) Amendment Bill, 1983. (Introduced) .. 164

(2) The Indian Treasure Trove (Andhra Pradesh Amendment) Bill, 1983. (Introduced) .. 164

(3) The Andhra Pradesh Agricultural Indebtedness (Relief) (Amendment) Bill, 1983. (Introduced) .. 165

(4) The Andhra Pradesh Public Property (Prevention of Destruction and Loss) Bill, 1983. .. 165

Annual Financial Statement (Budget) for 1983-84 : .. 165

Demands for Grants—

Police Administration

[illegible]

Administration [illegible]

Appendix.

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Nineteenth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday the 5th September, 1983

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Construction of Godowns at Makloor and Gundaram

171—

*415-Q.—Sri M. J. Thomas Chowdary (Dichpalli):—Will the Minister for Agriculture and Co-operation be pleased to state :

(a) whether MARKFED E.E. Industries Bhavan, Hyderabad has called any tenders for construction of Godowns at Makloor, Nizamabad and at Gundaram;

(b) if so, when;

(c) who are the contractors;

(d) what is the total amount estimated for its construction;

(e) under the Management of MARKFED E.E. how much land was purchased for construction of godowns;

(f) the amount spent for construction of godowns;

(g) No. of officers who were suspended in the MARKFED, Hyderabad by S. K. Arora, M.D., MARKFED; and

(h) how are they reinstated in the same place by the past Government?

*An asterisk before the name indicates confirmation by the Member.

వ్యవసాయ, సహకార శాఖల మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :—

8.50 a. m. (ఎ) మాక్లూరు, నిజామాబాదుల్లో గోదాముల నిర్మాణానికి మాత్రమే టెండర్లను పిలవడం జరిగింది. గుండారాంలో గోదాము నిర్మాణానికి పిలవ లేదు.

(బి) ఈ మూడు గోదాముల నిర్మాణానికి గాను 13-9-82న టెండర్లను ఒకసారి పిలవడం జరిగింది. ఆ తర్వాత 27-1-83 తేదీన పిలవడం జరిగింది.

(సి) అతి తక్కువ టెండర్లు యిచ్చిన నిజామాబాదు గోదాము నిర్మాణానికి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డికి, మక్లూరుకు శ్రీ పి. పురుషోత్తమరావుకు అప్పగించడం జరిగింది.

(డి) వాటి నిర్మాణానికి రూ. 1.05 లక్షల చొప్పున మొత్తం రూ. 3.15 లక్షలు ఖర్చు అవుతుంది.

(ఇ) ఈ గోదాముల నిర్మాణానికి భూమి కొనలేదు.

(ఎఫ్) నిజామాబాదులో మాత్రమే యిప్పుడు పని మొదలై చేయడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఖర్చుపెట్టింది రూ. 15,774, రూ 14,229.

(జి) ఎవరినీ సస్పెండు చేయలేదు.

(హెచ్) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## Allotment of Post-Graduate Medical Seats to the Sons of VIPS.

172—

* 419-(M) Q:—Sri N. Indrasena Reddy (Malakpet):- Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that the Post-graduate Medical seats meant for reciprocal basis were given by the Ministers to their sons and sons-in-laws in 1982;

(b) whether the Post-graduate Medical Students Association has given a representation to the Government in this regard; and

(c) if so, what action the Government has taken or proposes to take to do justice in this regard?

వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ ఎస్. రామమునిరెడ్డి):-(ఎ) లేదండి.

(బి) లేదండి

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మంత్రిగారు దేనికి కూడాలేదని చెప్పినారు. అసలు యీ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్స్ ఏ రకంగా ఎవరికి యిచ్చినారు? ఇచ్చిన తర్వాత వారిని ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలు ఉందా? ఇప్పుడు

లేదని అన్నారు. దీనిని గురించి తర్వాత చెబుతాను. ముందువాటి గురించి చెప్పాలి.

శ్రీ ఎస్. రామముని రెడ్డి :—అధ్యక్షా, యింతవరకు యీ గవర్నమెంటు యిక్కడ నుంచి రెసిప్రోకల్‌గా కర్ణాటకకు పంపడానికి అప్లికేషన్స్ పిలువడం జరిగింది. ఆ అప్లికేషన్స్‌లో 4 పేర్లు యిక్కడ నుంచి సెలక్ట్ చేసుకోవడం జరిగింది. ఎమ్.ఎస్. జనరల్ సర్జరీకి డా. ఎస్.పి. రవీంద్రనాథ్‌కు, డా. బి భాస్కరరావు, ఎమ్. ఎస్. జనరల్ మెడిషన్‌కు, వి. బ్రహ్మారెడ్డి, డా. పి. సుబ్బారెడ్డి వీరిని యీ నలుగురిని తమిళనాడుకు పంపించడం జరిగింది. అయితే కర్ణాటకకు మాత్రం అబ్‌స్ట్రిక్ట్రిక్స్ గైనకాలజీలో కె. సుగుణాదేవిని, ఎమ్. డి. ఆర్థోపెడిక్‌లో రమేశ్ బాబును పంపించడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ఇప్పుడు రెండు స్టేట్స్‌కే చెప్పినారు. కాశ్మీరుకు యెవరిని పంపించినారు? ఇక్కడ ట్రాన్స్‌ఫర్ చేయడానికి ప్రోవిజన్స్ ఉన్నాయా? ప్రోవిజన్స్ లేనప్పుడు యెట్లా చేయించారు? ఈ ప్రభుత్వము వచ్చిన తర్వాత కూడా ట్రాన్స్‌ఫర్స్ అనుమతిస్తున్నదా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:— జమ్మూ అండ్ కాశ్మీరుకు పంపించడం లేదు. ఈపోస్టు గ్రేడ్యుయేట్స్ 6 సీట్స్‌కు మాత్రమే యీ రెసిప్రోకల్‌గా తీసుకోవడం జరిగింది. ట్రాన్స్‌ఫర్ మాత్రం ఎలా చేయడం లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం(గుంటూరు—2) :- ఈ విషయమై చాలా గందరగోళం జరిగిన సంగతి మీకు తెలుసు. ఈ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్స్ ముఖ్యంగా మంత్రులు కొడుకు, కూతుళ్ళకు, అల్లుళ్ళకు యిస్తున్నారని వారికి రావడం లేదని చాలా గందరగోళం జరిగింది. ఇప్పుడు మంత్రిగారు చదివిన పేర్లలో యెవరయినా ఐ.ఏ.ఎస్ ఆఫీసర్స్ కాని, యితర ఉద్యోగస్తులు కాని, మంత్రులు కాని, ఎం.ఎల్.ఎలు కాని, వారికి సంబంధించిన బంధువులు ఉన్నారా? వారికి సంబంధించిన పేర్లు ఉన్నాయి. నేను తర్వాత చెబుతాను.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:— అధ్యక్షా, ఇందులో తండ్రి పేరు మాత్రమే ఉంటుంది. ఇందులో ఐ.ఏ.ఎస్. ఆఫీసర్స్, మంత్రులు కొడుకులు కాని యెవరూ లేరని మనవిచేస్తున్నాము.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఈ జవాబు సంతృప్తికరంగాలేదు. ఎందుచేతనంటే ప్రశ్నలోనే 1982 సంవత్సరములో మంత్రులు తమ కుమారులకు, అల్లుళ్ళకు యిచ్చుకున్న విషయం వాస్తవమేనా అని ప్రశ్న వేసినప్పుడు ఇందులో వారి తండ్రి పేరు మాత్రమే ఉన్నాయని అంటే ఆ పేర్లు విచారించి వారికి సంబంధించిన వారు యెవరున్నారు. ఉదాహరణకు యెవరూ యేమి అనుకోము అంటే చెబుతాను. డా. రవీంద్రనాథ్ గారి పేరు మంత్రిగారు చదివినారు. వీరు మన ప్రతిపక్ష నాయకులుగారి అల్లుడనే సంగతి తెలుస్తుంది, ఇది నిజమేనా? ఇటువంటి వారు యెవరయినా ఉన్నారా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:—ఈ అప్లికేషన్‌లో వారి తండ్రి పేరు ఉంటుంది. కాని యెవరి అల్లుడు, యెవరి మామ అనేటటువంటి విషయాలు యేమీ ఉండవు. ఇది గవర్నమెంటు చేసిన సెలక్షను. దీనిలో మార్కులు వేసినేనని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :—పాత ప్రభుత్వం సెలక్ట్ చేసిన విషయం అంటున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు సమీక్షించి దానిలో లోపాలు సరిదిద్దడానికి అవకాశం ఉందా? లేదా?

శ్రీ ఎస్. రామముని రెడ్డి :—ఇప్పుడు దీనిని సరిదిద్దడానికి విద్యార్థుల భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుంది. ఇప్పటికే రెండవ సంవత్సరం అయింది, కనుక యిప్పుడు సరిదిద్దేందుకు వీలు లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—ఇది చాలా ప్రధానమయిన విషయం. గత శాసన సభలో యీ విషయంపైన మిగతా మిత్రులు కొంత ఆందోళన చేయడం జరిగింది, అప్పుడున్న ప్రభుత్వం దీనిని దాటవేసింది. ఎవరు ఎవరు అల్లుడు అనే విషయం యిన్వెస్టిగేషను లేదని మంత్రిగారు అంటున్నారు. యీ యొక్క సెలక్షన్ చేసే దానికి అర్హులైన అధికార్లు యెవరు? దీనికేమైన కమిటీ ఉందా? ఈ సెలక్షన్‌కు బేసిస్ యేమిటి? అంతకు ముందు దుర్వినియోగం చేసినారు కాబట్టి యీ ప్రభుత్వం అయినా సరే యీ రెసిప్రోకల్ బేసిస్ మీద యిచ్చేటటువంటి సీట్స్‌కు స్పష్టమైన ప్రతిభ ఆధారంగా యిక మీదట అయినా సీట్స్ యిచ్చే ఆలోచన యీ ప్రభుత్వం చేస్తుందా ?

శ్రీ ఎస్. రామముని రెడ్డి:—ఇప్పటివరకు యీ పోస్టుగ్రాడ్యుయేట్స్ రెసిప్రోకల్ సీట్స్ గురించి ఏమి ఆలోచించలేదు. ఒకవేళ అటువంటి ఆలోచన యేమైన ఉంటే ప్రతిభ ఆధారంగా తీసుకుంటాము. దీనికి ఒక సెలక్షన్ మాదిరిగా పెట్టి న్యూస్ పేపర్లో ఆడ్వర్ టైజ్ చేసిన తర్వాత కాని అప్లికేషన్స్ కాల్ ఫర్ చేయకుండా చేయము. గౌరవసభ్యులేమైనా సూచనలు చేస్తే ఆ సూచనలు తీసుకుంటాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—గైడ్‌లైన్స్ యేమిటో జి.ఒ. ఉండాలి కదా. ఆ ప్రకారం గైడ్‌లైన్స్ యేమిటి? ఒకవేళ గత ప్రభుత్వం తప్పు చేసి ఉంటే, మంత్రులు కాని, ఆ నాడు ఉండే అధికారులు కాని వారి బిడ్డలకు సీట్స్ యిచ్చుకొని ఆ బిడ్డల యొక్క సీట్స్ రద్దు చేయాలని చెప్పను కాని, I want to know as to what were the guide-lines on which selection is made. ఈ యిరిగ్యులారిటీస్‌కు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :—ఇంతవరకు గైడ్‌లైన్స్ లేవని యింతకు ముందే చెప్పినాను. కేవలం డిస్క్రిషన్ ఆధారంగా వారిష్టం వచ్చిన వారికి యివ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—గైడ్‌లైన్స్ లేవు. గైడ్‌లైన్స్ లేకుండా సీట్స్ యిచ్చుకోవడం యేమిటి? గవర్నమెంటు డిస్క్రిషన్ అంటే మార్కులు

తక్కువ ఉన్నవారికి యిట్లా యివ్వడమేనా? ఆరు సీట్స్ పెట్టుకున్నాము నా యిష్టం వచ్చిన వారికి యిచ్చుకుంటాము, అమ్ముకుంటాము అంటే that is wrong. It must be according to law or according to Government order. దీనికి కొంత బేసిస్ ఉండాలి. దీనిమీద విచారణ జరిపిస్తారా? ఏ పరిస్థితిలో యింతకు ముందు యెవరిని సెలక్టు చేసినారో, ఆ సెలక్టు చేయడానికి బాధ్యులెవరో తేలడానికి విచారణ జరిపిస్తారా?

శ్రీ ఎస్. రామముని రెడ్డి:—ఇంతవరకు గైడ్‌లైన్స్ లేవు. వీటిలో యేమైనా అవకతవకలు జరిగి వచ్చిన అప్లికేషన్స్‌లో తక్కువ మార్కులు వచ్చిన వారికి సీట్స్ యిచ్చిన పరిస్థితులు ఉంటే తగిన విచారణ జరిపిస్తాము.

శ్రీమతి గ్రంధిమాధవి (విశాఖపట్టణం—1) :—అక్కడ నుంచి యిక్కడకు మధ్యలో ట్రాన్స్‌ఫర్ చేసే ఆలోచన లేదని, ఇప్పటివరకు లేకపోయినా యిక మీదట అటువంటి ఆలోచన ఉందా అనేది వారి దగ్గర పూర్తి యిన్ఫర్మేషన్ లేదని అన్నారు. ఎవరు సిఫార్సుచేస్తే యే డిస్క్రిషన్ మీద యిచ్చినారనేది తర్వాత అయినా సభకు తెలియజేస్తారా?

శ్రీ ఎస్. రామముని రెడ్డి:—ట్రాన్స్‌ఫర్లు మాత్రం చేయలేదు. ఇంతవరకు జరిగిన సిఫార్సులు పేపర్లో ఉండవనేది గౌరవ సభ్యులకు తెలుసునని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ):—ఈ రెసిప్రోకల్ సీట్స్ విషయంలో యెవరికి సీట్స్ యివ్వాలనేది ప్రభుత్వ తుది నిర్ణయం. ఇది ఫలానా వారికి యివ్వాలనే గైడ్‌లైన్ ఉందా? ఎందుచేతనంటే గవర్నమెంటు డిస్క్రిషన్ కనుక ఆ విద్యార్థుల యొక్క ఆర్థికపరిస్థితులు, సాంఘికపరిస్థితులు దృష్టిలో పెట్టుకొని యిస్తే తప్పా? అటువంటి వాటిపైన నిషేధం ఉందా? ఇట్లా యివ్వకూడదా? ఈ విషయాల పైన యీ ప్రభుత్వ చట్టం యేమైనా ఉందా? వెంకయ్యనాయుడుగారు ప్రతిభ మీద అన్నారు. ప్రతిభ మీద అంటే యింటర్మీడియట్‌లో పాస్ అయిన ప్రతిభా? నిన్న ఎంట్రెన్స్ పరీక్ష పెట్టిన ప్రతిభా? లేకపోతే దేనిని కొలబద్దగా పెట్టుకుంటారు? లేక యివన్నీ లేకుండా గవర్నమెంటు తనంతటతానుగా యివ్వడం సమంజస మని ఫీల్ అయితే అటువంటి అవకాశం ఉందా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:—గౌరవ సభ్యులు ఎం.బి.బి.ఎస్. గురించి మాట్లాడుతున్నారు. అది కాకుండా ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడిన, సెక్షన్స్ యేమైనా సెలక్షన్ చేస్తే అటువంటిది మా పరిధిలోకి తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:— కాశ్మీరు నుండి, సయ్యాదాలి డి.ఎం.ఓ ఆఫీసులో ఒక పొజిషన్‌లో ఉండేటటువంటి కొడుకుకో, బిడ్డకో సీటు యిప్పించు కున్న తరువాత అక్కడ నుంచి ఇక్కడకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇది కాదని చెబితే కాదని చెప్పమనండి, తర్వాత నేను ప్రివిలేజ్ మోషన్ మువ్ చేస్తాను.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— మా గవర్నమెంటు వచ్చిన తర్వాత పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులను యెవరిని ట్రాన్స్‌ఫర్ చేయలేదు.

Mr. A. Madan Mohan (Siddipet) :—Since my name was referred I have to give personal explanation. First of all, I am very clear that in no way, the previous Government has departed from the rules then existing. Secondly, as per as P.G. seats are concerned, the correspondence was going on with Sister States, we have already arrived with an understanding in respect of B.D.S. seats and certain seats were reserved under National integration. It is not only with the Andhra Pradesh Government. All the Medical Ministers of Southern States i.e., from Tamil Nadu, Karnataka and Andhra Pradesh met and decided this concept of National integration and decided to reserve certain seats on reciprocal basis. Certain names were sent and interviews were conducted and selections made, Incidently, one are two candidates may be the relatives of the Ministers. So, there have never been the departure from the rules existing then.

Sri N. Venkataratnam:—Imust thank the Hon'ble Leader of the opposition. వారు చదివిన పేర్లలో, వారికి సంబంధించిన కులాలు గాని, పేర్లు గాని లేవు. వున్నా అది డిస్‌క్వాలిఫికేషన్ ఏమీ కాదు. నేషనల్ ఇంటిగ్రేషన్ యిచ్చారని అన్నారు. ఆంధ్రులు, నేషనలునూ తమిళులు ఒక నేషనల్ కాదు. అందరిది ఒకే నేషన్. తెలుగు వాళ్లు అక్కడకు వెళ్లి చదివితే నేషనల్ ఇంటిగ్రేషన్ ఇంప్రూవ్ కాదు. ఇది ముందు జనానికి వర్తిస్తుంది. అక్కడ నేషనల్ ఇంటిగ్రేషన్ కోసము పంపారు. రూల్సు ప్రకారం అక్కడ చదివించేది, సంవత్సరము కాగానే ఇక్కడకు పంపేది. అటువంటి విషయంలో ఈ రవీంద్రనాథ్ అనే డాక్టరు విషయంలో మద్రాసు నుండి ఉస్మానియాకు బదిలి చేయించుకొన్నారు. అది నేషనల్ ఇంటిగ్రేషన్‌కు విరుద్ధము కాదా?

(ఇంటరప్షన్స్) ......బెల్......

శ్రీ ఎ. మదన్ మోహన్ :— నేను అంత భయపడి మాట్లాడే అవసరం లేదని నాకు ఏమీ లేదు.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— బదిలీ చేయడంలో అలా చేయడంలేదని పత్ర్యులకు ఇదివరకే చెప్పాను.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :— తెలుగు దేశం ప్రభుత్వము వచ్చిన తరువాతనే మద్రాసునుండి ఇక్కడకు బదిలీ జరిగాయా? ఎవరెవరికి బదిలీలు జరిగాయి.

మిస్టర్ స్పీకర్ :— మీ దగ్గర బోగ్గట్టా వుంటే పంపించండి.

## Scheme for Eradication of Filaria

173—

*416-(P)-Q.—Sarvasri P. Appala Naidu (Paravada), P. Ashok Gajapathi Raju (Vijayanagaram), Ch. Ayyanna Patrudu (Naasipatnam)

and P. Appala Narasimham (Pendurti) :—Will the Minister for Health and Medical be pleased to state:

(a) what are the schemes in existence with regard to the eradication of filaria.

(b) the steps taken to implement the eradication programme in Parvada village of the Sabbavaram taluk of Visakhapatnam district; and

(c) if not, the reasons therefor?

ఆరోగ్య, వైద్యశాఖమంత్రి (శ్రీ ఎస్. రామమునిరెడ్డి):— రాష్ట్రంలో ఫైలేరియా నియంత్రించుటకు వివిధ ప్రాంతాలలో ఈక్రింది ఆరు పథకాలు పని చేస్తున్నాయి.

1. పట్టణ ఫైలేరియా నియంత్రణ యూనిట్లు .. 24
2. ఫైలేరియా చికిత్సాలయాలు .. 4
3. ఫైలేరియా సర్వేయూనిట్లు .. 2
4. ఫైలేరియా పరిశోధన శిక్షణ కేంద్రం, కాకినాడ .. 1
5. వ్యాధి గుర్తింపు, చికిత్సా కేంద్రం, నారాయణరావు పేట. .. 1
6. గ్రామీణ ఫైలేరియా నియంత్రణ ప్రాజెక్టు, శ్రీకాకుళం.

(బి) పర్వాడ గ్రామంలో విస్తృతమైన సర్వే చేపట్టడం జరిగింది. గ్రామంలో మైక్రో ఫైలేరియా రేటు 10.8 శాతం ఉన్నదని సర్వే వల్లతెలిసింది. 2,982 మొత్తం జనాభాలో 121 మందికి మైక్రో ఫైలేరియా ఉన్నట్లుగా కనుగొనడమైంది. వారందరికి తగు చికిత్స చేశారు.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. అప్పలనాయుడు:— మంత్రివర్యులు ఫైలేరియాను గురించి చెప్పారు దాని తాలూకు వివరాలు నా దగ్గర వున్నాయి. 1981లోనే కాకుండా 76 నుండి కూడా నేను సర్పంచిగా వున్నప్పటి నుండి కూడా ఫైలేరియా అక్కడ చాలావిస్తృతంగా వుంది. దానిమీద చర్య తీసుకోవలెను. అప్పటి ప్రభుత్వానికి తెలియజేశాను. శాసన సభ్యుని అయిన తరువాత కూడా ఫిబ్రవరిలో డైరెక్టరుకు కాగితం పెట్టాను. ఫైలెరియామీద చర్య తీసుకొమ్మని మాకు డైరెక్షన్ రాలేదని నాకు సమాధానంవచ్చింది. ప్రభుత్వము ఉత్తరువులు యివ్వకపోవడం వాస్తవమేనా ఇప్పటికైనా పర్వాడలో ఫయిలేరియా నిర్మూలనకు ఆదేశాలిస్తారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:—ఫయిలేరియా పరవాడలో గాని, ఎక్కడయినా గ్రామ పంచాయితీలో గాని, వుంటే, ప్రభుత్వము తరపున 2/8 గ్రాంటు ఇస్తున్నాము, అందాజుగా సంవత్సరానికి ఆరు వేలు ఖర్చు వుంటుంది. 2/3 పంచాయితీనే బేర్ చేస్తుందని రెజుల్యూషన్ పాస్ చేస్తే, ప్రభుత్వము గ్రాంటు ఇన్ఎయిడ్ చేయడమే కాకుండా, మందులు కూడా సప్లయి చేస్తుంది.

and P. Appala Narasimham (Pendurti) :—Will the Minister for Health and Medical be pleased to state:

(a) what are the schemes in existence with regard to the eradication of filaria.

(b) the steps taken to implement the eradication programme in Parvada village of the Sabbavaram taluk of Visakhapatnam district; and

(c) if not, the reasons therefor?

ఆరోగ్య, వైద్యశాఖమంత్రి (శ్రీ ఎస్. రామమునిరెడ్డి):— రాష్ట్రంలో ఫైలేరియా నియంత్రించుటకు వివిధ ప్రాంతాలలో ఈక్రింది ఆరు పథకాలు పని చేస్తున్నాయి.

| | | | |
|---|---|---|---|
| 1. | పట్టణ ఫైలేరియా నియంత్రణ యూనిట్లు | .. | 24 |
| 2. | ఫైలేరియా చికిత్సాలయాలు | .. | 4 |
| 3. | ఫైలేరియా సర్వేయూనిట్లు | .. | 2 |
| 4. | ఫైలేరియా పరిశోధన శిక్షణ కేంద్రం, కాకినాడ | .. | 1 |
| 5. | వ్యాధి గుర్తింపు, చికిత్సా కేంద్రం, నారాయణరావు పేట. | .. | 1 |
| 6. | గ్రామీణ ఫైలేరియా నియంత్రణ ప్రాజెక్టు, శ్రీకాకుళం. | | |

(బి) పర్వాడ గ్రామంలో విస్తృతమైన సర్వే చేపట్టడం జరిగింది. గ్రామంలో మైక్రో ఫైలేరియా రేటు 10.8 శాతం ఉన్నదని సర్వే వల్ల తెలిసింది. 2,982 మొత్తం జనాభాలో 121 మందికి మైక్రో ఫైలేరియా ఉన్నట్లుగా కనుగొనడమైంది. వారందరికి తగు చికిత్స చేశారు.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. అప్పలనాయుడు:— మంత్రివర్యులు ఫైలేరియాను గురించి చెప్పారు దాని తాలూకు వివరాలు నా దగ్గర వున్నాయి. 1981లోనే కాకుండా 76 నుండి కూడా నేను సర్పంచిగా వున్నప్పటి నుండి కూడా ఫైలేరియా అక్కడ చాలావిస్తృతంగా వుంది. దానిమీద చర్య తీసుకోవలెను. అప్పటి ప్రభుత్వానికి తెలియజేశాను. శాసన సభ్యుని అయిన తరువాత కూడా ఫిబ్రవరిలో డైరెక్టరుకు కాగితం పెట్టాను. ఫైలెరియామీద చర్య తీసుకొమ్మని మాకు డైరెక్షన్ రాలేదని నాకు సమాధానంవచ్చింది. ప్రభుత్వము ఉత్తరువులు యివ్వకపోవడం వాస్తవమేనా ఇప్పటికైనా పర్వాడలో ఫయిలేరియా నిర్మూలనకు ఆదేశాలిస్తారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:—ఫయిలేరియా పరవాడలో గాని, ఎక్కడయినా గ్రామ పంచాయితీలో గాని, వుంటే, ప్రభుత్వము తరపున 2/3 గ్రాంటు ఇస్తున్నాము, అందాజుగా సంవత్సరానికి ఆరు వేలు ఖర్చు వుంటుంది. 2/3 పంచాయితినే బేర్ చేస్తుందని రెజుల్యూషన్ పాస్ చేస్తె, ప్రభుత్వము గ్రాంటు ఇన్ఎయిడ్ చేయ్యడమే కాకుండా, మందులు కూడా సప్లయి చేస్తుంది.

శ్రీ పి. అప్పలనాయుడు :— పంచాయితీ ఖర్చును భరించే స్థితిలో లేదు. ప్రభుత్వమే ఇటువంటి రేర్ కేసులలో నిర్మూలన చేయటానికి అవకాశముందా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:— గౌరవ సభ్యులు అటువంటివి ప్రభుత్వ దృష్టికి తెస్తె, తప్పకుండా ప్రభుత్వము దానిని గురించి పరిశీలిస్తుంది.

శ్రీ పి. అప్పలనాయుడు :— ఇదివరకే ఆ విషయంగురించి చెప్పాము. విశాఖపట్టణం జిల్లాలో, పర్వాడ గ్రామంలో ఈ జబ్బును గురించి 6 సంవత్సరాల నుండి నేను చెబుతూ వస్తున్నాను. దానిని గురించి జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:— ఈ విషయం గురించి అధికారులకు తెలియజేస్తాను. ఇది నిర్మూలించడానికి చర్యలు తీసుకొమ్మని చెబుతాను.

గౌరవ సభ్యులు:—ఫయిలేరియా విజయనగరంలో విస్తృతంగా వుంది. దానిని నిర్మూలించడానికి ఏదయినా ప్రాతిపదిక వుందా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:— తప్పకుండా ఆ ఏరియాలో సర్వే చేయమని వుంటే, నివారించడానికి చర్యలు తీసుకొమ్మని ఆదేశాలిస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. అప్పలనరసింహం :— విశాఖపట్టణం జిల్లాలో, విజయనగరంలో ఈ వ్యాధికి అనేక వథకాలున్నాయని అన్నారు. ఎన్ని కేసులున్నాయి ? ఎన్ని బాగుపడ్డాయి ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:— ఎక్కడయితే ఫయిలేరియా విస్తృతంగా వుంటుందో అక్కడ రక్తాన్ని వసూలుచేసి పర్సెంటేజి చూచిన తరువాత, వాటర్ ట్రిట్‌మెంట్ వగయిరా వాటిమీద చూడడం జరుగుతుంది. ఎక్కడ నుండి ఆ రిపోర్టులు వస్తున్నాయో, అక్కడ తప్పకుండా చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. విశాఖపట్టణంలో వుందని గౌరవ సభ్యులు వుందని అంటున్నారు, చర్యలు తీసుకొమ్మని అధికారులకు ఆదేశాలిస్తాను.

శ్రీ పి. అప్పల నరసింహం:— పర్వాడలో 81లో సర్వే చేశామని అన్నారు తరువాత చికిత్స చేయడానికి చర్యలు తీసుకొన్నారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:— ఇది డేంజరస్ వ్యాధి ఏమి కాదు. రోటిన్‌గా సర్వే జరుగుతూ వుంటుంది. ఎక్కడయినా విస్తృతంగా వుందో, అధికారుల దృష్టికి అది రాకపోతే గౌరవ సభ్యులు ప్రభుత్వానికి తెలియజెస్తే, నివారణ చర్యలు తీసుకొంటాము.

శ్రీ కె. ఎర్రం నాయుడు (హరిశ్చంద్రాపురం):— బోధకాలు రావడానికి శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట జన్మస్థానమయింది. 35 సంవత్సరాల నుండి బోధకాలు రావడం ఉధృతం అయింది. అక్కడ సర్వే చేయించి, ఎంత పర్సెంటేజి వుందో చూచి, దాన్ని నిర్మూలించడానికి అక్కడ డాక్టర్లను ఏర్పాటు చేస్తారా? ఇది చేయకపోతే అది అంతటా వ్యాపించే అవకాశముంది.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:— గౌరవ సభ్యులు సూచించినట్లు, ఆ ప్రాంతములో బోధకాలు వ్యాధిపై, నివారణ చర్యలు తీసుకొమ్మని ఆదేశాలిస్తాను.

## Regulating the Construction of Multi-Storied Buildings in Hyderabad and other Cities

174—

*1528 Q.—Sarvasri M. Venkaiah Naidu, A.G. Krishna (Ibrahimpatnam, Jalagam Prasada Rao, (Sattupalli) M. Jagannadham, (Wardhannapet), Y. S. R jasekhar Reddy (Pulivendla) and D. L. Ravindra Reddy (Mydukur) :—Will the Minister for Law and Municipalities be pleased to state : 9-00 a. m.

(a) whether there is any proposal to regulate the construction of multi-storied buildings in Hyderabad and other cities;

(b) number of cases that came to the notice of the Government regarding flouting of the rules and regulations by the builders ; and

(c) what is the action taken ?

న్యాయ, మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు):— (ఎ) 1975 ఆంధ్రప్రదేశ్ పట్టణప్రాంతాల (అభివృద్ధి) చట్టంలోని నిబంధనల క్రింద హైదరాబాదు పట్టణ అభివృద్ధి సంస్థ పలు అంతస్తుల భవన నిర్మాణ నిబంధనావళిని రూపొందించింది. విజయవాడ—గుంటూరు—తెనాలి, పట్టణాభివృద్ధి సంస్థ విశాఖ పట్టణం పట్టణాభివృద్ధి సంస్థ కూడా ఈ నిబంధనావళిని జారీ చెయ్యాలని ఆలోచిస్తున్నారు. మిగిలిన రెండు పట్టణాభివృద్ధి సంస్థలైన కాకతీయ, తిరుపతి అభివృద్ధి సంస్థలు క్రొత్తగా ఏర్పాటయ్యాయి; ఈ ప్రాంతాలలో పెక్కు అంతస్తుల భవన నిర్మాణ కార్యక్రమం జరగటం లేదు కనుక ఇంకా ఈ యత్నము చేపట్టలేదు.

(బి) హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను దృష్టికి 29 కేసులు, విశాఖపట్టణం పట్టణ అభివృద్ధి సంస్థ దృష్టికి 3 కేసులు వచ్చాయి.

(సి) హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనుతో సంప్రదించకుండా ప్లాట్ల కొనుగోలుదారులు భవన నిర్మాణదారులతో ఏ విధమైన లావాదేవీలు జరపరాదని హెచ్చరిస్తూ కార్పొరేషను ఒక పత్రికా ప్రకటన జారీ చేసింది. అంతే కాకుండా ఆమోదించిన ప్లానులను అతిక్రమించి నిర్మించిన భాగాలను తొలగించాలని ఆదేశిస్తూ భవన నిర్మాణదారులకు నోటీసులు కూడా జారీ చేసింది. 6 కేసుల్లో కార్పొరేషను భవనాలను పడగొట్టింది. 10 కేసులలో నిర్మాణదారులు కోర్టు నుండి ఇంజక్షన్ ఉత్తర్వులను తెచ్చుకొన్నారు. ఇతర కేసుల విషయాన్ని పరిశీలిస్తున్నారు. విశాఖపట్టణంలోని 3 కేసులకు సంబంధించి తమ తమ అధికార పరిధిలో ఉన్న నిర్మాణదారులకు విశాఖపట్టణం అభివృద్ధి సంస్థ, విశాఖపట్టణం మునిసిపలు కార్పొరేషను నోటీసులను జారీచేశాయి. ఒక

కేసులో పార్టీ కోర్టుకు వెళ్లి ఇంజంక్షన్ ఉత్తర్వు సంపాదించింది. ఇతర కేసుల విషయం పరిశీలనలో ఉన్నది.

## Demolition of Illegal Constructions in Twin Cities

175—

*813—Q.—Sarvasri Vasanta Nageswara Rao, K. Nagarjuna Reddy (Cumbam) and M. Kasi Reddy :—Will the Minister for Law and Municipalities be pleased to state :

(a) whether it is a fact that the Municipal Corporation of Hyderabad ordered for the demolition of illegal constructions ;

(b) if so, the number of such orders executed since 5th January 1983 ;

(c) Number of such execution orders stayed by the Government; and

(d) whether there is any proposal before the Government to take over all such illegal constructions, instead of wasting national resources and man power in such demolitions ?

Sri Y. Ramakrishnudu :—(a) Yes Sir,

(b) 146 Sir.

(c) 6, Sir.

(d) No Sir.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—హైదరాబాదు నగరంలో మల్టీ స్టోరిడ్ బిల్డింగ్స్ 29 నియమ నిబంధనలను అతిక్రమించి కట్టారని మంత్రిగారు సభకు తెలియ జేసారు. వాటిలో 6 పడగొట్టారు. 10 మంది కోర్టునుంచి ఇంజక్షన్ అర్డరు తెచ్చుకున్నారు. ఇందులో 6 బిల్డింగ్స్ పడగొట్టి 13 బిల్డింగులు విషయంలో యింకా పరిశీలన చేయడానికి కారణం ఏమిటి? ప్రధానమైన ప్రశ్న ఏమిటంటే నియమ నిబంధనలు అక్రమించి కడుతున్నపుడు హైదరాబాదు నగర పాలక సంస్థ వారు నిద్రపోతున్నారా?

శ్రీ వై. రామకృష్ణుడు:—మల్టీ స్టోరిడ్ బిల్డింగులు కట్టినపుడు ప్లానులకు వ్యతిరేకించిగాని, లేకపోతే పర్మిషన్ లేకుండా కట్టినపుడు మునిసిపల్ కార్పొరేషన్ వారు బిల్డింగు ఓనర్సుకు నోటీసులు యివ్వడం జరుగుతుంది. అట్లా నోటీసు యిచ్చిన తరువాత కూడా రిమూవ్ చేయకపోతే యిక కనస్ట్రక్షన్ చేయవద్దని నోటీసు యివ్వడం జరుగుతుంది. అయినా బిల్డింగులు కట్టినపుడు బిల్డింగు ఎందుకు పగలకొట్టకూడదని షోకాజ్ నోటీసు యివ్వడం జరుగుతుంది. అ విధంగా నోటీసుకు రిప్లయి రాకపోతే 10 రోజుల తరువాత వాటిని డిమాలిష్ చేయడం జరుగుతుంది. అందువల్ల యీ ప్రోసెస్ కు 25 రోజులు జాప్యం జరుగుతుంది. యీ లోపల కోర్టులకు పోయి ఇంజెక్షన్ అర్డర్సు తెచ్చుకుంటున్నారు. రెండవ ప్రశ్నకు

సమాధానం ఏమిటంటే 6 కేసుల విషయంలో డిమాలిషన్స్ జరిగాయి. 10 కేసులు కోర్టులో ఇంజెక్షన్ అర్డర్సులో ఉన్నాయి. 2 కేసులు గవర్నమెంటు దగ్గర రెగ్యులరైజేషన్‌కు కన్‌సిడరేషన్‌లో ఉన్నాయి. మిగతా 6 కేసులు మునిసిపల్ కార్పొరేషన్ వారివద్ద కన్సిడరేషన్‌లో ఉన్నాయని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—మంత్రిగారు సమాధానం చాలావిచిత్రంగా నోటీసులు యివ్వాలి. నోటీసులకు రిప్లయి రావాలి, మరల రిప్లయి వచ్చిన తరువాత ఫైనల్ నోటీసులు యివ్వాలి, యీ ప్రోసెస్ క్రింద 25 రోజులు పైగా పడుతున్నదన్నారు. గవర్నమెంటు నోటీసులు యిచ్చిన తరువాత సమాధానం వచ్చిన తరువాత 25 రోజులు తరువాత వెంటనే వీటిని పడగొట్టడానికి ఉత్తర్వులు యిచ్చారా? ఈ బిల్డింగులు పడగొట్టడానికి ఎపుడు నోటీసులు యిచ్చారు? వాటికి ఎపుడు రిప్లయిలు వచ్చాయి అనే వివరాలు సభా సమక్షంలో పెడతారా? లేక మంత్రిగారు యిపుడు తెలియజేస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు:—ఇపుడు నాదగ్గర ఆ ఇన్‌ఫర్మేషన్ లేదు. తరువాత సభముందు పెడతాను.

శ్రీ ఏ.జి. క్రష్ణ:—ఇల్లీగల్ కనస్ట్రక్షన్ చేసినందుకు 29 మందికి నోటీసులు యిచ్చామన్నారు. వారి పేర్లు ఏమిటి? 6 గురు కేసుల విషయంలో ఇంజక్షన్‌లో ఉన్నాయా? లేక మంత్రిగారు స్టే యిచ్చారా? లేక కోర్టుల నుంచి పార్టీలు స్టే తెచ్చుకున్నారా?

మిస్టర్ స్పీకర్:—వారి పేర్లు సభ్యులకు తరువాత అందజేయండి

శ్రీ వై. రామకృష్ణుడు:—అట్లాగే అందజేస్తాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—గవర్నమెంటువారు స్టే యిచ్చిన 6 గురు పేర్లు మాకు కావాలి.

Sri Y. Ramakrishnudu :—1. S.R. Nagar, Ameerpet-Stay was given and stay was vacated on 16-4-83.

2. Syed Tolichuk Karm, Stay granted on 26-3-83 and the Matters in the Court

3. M. Sivala, Stay was granted on 25-3-83 and was vacated on 11-4-83.

4. G. Rajaram, S.R. Nagar Stay orders issued on 17-3-83 and matter is under consideration of the Government.

5. Hanu Yashal Stay, granted on 8-4-83 and the matter is under consideration of the Governament.

6. M. A. Nayeem or Norrkhan Begum, Stay orders were given.

Sri A Madan Mohan:—Who has given these stay orders and against whom?

శ్రీ వై. రామకృష్ణుడు:—ఇంతకు ముందే దీనికి సమాధానం చెప్పాను. ఈ 6 కేసులు గవర్నమెంటు స్టే యిచ్చిందని చెప్పాను. రూల్సు ప్రకారంగా ఆ విధంగా స్టే యివ్వడానికి గవర్నమెంటుకు రైట్ ఉంది.

Sri A. Madan Mohan:—The Government has got every right to grant stay. I would like to know from the Minister that who has granted stay? whether it is the Secretary, Minister or Chief Minister? Who is the specific person responsible in granting the stay?

శ్రీ వై. రామకృష్ణుడు:—ముఖ్యమంత్రిగారు స్టే యిచ్చారా, లేక మంత్రిగారు స్టే యిచ్చారా అనేది యిక్కడ ఇన్‌సిస్ట్ చేయడానికి లేదు. గవర్నమెంటు మాత్రం స్టే యిచ్చింది.

Sri A. Madan Mohan:—I protest against the callous answers by the Minister. He must say 'yes' or No' to my specific question. The specific question is whether the stay was granted either by the Minister or the Chief Minister or any other person. If he does not have the information, he can say that he will furnish the information.

9-10 a. m. శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఈ ప్రశ్న పోస్ట్‌పోన్ చేయనవసరము లేదు. ఈ స్టే ఎవరు ఇచ్చారనే సమాచారం నా వద్ద లేదు. తరువాత గౌరవ సభ్యులకు టేబుల్ మీద పెట్టడం జరుగుతుంది.

Sri A. Madan Mohan:—Sir, then the question has to be postponed as he has got to give necessary information to the House.

Mr. Speaker:—Is it so very important to know as to who has finally given the Stay, when the Minister is saying that the Government gave it?

శ్రీ వై. రామకృష్ణుడు:—టేబుల్ మీద పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను.

Sri A. Madan Mohan:— Sir, a particular thing was raised in the House to-day right now about ten minutes back, wherein he was very generous enough to refer my name on that. I, we a personal explanation, but I have not shirked from the responsibility. I have not taken refuge under the escapism. I stated the realities as they are. So, when he is the Minister in the present Government and says that he does not have the information, it is better to post pone the question or he should be able to read out the answer.

Sri Y. Ramakrishnudu:—Sir, I never told that I do not have the information. I have got the information but at present I do not have with me completely and the same will be placed on the Table of the House. So, there is no need to postpone the question.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయడం ముఖ్యం కాదు. గవర్నమెంటు స్టే ఇచ్చింది అని చెప్పిన తరువాత ముఖ్యమంత్రి గారు ఇచ్చారా, మంత్రి గారు ఇచ్చారా అనడం న్యాయం కాదు. ఫర్దర్ ఇన్ఫర్మేషన్ కావాలంటే మళ్లీ ఇవ్వవచ్చును.

Sri A. Madan Mohan :—Sir, I am making it very clear.

Afterall, they have said that the previous Government has sanctioned it. I sat quietly. What I am saying is - it is very specific. I made it very clear.

Mr. Speaker :—The Minister is saying that he would be supplying further information.

Sri Y. Ramakrishnudu:- Sir, I am ready to supply the information to the Hon'ble Members but there is no need to postpone the question.

Sri A. Madan Mohan:-- Sir, it should be the property of the House. Then it might certain give scope for more supplementaries, when the reply is unsatisfactory. So, now the question be postponed. Let him come with full information and let him furnish the same to the House, so that the Hon'ble Members can appreciate as to what it pertains.

Sri Y. Ramakrishnudu :—Sir, I have given full information, except the names who have been granted.

Mr. Speaker :— Don't go further into this. The information as to whether it is granted by the C. M. or the Minister or the Secretary concerned will be supplied. But is it a criteria here?

Sri A. Madan Mohan :— Sir, it should be the property of the House and the House should debate on that and opportunity should be given to put the supplementaries. It is not a satisfactory thing for him to say that he would pass on the information to me. It is a very unsatisfactory answer. I once again request the Minister through you particularly, to post-pone the question, so that you can direct the Minister to come forward with the necessary information before this House.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— దీని మీద కొన్ని వివరాలు అడిగాము. సమక్షంలో వెదతామన్నారు. కొన్నిటికి జవాబిచ్చారు. కొన్నిటికి సమాచారం లేదన్నారు. సభ్యులు పర్టిక్యులర్ గా కొన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటున్నారు. So, there is nothing wrong, after all, to place all the material before the House and then allow the Members to put the supplementaries. Or allow for Half an Hour discussion or to put supplementaries.

Mr. Speaker:- Notice has to be given for Half an Hour discussion.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:- 25 రోజుల నోటీసు ఇవ్వాలి. ముందు నోటీసు ఇచ్చాము. వారు రిప్లయి ఇవ్వాలి అంటున్నారు. 25 రోజుల నోటీసు టైము అయ్యే దాకా ఆక్షన్ తీసుకునే సమస్య లేదు. 2, 3 సంవత్సరాలకు పూర్వం కట్టిన భవనాలనే మొన్న పడగొట్టించారు. అది మంచిదా కాదా అనే విషయాల జోలికి నేను పోదలచుకోలేదు. రూల్స్ ప్రకారం చేయవలసిందే.

అనవసరమైన జాప్యం జరిగిందా? బాధ్యులెవరు? ఈ విషయాలు ఆలోచించి, రెస్పాన్సిబిలిటి ఫిక్స్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది. ఎన్ని సప్లిమెంటరీలను అలవ్ చేయగలరు అనేది కూడా ఆలోచించండి. కనుక 1/2 గంట చర్చకు అంగీకరించండి.

మిస్టర్ స్పీకర్ :—ఏమి చేయదలచుకున్నారు?

శ్రీ వై. రామకృష్ణుడు :—సభకే నిర్ణయాన్ని వదలివేస్తున్నాను. I request the Hon'ble Speaker to decide, as to whether the same can be postponed.

Mr. Speaker: —I am postponing.

Sri S. Jaipal Reddy:-- Sir, it is a good thing, the question has been allowed to be postponed but I am anxious to see that the question which is now postponed is not further postponed. Therefore I want to put supplementaries now itself, so that the Minister can come prepared with the answer on that day. Whether it is a fact that the Municipal Corporation of Hyderabad has recently discovered 18 multi-storied constructions based on bogus permits? The permissions were not granted by the M, C. H., but the Builders of the multi-storied constructions have forged permission in their possession. Whether it is a fact that the MCH., has come to know about this? If so, what is the action taken thereon? Thirdly whether it is a fact that these forged permissions were signed by the erstwhile Chief City Planner Sri Janakiram after relinquishing his post in the Municipal Corporation of Hyderabad. Whether it is a fact also, that Sri Janakiram, inspite of the disclosure, continues to be in service and remains as Joint Director in the Town Planning Department?

Mr. Speaker :—O.K..

## PERMISSION TO STATE GOVERNMENT EMPLOYEES TO AVAIL L. T. C. TO TRAVEL ANYWHERE IN INDIA

176—

*1950-Q.—Sri G. Muddu Krishnama Naidu (Puttur):—Will the Minister for Finance be pleased to state:

(a) whether it is a fact that the Government employees are permitted to avail L.T.C. once in two years;

(b) if so, whether there is any proposal to pay employees certain amount for L.T.C. or give them railway coupons fixing certain amount to travel anywhere in India ; and

(c) if so, the date from which it will be implemented?

శ్రీ ఎన్. భాస్కరరావు:— (ఎ) అవునండి.

(బి) లేదండి.

(సి) పై (బి) ప్రశ్నకు ఇచ్చిన సమాధానం దృష్ట్యా ఇది ఉత్పన్నం కాదు.

కుమారి టి. వెంకటరత్నం (చీపురుపల్లి):—అధ్యక్షా. రెండు సంవత్సరాల ఎల్.టి.సి. విషయంలో చాలా మంది ఉద్యోగస్థులు ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్ఛాపురం నేటివ్ ప్లేస్ అని పెట్టుకుని డబ్బుతీసుకుని వారి ఇష్టం వచ్చిన చోటుకు వెడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వారిపై ఏమైనా చర్య తీసుకున్నారా? నిజంగా వారి నేటివ్ ప్లేస్ ఏమనేది పరిశీలించారా?

శ్రీ ఎన్. భాస్కరరావు:— వారు చెప్పినది ఒకటి వాస్తవమే. మెజారిటి ఉద్యోగస్థులు ఇచ్ఛాపురమనే పెట్టుకుంటున్నారు అయితే ఈ ఎల్.టి.సి. రెండు రకాలు. ఒకటి, అయిదు సంవత్సరాల సర్వీసు, ఆ తరువాత రెండు సంవత్సరాల బ్లాక్ పిరియడ్‌లో వారి స్వంత ప్రదేశానికి వెళ్లడానికి, వారు 75 కి.మి. రాను పోనూ పెట్టుకుని, మిగిలిన ప్రాంతం ప్రయాణం చేస్తే ఆ ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది. రెండోది. రెండు సంవత్సరాల తరువాత మరొక రెండు సంవత్సరాల బ్లాకులో రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లడానికి వారికి అవకాశం ఉంది. కనుక ఇచ్ఛాపురం కూడా వెళ్లవచ్చును. మొదటి దానిలో మాత్రం స్వంత ప్రదేశానికే వెళ్లడానికి అవకాశం ఉంది కనుక అటువంటి పొరబాటు జరగడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను.

కుమారి టి. వెంకటరత్నం :—రెండోది నేను ఒప్పుకుంటున్నాను. నేటివ్ ప్లేస్ అని ఇచ్ఛాపురం వ్రాసిన కేసులు చాలా ఉన్నాయి ఇప్పుడైనా ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— వారు రాష్ట్రం అంతా తిరగవచ్చును కనుక ఇది సంభవిస్తోంది.

కుమారి టి. వెంకటరత్నం :—నేటివ్ ప్లేస్ అని ఇచ్ఛాపురం వ్రాస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :—స్టేట్ అంతా తిరగవచ్చును అంటే ఇచ్ఛాపురం కూడా వెళ్లవచ్చును కదా?

శ్రీ కె. రాజిరెడ్డి (హుజూరాబాద్) :—ఉద్యోగులకు యిచ్చిన ఎల్.టి.సి. సదుపాయం చాల దుర్వినియోగం చేస్తున్నట్లు గతములో పత్రికలలో కూడ వచ్చింది. కుటుంబ నియంత్రణ క్రింద తక్కువ పిల్లలని చెబుతూ ఎల్.టి.సి లో ఎక్కువ సంఖ్యను చూపిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ అక్రమ పద్ధతులను అరికట్టారా? ఇతర రాష్ట్రాలకు పోయిన సందర్భము ఏమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చినదా?

శ్రీ ఎన్. భాస్కరరావు :—దుర్వినియోగం చేసిన కేసులు 1000 పైన వున్నాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు రైల్వే టికెట్స్‌గాని, బస్ టికెట్స్‌గాని ప్రొడ్యూస్ చేయాలని నియమం పెట్టడం జరిగింది.

శ్రీ ఎం. కిషన్‌రావు (సికింద్రాబాద్) :—బస్‌లలో పోతున్నా వారికి కొంత డబ్బు యిచ్చి బస్ టికెట్స్ తెచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఎల్.టి.సి. సౌకర్యాన్ని యివ్వ దలచుకొన్నపుడు వారు ప్రయాణం చేసినా, చేయకపోయినా వారికి డబ్బు యిచ్చే పద్ధతి ఏర్పాటుచేస్తే మధ్య దళారులకు పోని పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటి ఆలోచన ఏమైనా చేస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :—ఇదివరకు జరిగిన విషయాలు చెప్పారు. ఇప్పుడు మాత్రము బస్ టికెట్సు గాని రైల్వే టికెట్స్ గాని ప్రొడ్యూస్ చేయాలి. ఇప్పుడు బాగానే వుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker.—Q. No. 177 is postponed.

## Distribution of surplus lands to Harijans and Girijans in Bhadrachalam and Venkatapuram Taluqs, Khammam Dist.

178—

*1841 Q.—Sri B. Bhupathi Rao (Palair):—Will the Minister for Revenue be pleased to state:

(a) the extent of surplus land in Bhadrachalam and Venkatapuram taluks in Khammam district;

(b) the extent of land (in acres) distributed to Harijans and Girijans by the Revenue Officials and re entrusted again to the landlords; and

(c) if so, the reasons for the same; and

(d) whether there is any proposal to enquire into such cases and restore the lands once again to Harijans and Girijans?

రెవిన్యూ శాఖా మంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్) :—(ఎ) 1. 797 ఎకరాల 85 సెంట్లు 2.946 ఎకరాల 41 సెంట్లు.

(బి) హరిజనులకు 232 ఎకరాలు, గిరిజనులకు 1160 61 ఎకరాల భూమిని పంపిణీచేశారు. ఈ రెండు తాలూకాలలో ఇటువంటి భూములేవీ తిరిగి భూస్వాములకు ఇవ్వడం జరుగలేదు.

(సి, డి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ బి. హెచ్. భూపతిరావు :—ఎంత పంపకము చేశారో చెప్పారు. ఎవరికి వాపసు యివ్వ లేదని చెబుతున్నారు. వెల్‌ఫేర్ బడ్జెట్ చర్చల సందర్భంలో చెబుతూ ఆక్టు 1 ఆఫ్ 70 ని అడ్డము పెట్టుకొని హరిజనులకు, గిరిజనులకు, పంపకము చేసిన భూములను 4,5 సంవత్సరాలుగా సాగుచేసుకొంటునట్లు రసీదులు పొందిన తరువాత కూడ నందిగామ గ్రామములో 37 ఎకరాల భూమిని వాపసు తీసుకున్నారు. ఏమి చెబుతారు,

శ్రీ పి. మహేంద్రనాధ్ :—కలెక్టరు నాకు అందచేసిన సమాచారములో ఆ విషయం లేదు

శ్రీ బి.హెచ్. భూపతిరావు :—కలెక్టర్ యిచ్చిన ఇన్ఫర్మేషన్ ఆధారముగా మంత్రిగారు సమాధానం చెబుతున్నారు భద్రాచలం డివిజనులో ఐ.ఎ.ఎస్. అధికారి జె. ఆర్. ఆనంద్‌గారు ఆక్టు 1 ఆఫ్ 70 ని అడ్డం పెట్టుకొని హరిజనులకు యిచ్చిన భూముల విషయంలో వ్యతిరేక తీర్పు యిచ్చిన సందర్భాలు చాల ఉన్నాయి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—సభ్యులు ఇన్‌ఫర్మేషన్ యిస్తే విచారణ చేయిస్తాను.

శ్రీ కె.పి. రెడ్డయ్య (వుయ్యూరు) :—గిరిజనుల భూమి ఎవరూ ఆక్రమించ కూడదని ప్రెసిడెన్షియల్ ఆర్డరు వుంది. స్టేట్ గవర్నమెంట్ హక్కు లేక పోయినా రద్దు చేసి ఇతర రైతులనుంచి తీసుకొని చట్టబద్ధము చేస్తున్నారు. వారిని తొలగించి హరిజనులకు యిచ్చే దమ్ము వుందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ట్రైబల్ రెగ్యులేషన్ ఆక్టు విషయంలో మనకు సంబంధము లేదు. రూల్స్ ప్రకారం ట్రైబల్ లాండ్స్ యితరుల అన్యాక్రాంతము కావడానికి వీలు లేదు. ఎక్కడైనా అటువంటిది జరిగినది ప్రభుత్వ దృష్టికి తెస్తే తిరిగి ట్రైబల్స్‌కే వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి.హెచ్. భూపతిరావు :—ఆక్టు 1 ఆఫ్ 70 ప్రకారం గిరిజనేతరులకు 80 సంవత్సరాల నుంచి సాగుచేసుకొంటున్నా పట్టా యిచ్చే హక్కు లేదు కాబట్టి కనీసం వారిని తొలగించకుండా రక్షణ కలిగించాలని చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది. హరిజనులు పేదవారు, 1950 కి పూర్వం హరిజనులు గిరిజనులతో సమానముగా వున్నారు అని సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు జి.ఓ 129 ని యిచ్చారు. 5 ఎకరాలు మాగాణి, 10 ఎకరాలు మెట్ట భూమిని కలిగి వున్న వారిని గిరిజనుల భూమి కాకపోతే ఎట్టి పరిస్థితులలోను తొలగించ కూడదని జి.ఓ యిచ్చారు. దాని ఆధారముగా రెవెన్యూ అధికారులు వారిని తొలగించడానికి వీలులేదు. ట్రైబల్ లాండ్ అయితే తీసుకోవచ్చు కాని 2, 3 ఎకరాలు కలిగిన హరిజనులకు జె ఆర్. ఆనంద్ వున్నపుడు చాల అన్యాయం చేసారు. నందిగ్రామకు సంబంధించి 3 కేసులు యిచ్చారు. హరిజనుల పట్ల మంత్రిగారికి ప్రేమ వుంటే హరిజనులు చాల నష్టపోయారు కాబట్టి ఏకసభ్య కమీషన్ వేసి విచారణ చేయిస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—గౌరవ సభ్యులు వ్రాస్తే చర్య తీసుకుంటాను.

Mr. Speaker :— The next two questions are postponend at the request of the Members.

(Qn. Nos. 179 & 180 were postponed).

L.A.Q. Postponed from 27-8-1983 to 5-9-1983

Providing of Parmanent School Buildings for Elementary Upper Pimary And High Schools.

115-

*775-Q. Sri G. Muddu Krishnama Naidu:—Will the Minister for Education be pleased to state:

(a) the number of Elementary, Upper Primary and High Schools not having permanent buildings;

(b) the steps Government propose to take to provide parmanent schools buildings to such schools; and

(c) by which year all the schools in the State will get permanent buildings?

The Minister for Education (Sri P. Ananda Gajapathi Raju) :-

(a) The No. of Elementary Upper Primary and High School not having permanent buildings (pucca and partly pucca) as per IVth All India Educational Survey is as follows:

| | | |
|---|---|---|
| (i) | Primary | 18,895 |
| (ii) | Upper Primary | 665 |
| (iii) | High Schools | 335 |

(b) A provision of Rs. 810 lakhs has been made in the annual plan budget for the Department of School Education during 1983-84 for construction of buildings for Primary and Upper Primary schools. Further, a sum of Rs. 200 lakhs has also been provided in the current year's plan budget for the purpose of construction of buildings for secondary schools in the state.

(c) The year by which schools in the State will get permanent buildings will depend upon the availability of funds in future years.

9-30 a. m. కుమారి టి. వెంకటరత్నం :— ఎలిమెంటరీ స్కూల్స్ 18,895 కు బిల్డింగ్స్ లేవని మంత్రిగారు చెప్పారు. ఒకటి రెండు సంవత్సరాలలో ఈ సంఖ్యను తగ్గించటానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ పి. ఆనంద గజపతి రాజు :—స్కూల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కోసం ఈ సంవత్సరం 810 లక్షలు రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. ఇది గాక బ్రిటన్ ఎయిడ్ కోటి 50 లక్షలు వుంది. అది కూడా తీసుకుని ఈ సంవత్సరం నుండి స్కూల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ ఎంకరేజ్ చేస్తాము.

కుమారి టి. వెంకటరత్నం :—ఈ సంవత్సరం ఎన్ని ఎలిమెంటరీ స్కూల్ బిల్డింగ్స్ కట్టబోతున్నారు?

శ్రీ పి. ఆనందగజపతి రాజు :— ఈ సంవంత్సరం 3560 క్లాస్‌రూమ్స్ కట్టడం జరుగుతుంది.

Sri S. Jaipal Reddy (Kalwakurthi):—The number of school buildings to be constructed in respect of Elementary Schools as mentioned by the Ministetr is 8,000 and odd which appears to be......

Sri P. Ananda Gajapathi Raju:—3,560.

Sri S. Jaipal Reddy:-The number appears to be rather unblievably low. I do not know according to which survey, the Minister arrived at this figure. Secondly, what is the number of Elementary and Upper Primary and High Schools not having permanent bulidings Will the Minister please read out once again?

Sri P. Ananda Gajapathi Raju :—In my answer I have given the details. Anyway, I shall read out - Primary-18.895; Upper Primary-665 and High Schools - 335.

శ్రీ డి. మునుస్వామి (కోడుమూరు) :— యు.కె. ఎయిడ్ వచ్చిందని మంత్రిగారు చెప్పారు, కాని ఆ డబ్బు ల్యాండ్ ఎక్విజిషన్‌కు ఉపయోగించబడదు, రెండు ఎకరాల భూమి కంట్రిబూట్ చేస్తేనే ఇటువంటి స్కీము తీసుకుంటామని మా స్టాండింగ్ కమిటి మీటింగ్‌లో కలెక్టరుగారు చెప్పారు. అది వాస్తవమా? రెండెకరాల భూమి ఇవ్వడం కష్టం కనుక అలా కాకుండా భూమిని కూడా ఇందులో చేరుస్తారా?

Sri P. Ananda Gajapathi Raju:—In the amount allotted for the construction of School buildings, it is not possible to provide for acquisition of land. Acquisition of land has to be done sparately and then school buildings will be constructed.

Sri S. Jaipal Reddy.—18,000 and odd is the number for Primary and it may be 20,000 class rooms.

మొత్తం దాదాపు 20 వేల క్లాస్‌రూమ్స్ కట్టాలంటే ఒక సంవత్సరానికి 50 కోట్లు కావాలి. ఒక సంవత్సరం మిడ్డే మీల్స్ మాను కుంటే అన్ని స్కూల్ బిల్డింగ్స్ పూర్తి అవుతాయి కనుక మిడ్డె స్కీమ్ ఒక సంవత్సరం పాటు మానుకొనే ప్రతిపాదన, యోచన ప్రభుత్వానికి వున్నదా?

Sri P. Ananda Gajapathi Raju.—Mid-day Meals programme is a different programme altogether and separate budget provision is made for it. Regarding the construction of school buildings, as I mentioned Rs. 810 lakhs have been provided. In fact, 10% of the National Rural Employment programme also is being authorised to be constructed for school buildings.

శ్రీమతి కె. ప్రభావతమ్మ(రాజంపేట) :—రెండు ప్రోగ్రాంలు వున్నాయి. ఒకటి మనస్టేటు గవర్నమెంటు ఇచ్చే డబ్బు, రెండవది యు.కె. నుండి వచ్చే ఎయిడ్. కొన్ని సమితులలో గవర్నమెంటు ఇచ్చే దానితోపాటు యు కె. ఫండ్ నుండి

కూడా ఇస్తున్నారు. కొన్ని చోట్ల కేవలం గవర్నమెంట్ డబ్బుతోనే కడతాము టున్నారు. అందువల్ల కొన్నిచోట్ల ఎక్కువ స్కూల్ బిల్డింగ్స్ అవుతున్నాయి కనుక గవర్నమెంటు ఖర్చు పెట్టేచోట యు కె ఫండ్స్ ఉపయోగించకుండా ఆ డబ్బును మిగిలిన సమితులలో స్కూల్ బిల్డింగ్స్ కట్టడానికి ఉపయోగిస్తారా?

Sri P. Ananda Gajapathi Raju :—The Commissioner, School Education has been asked to do this exercise regarding the location and construction of school buildings. In case the Hon. Member finds that in some place certain due consideration has not been shown is welcome to bring it to my notice and I will take action.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— కొన్ని సమితులలో యు.కె. ఎయిడ్‌తో కట్టించే చోట్ల గవర్నమెంటు డబ్బు ఇవ్వకుండ అది వేరే చోట్ల ఖర్చు పెటతారా అని ప్రభావతమ్మగారు అడిగారు. మంత్రిగారు ఆ విషయానికి సమాధానం చెప్పలేదు.

Sri P. Ananda Gajapathi Raju:- Where U.K. Aid is not available definitely we will see that other construction programmes are carried on

కుమారి టి. వెంకటరత్నం :— కొన్ని గ్రామాలలో గ్రామస్థులు స్థలం ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. అటువంటి చోట్ల ప్రిఫరెన్స్ చూపిస్తారా?

Sri P. Ananda Gajapathi Raju:—This programme is mainly intended to provide school buildings on an equitable basis and therefore where the villagers come forward and give a contribution of land definitely we will consider that case also.

Smt. K. Prabhavathamma:-I think the Minister has not followed my question. Both U. K. Aid and normal programme are being implemented. In some samithis, one gets 40 and one gets 20. The disparity is there. My request is either it is Uk Aid or State, please implement equally to all Samithis.

Sri P. Ananda Gajapathi Raju :-Definitely. Our intention is to implement equally- If there are problems in this regard, we will take action.

(శ్రీ) కె. వెంకటేశ్వరరావు:— కొల్లాపూర్ యు.కె. ఎయిడ్, మన గవర్నమెంటు టేకప్ చేసేది రెండు ఓవర్ లాప్ కాకుండా వాటిని విడదీసి ఈ కార్యక్రమాన్ని విస్తృత పరచటానికి చర్యలు తీసుకుంటారా?

Sri P. Ananda Gajapathi Raju :—What happens is all these programmes mainly normal provision is made by the State Government and provision is made by the U. K. Government. All these things are mixed together and it is decided to be done on an equitable basis. Therefore, it is not possible to say which part is there. It is difficult

to draw a distinction-Nevertheless if the Hon. Member feels that there are problems, he can bring it to our notice and we will take action.

2344 Q.—Sri G. Muddu Krishnama Naidu :—Will the Minister for Law and Municipalities be pleased to state :

(a) whether it is a fact that in District Courts, Session Courts, Munsiff Courts and Magistrate Courts also lakhs of cases are pending;

(b) the number of cases pending at District Courts, Session Courts, Sub-Courts, Munsiff Courts and different Magistrate Courts, at present ; and

(c) the steps taken by the Government to dispose of cases quickly ?

A.—

(a) & (b) The number of cases pending as on 1-4-1983 in the various Courts in the main categories of cases are furnished hereunder;

District and Session Courts :

| | | |
|---|---|---|
| Civil | .. | 26,934 |
| Criminal | .. | 3,410 |
| Subordinate Judges' Courts : | .. | 62,166 |
| Munsif Magistrate Courts : | .. | 2,26,796 |

(c) (i) Government have been sanctioning additional Courts from time to time in order to cope up with the enormous increase in the work-load in the various Courts—subject to financial constraints on the State Exchequer. For example, during 1981-82, 1982-83 and 1983-84, 22, 17 and 16 new Courts were established respectively.

(ii) The High Court has been reviewing quartely reports of the institution and keeping a close watch of the pendency of cases and issuing suitable instructions, whenever, and wherever found necessary, for clearance of the back-log of pendency.

## BUSINESS OF THE HOUSE

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి(గద్వాల) :— అధ్యక్షా, మొన్న శనివారము నాడు ఐదుమంది సభ్యులము కలిసి, ఒక ప్రివిలేజ్ మోషన్ యివ్వడం జరిగింది. ఒక డివిజన్ ఇంజనీరుగారు, ఇక్కడ సభలో మంత్రిగారు యిచ్చిన స్టేటుమెంట్‌కు విరుద్ధంగా ఒక పాలసి స్టేటుమెంట్‌ను పత్రికలద్వారా ఇస్తూ, అక్కడ ప్రజలలో ఒక ఇంప్రషన్‌ని క్రియేట్ చేసేదానికి ప్రయత్నించారు.

మిస్టర్ స్పీకర్ :— నాకు ఇంకా రాలేదు. నేను చూస్తాను.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:— అది ముఖ్యమైన ఇస్యూ కాబట్టి దాన్ని రేపే తెప్పిస్తే బాగుంటుంది. యింకొక విషయం ఏమంటే, జస్టిస్ శ్రీరాములు కమీషన్ యొక్క రిపోర్టు సభ ముందు పెడతానని మంత్రిగారు సభలో హామీ ఇచ్చారు. ఇచ్చి కూడ 15 రోజులయింది. తక్షణమే ఆ రిపోర్టును పెట్టించవలసిందిగా కోరుతున్నాను.

## POINT OF INFORMATION

re: A. P. Carbides.

10-30 a.m. శ్రీ నాదెండ్ల భాస్కరరావు:— అధ్యక్షా, తమరు దృష్టికి యీ రోజు యీ ఏ.పి. కార్బైడ్స్ విషయం తీసుకువస్తానని చెప్పాను. ఇక్కడ గౌరవనీయులైన

సభ్యులు యీ విషయం అడిగితే ఈ రోజు హౌవుస్‌కు ఇన్‌ఫర్మేషన్ తెప్పించి యిస్తానని చెప్పాను. ఆ ప్రకారంగా నేను లీగల్ డిపార్టుమెంటును కన్‌సల్ట్ చేసాను ఈ ఏ.పి. కార్‌బైడ్స్ విషయం కోర్టులో పెండింగ్‌లో ఉంది రేపు 19వ తేదిన పోస్టు చేసారు. ఏ.పి. కార్‌బైడ్స్ వారు వేసిన రిట్‌పిటిషన్ మీద కౌంటర్ హైకోర్టులో యీ గవర్నమెంటువారు వేసారు. ఇప్పుడు వెంకయ్య నాయుడు గారు, జైపాల్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నలకు కోర్టులో ఉన్న విషయాలకు సంబంధం ఉంది కాబట్టి యీ విషయం యిక్కడ చర్చకు తీసుకుంటే సబ్‌జుడిస్ అవుతుంది కాబట్టి దీనిని 19వ తేది తరువాత యీ ప్రశ్న తీసుకుంటే యిక్కడ చర్చించు కొనవచ్చును.

శ్రీ డి.కె. సమర సింహారెడ్డి:— శ్రీరాములు కమిటీ రిపోర్టును విద్యా మంత్రిగారు యీ సభలో ఉంచుతామన్నారు. ఇంత వరకూ పెట్టలేదు. We will go through the same. Let it be placed on the Table of the House.

Sri. Ananda Gajapathi Raju:—Sir, very shortly, it will be placed on the Table of the House. i.e., before the end of this Session.

Sri. Jaipal Reddy:—Sir, the question of A.P. Carbides has two different aspects. Now, the point at issue in the High Court is whether the previous Government was justified in ordering disconnection. The questions we put to the earlier Government in the last House was, whether the then Government was justified in giving reconnection at all and whether the then Government was justified in fixing the low rate.

Mr. Speaker:—All the issues are inter- connected.

Sri S. Jaipal Reddy:- Sir, they are not inter-connected. I would like you to appreciate my point, i.e. whether the then Government was justified in waiving the arrears.

Sri M. Kishan Rao:—Sir, there is a Point of Order. గౌరవనీయులైన మంత్రిగారు లీగల్ డిపార్టుమెంటుకు రిఫర్ చేసి యీ యిష్యూమీద 19వ తేది మీద చర్చకు తీసుకుందామన్నారు. దానిమీద యిప్పుడు మరల క్లారిఫికేషన్స్ అడగాడం బాగుటుందా లేదా అనేది అధ్యక్షులవారు నిర్ణయం చేయాలి.

Sri S. Jaipal Reddy:—Sir, the Law Department is there to guide the Minister, but he is not there to guide me. I am guided by my own wisdom. The point he has referred to the Law Department about was the issue figuring right in the writ petition in the High Court.

Sri M. Kishan Rao:- Sir, the whole issue will come after 19th..

Mr. Speaker:—When the Minister feels that it is subjudice you should not raise.

Sri M. Venkaiah Naidu ;—Sir, if the Minister feels that what he says is cortect, should we keep quite? The Member has got every right to go into the details and come to a conclusion. We are trying to say that it is very important matter.

Mr. Speaker:—The matter is pending before the High Court.

Sri M. Venkaiah Naidu:—Sir, we are trying to convince the Hon. speaker. We are trying to say that this is a separate matter. We are trying to convice the house and the Speaker. Let our matter be heard.

Sri S. Jaipal Reddy:— Sir, Let me be heard. Before that, I would like to make my suggestion that the Chief Minister should also listen this aspect very carefully. As I mentioned earlier, the qnestion is of two aspects. One aspect which is now under sub-judice of the High Court through a writ petition, is whether the pres nt Government was justified in ordering a disconnection? Let that take its own course but we had, as the Members of the last House and as members of the Opposition benches, then put different questions to the then Government. At that time we demanded ju· i ial enquiry or the enquiry of the House· Commitee. The questions Put before the Government at that time was:- (a) wheth r the Government, i.e., the then Government was justified in fixing the low rate? - (b) whether the same policy had been pursued by the then Government consistantly and uniformly with regard to all the power intensive or power based industries? (c) whether the then Government was justified in ordering reconnection? and fourthly whether the then Government was justified in waiving arrears? These are the vital questions. These are the very important questions that what are figuring in the Write Petition in the High Court to-day. Those questions are not under the sub-judice of the High Court at all. We wanted a judicial enquiry by any high powered and impartial enquiry into these questions. As I mentioned to you earlier, Mr. Rajasekhara-Reddy was then an accused and has now turned out to be an accusor Now since his petition is pending in the Court, our charges against the then Government are not pending in the High Court. They are pending with you. Dose this Government have a moral courage to go into the question or not? the Honble Minister has to address himself. This question was never referred to the Law Department. This question was not being answered by Minister and on all these questions, the Minister also is maintaining studied silence.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—ఇప్పుడు కోర్టులో ఉన్న విషయం యిది. యీ రెండు వేరు వేరు విషయాలని మిత్రులు జైపాల్ రెడ్డిగారు చెప్పారు. మొన్న సభలో ఆర్థికమంత్రిగారు ఏమి చెప్పారంటే ఏ.పి. కార్ బైడ్స్ మరియు ఎలక్ట్రిసిటీ బోర్డు వారి మధ్య ఉన్న డిస్‌ప్యూట్ అని చెప్పారు. There is dispute between the A.P. Carbides and the Electricity Board regarding the rate. Saying this the Minister has also gone on records. We are contending the same: It is not dispute between the A. P. Carbides and the Electiricity Department. We say that it is a dispute between the Government and the A. P. Carbides Government comes into the picture when the case of public money is involved. The Electricity Board has recommended to the Government not to give any concession - but still the then Government have decided to give some concession to the particular firm, for the reasons best known to them. So, we were demanding at that time and even now, to know as to what are the circumstances that forced the then Government to give such preference to this particular unite? Why they have not given the same conecssion to other unites existing at that time also. Why they

have not disconnected in time, the connection to the A. P. Carbides? Under what provisions of the Act, the Government had power to waive these arrears? ఈ విషయాలపైన రాజకీయ వత్తిడికి వంగి ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం వారికి స్పెషల్ ట్రీట్ మెంటు యిచ్చిందని ఆరోపణ చేస్తే విచారణ జరపడానికి ఏవో కారణాలవల్ల వారు అంగీకరించలేదు. ఇప్పుడు ఆ కార్బైడ కంపెనీకి ఎలక్ట్రిసిటీ కనెక్షన్ తీసివేసారు. దానిమీద హైకోర్టుకు వెడితే అట్లాగా కనెక్షన్ తీసివెయవచ్చునా లేదా అనేది కోర్టులో నడుస్తున్నది. ఈ విషయం సబ్ జుడిస్ అవుతుందని పోని మేము అంగీకరించినా యీ విషయంలో ఎవరు అయితే ఆరోపణ చేయబడ్డారో ఆ రాజశేఖర రెడ్డి గారు న్యాయ విచారణ చేయమంటున్నారు. న్యాయ విచారణకు రాజశేఖర రెడ్డి గారు సిద్ధంగా ఉన్నారు కనుక యీ ప్రభుత్వం న్యాయ విచారణ చేయించడానికి ఎందుకు వెనుకాడుతున్నది. ఇపుడు కోర్టులో ఉన్న యిష్యూ యిక్కడ చర్చించేది రెండూ సపరేటు కాబట్టి యిపుడు అయినా న్యాయ విచారణ జరిపిస్తారా? ఆ న్యాయ విచారణ జరిపించాలని మేము డిమాండు చేస్తున్నాము.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు:—ఈ అయిటెమ్స్ కూడా యిందులో వస్తున్నాయి కాబట్టి సబ్ జుడిస్ అన్నాను. అయినా మూడ్ ఆఫ్ ది హౌస్‌ను దృష్టిలో పెట్టుకొని ఆ అయిటెమ్స్ కాకుండా యీ యిష్యూను తీసుకుంటే తప్పు ఏమీ లేదు. I should not come under the teeth of the contempt of the Court proceedings. Except that otherwise, why should I object for it? This Government have absolutely no objection. Why should this Government object for it? I cannot understand that....

Sri S. Jaipal Reddy:- Sir, in that case, let the Government order for Judicial Enquiry. Mr. Rajasekhara Reddy had himself asked for it and he should not hesitate to order it.

శ్రీ ఎన్. భాస్కరరావు:—హౌస్ కమిటీ వేస్తే మంచిదే కాని కేవలం జుడీషియరీ ఎంక్వయిరీ అంత మంచిది కాదేమో ముఖ్యమంత్రిగారు కూడా యీ హౌస్ కమిటీకి అంగీకరించారు.

Sri A. Madan Mohan:—Sir, since this pertains to the Hon'ble Member belonging to my party, have made it clear on more than one occasion, in the interest of Justice and fair play and with purely an objective approach or impressionable approach that we suggested a judicial enquiry and that would be better. I have also explained as to why the House Committee should not be constituted because either way it is likely to be misunderstood. It is better in the interest of the Treasury Benches and opposition and also in the interest of Justice and fairplay that judicial probe may be ordered. 10-40 a.m.

శ్రీ ఎన్. భాస్కర రావు:— అధ్యక్షా, ఈ హౌస్‌లో మన సభ్యులు వేసిన కమిటీ మీద, ఈహౌస్ మీద ఎక్కువ నమ్మకం ఉంది. పొరపాటు చేస్తుందని

అనుకోము. ముఖ్యమంత్రి గారు కూడా అంగీకరించారు. కనుక హౌవుస్ కమిటీకే ప్రాశస్త్యం ఒప్పుకుంటుంది. తమరు కూడా అదే నిర్ణయించండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- నేను ఇంతకు ముందే ఈ ఇష్యూ హౌవుస్‌లో వచ్చినప్పుడు, హౌవుస్ కమిటీ అయితే తెలుగుదేశం పార్టీ సభ్యులతో లోడ్ అయి ఉంటుంది. That will be loaded with Telugu Desam Pepole. This particular issue is concerning a member of this House, who happens to be, at this present juncture, a provincial Head of the State Party. కాబట్టి హౌవుస్ కమిటీలో కూర్చున్నప్పుడు, మెంబర్స్ ఇచ్చే జడ్జిమెంట్ కంటె ముందు ప్రీకన్‌సివ్డ్ ఐడియాతో కూర్చుంటారు కాబట్టి వారి ద్వారా న్యాయం జరగడానికి అవకాశాలు తక్కువ కనుక మంగంపేట మైన్స్ విషయంలో కూడా జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమని అడగడం జరిగింది. మాపార్టీ తరుపున మదన్ మోహన్, జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు, హౌవుస్‌లో ఉన్న మెంబర్ ఇన్‌వాల్వ్ అయిన దృష్ట్యా హౌవుస్ కమిటీ అయితే న్యాయం జరగదనీ, జ్యుడిషియల్ ఎంక్వయిరి వేయమని అడగడం జరిగింది. మంగంపేట మైన్స్ కానీ, ఎ.పీ. కార్బైడ్స్ కానీ, నాకున్న అధికారాన్ని వాడి, నాకు సంబంధించిన వారికి మేలు జరిపానా, జరపలేదా అని తెలుసుకోవడానికి, ఆ రెండింటికి జ్యుడిషియల్ ఎంక్వయిరి వేయమని పదే పదే ప్రభుత్వాన్ని అడుగుతున్నాను కాదు, హౌవుస్ కమిటీని వేస్తామంటే ఎక్కువ మెజారిటి వారిదే కనుక వారికి కావలసిన విధంగా జడ్జిమెంట్ తెచ్చుకునే ఉద్దేశంతో ఆ రకంగా హౌవుస్ కమిటీ వేస్తున్నారని అనుకోవలసి ఉంటుంది. ప్రభుత్వానికి కనుక న్యాయం పైన నమ్మకం ఉంటే జ్యుడిషియల్ ఎంక్వయిరినే వేయించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:— మీకు హౌవుస్ కమిటి మెంబర్స్ మీద నమ్మకం లేనట్లేనా? మీరు కూడా మెంబరే కదా?

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:— నేను ఆ రకంగా అనలేదు. ఉన్నప్పటికి మెజారిటీ వారిదే కనుక న్యాయం సరిగ్గా బయటకు రాదనే ఉద్దేశంతో జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. భాస్కరరావు:—మన సభ్యులనూ, మన సభనూ ఎంత గౌరవంగా ఉపయోగించుకుంటే అంత మంచిది. మన వారు ఎప్పుడూ అన్యాయం చేయరు కాబట్టి హౌవుస్ కమిటినే వేయండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:—న్యాయం పైన ఈ ప్రభుత్వానికి నమ్మకం ఉంటే న్యాయం నిష్పక్షపాతంగా జరగాలంటే హౌవుస్ కమిటీ కాదు, దయచేసి జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమని అడుగుతున్నాను.

## MATTERS UNDER RULE 329

re: Press Statement in New Delhi regarding floods in the State by Agriculture Minister—

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు.— అధ్యక్షా, శాసన సభలో గత వారంలో మన రాష్ట్రంలోని వరదల పరిస్థితి చర్చకు వచ్చినప్పుడు, నేను మాత్రమే కాకుండా ఇంకా కొంత మంది ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్ళి, దీనిని గురించి కేంద్రానికి చెప్పి అవసరమైతే ఢిల్లీకి వెళ్లి మనకు రావలసిన సహాకారాన్ని కేంద్రం నుంచి సంపాదించడం కోసం ప్రయత్నం చేయాలని చెప్పాము. ప్రభుత్వం ఒక నోట్ ఇచ్చింది. దానిలో రు.110 కోట్లు సుమారుగా నష్టం వచ్చినట్లుగా అంచనా వేశారని ఉంది. దాని ప్రకారం నోట్ సర్క్యులేట్ చేశారు. రు. 15 కోట్లు వెంటనే విడుదల చేయమని, కేంద్రటీమ్‌ను పంపమని చెప్పామని ముఖ్యమంత్రి గారు అన్నారు నష్టం తీవ్రత కేంద్రానికి బాగా అర్థం కావాలంటే, ఎవరైనా ఢిల్లీకి వెళ్ళి, అక్కడ ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి, ఈ పరిస్థితిని హైలెట్ చేసి, ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంత నష్టం వరదల మూలంగా జరిగిందని. " to build up our case and tryto convince the Central Government and try to get as much asistance as possible from the Central Government.చెప్పమని చెప్పాము. అది జరగలేదు దురదృష్టవశాత్తు, ఢిల్లీకి వెళ్ళి, పత్రికా విలేఖరులతో మాట్లాడి....The Headingin Deccan Chronicle dated: 30-8-83 was "Andhra Pradesh heading for a bumper khariff crop". The other details of the news was "The Minister who has arrived here to-day to pay a visit and talks with the Union Government said in an interview that in almost all the irrigation thanks in the Telangana region were to be trimmed. this offered well for the bountful paddy crop next year...." తెలంగాణాలో నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లోనూ, మహబూబ్‌నగర్ జిల్లాలోనూ ఎక్కువ వర్షాలు వచ్చి, చెరువులు నిండిన పరిస్థితి లేదు. అంతఎక్కువగా వర్షాలే లేవు. పడినా చుక్క నీరుకూడా రాని పరిస్థితి ఉంది వ్యవసాయశాఖ మంత్రిగారికి ఎవరు చెప్పారో కానీ ఢిల్లీకి వెళ్లి తెలంగాణాలో ఇంచుమించు అన్ని ట్యాంకులు నిండాయని అన్నారు. దానివల్ల పంటలు చాలా బాగా పండుతాయన్నారు. He said "The mansoon this year so far was good and uniformly spread, as a result of which the Khariff crops are onsiderably brightend. Considing the good acreage prospect, the damage caused by the recent floods was neglible." అని మంత్రిగారు ప్రకటించారు. నష్టం ఎంత జరిగిందో ఇంకా తెలియదు. జిల్లా కలెక్టరును పూర్తి రిపోర్టు పంపమని అడుగుతున్నాము. If in ordinary circumstances if somewhere he has said here in Andhra Pradesh, I could understand the statements of the Minister. But having gone to Delhi on a particular mission, what is the necessity for the Minister to brief the press in this direction? This has helped to spoil our case before the Central Govt.

Afterall, all the National papers have also published the statement of the Minister and some English papers which are published from Hyderabad, they have also published the same and this will be the feeding material for our Parliament Members in the Parliament to raise the issue in the House. ఈ సందర్భంగా మంత్రి గారితో మాట్లాడితే ఆరకంగా చెప్పలేదని వారన్నారు పై వార్త 30 ఆగస్టు పేపర్‌లో వచ్చింది. కానీ తిరి

డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ కానీ సంబంధిత అధికారులు కానీ, వ్యవసాయ శాఖ అధికారులు కానీ పత్రికల దృష్టికి తెచ్చి ఆ వార్తను ఖండించడం జరగలేదు. కనీసం ఆ పని జరిగినా సంతోషించేవాడిని.

10-50 a.m. అది కూడా నిన్నటి వరకు జరగలేదు బాధ్యతా రహితముగా చెప్పినందు వల్ల స్టేటుమెంటు వచ్చింది. సకాలంలో సక్రమముగా డిపార్టుమెంటు కాని మంత్రిగారు కాని ఖండించకపోవడం చాలా దురదృష్టకరము. అడిగితేనే గతి లేదు తెలుగు గంగ అంటే పొండి అనే తీవ్రమైన ధోరణి కన్పిస్తున్నది. మన కేసును బలపరచుకోవక పోగా శాసనసభ జరుగుతున్నపుడు ఈ విధంగా ప్రవర్తించడం చాలా విచారకరము భవిష్యత్తులో ఇలాంటి విధాన నిర్ణయాలు చేయకుండా వుండేదానికి తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:—అధ్యక్షా, ఆ రిపోర్టు ఏదైతే వుందో అది ఆవిధంగా ప్రచురణ కావడం దురదృష్టకరము. వాస్తవముగా రాష్ట్రములో ఇంత డామేజి జరిగి పెద్ద నష్టము జరిగి ప్రజలు ఇంత బాధ పడుతూ వుంటే, ఈ నష్టాలను పూర్తి చేయడానికి ప్రజలనుంచి విజ్ఞపులు వస్తున్న సందర్భములో బాధ్యతగల మంత్రిగా ఆ విధంగా స్టేటుమెంట్ యిచ్చి వుండడానికి వీల లేదని గౌరవ సభ్యులు ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను. తొందరపాటుతో యిచ్చిన దానివల్ల మిస్ అండర్ స్టాండింగ్ జరిగివుండవచ్చు. సెంట్రల్ పార్లమెంటు హాలులో పార్లమెంటు సభ్యులు ఒకరిద్దరు నాతో వున్నారు. తొందరలో అక్కడకు వెళ్ళివస్తున్న సందర్భములో ఒక రిపోర్టరు వచ్చి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తము ఖరీఫ్ సీజన్ టార్గెట్ ఎంత ఈ సంవత్సరం అని అడిగినపుడు చెప్పడం జరిగింది. అది రిపోర్టులో రాలేదు. ఫ్లడ్స్‌వల్ల నష్టము ఎంత జరిగింది, రిలీఫ్ ఏమి చేశారు అని ఒకేసారి ప్రశ్నలు నేను బయలుదేరుతున్న సమయములో వేసేటప్పటికి ఫ్లడ్స్‌రిలీఫ్ మినిమం చేశాము, డామేజస్ రిపోర్టులు వస్తున్నాయి అని చెప్పాను. డామేజి ఎక్కువ, రిలీఫ్ మినిమమ్ అని చెప్పాను. డామేజి తక్కువ అని చెప్పిన మాట తప్పు. 30 న ప్రెస్‌లో వచ్చింది. 31 న ఆఫీసులకు సెలవు. నేను ఇంట్లోనే వున్నాను. ప్రెస్‌లో ఈ రిపోర్టు వచ్చినట్లు తెలసినది. ఆనాడే పేపరుకు స్టేటుమెంటు యివ్వడానికి ప్రయత్నం చేస్తే రాత్రి అయిపోయింది. 2 వ తేదిన రాత్రి పేపరుకు యివ్వడానికి ప్రయత్నం చేశాను. టెలిఫోనులో చెప్పాము. కాని రిపోర్టు చేయలేదు. 3 వ తేదీ రాత్రి ఇన్‌ఫర్మేషన్ డైరక్టరుగారికి ప్రెస్ నోటు ఇష్యూ చేయాలని పంపాను కాని అది కూడా పేపరులో రాలేదు. ఆ రోజున పేపర్‌లో వచ్చినదానిని ఖండిస్తూయిచ్చిన స్టేటుమెంటు ఈనాడు పేపరులో వచ్చింది. డామేజి తక్కువ అని నేను చెప్పలేదు. కేంద్రం నుంచి ఎక్కువ సహాయం కావలనేదే రాష్ట్రప్రభుత్వ ప్రయత్నము. పేపరులో వచ్చిన రిపోర్టు తప్పు. నేను అట్లా అనలేదు. ఇకముందు ఇటువంటి రిపోర్టులు యిచ్చేటపుడు అతి జాగ్రత్తగా వుండాలనేది ఈ స్టేటుమెంటువల్ల తెలుసుకొన్నాను.

re: Eviction of Houses belonging to Harijans and Weaker sections in Naubat Pahad (Kalapahad), Hyderabad.

శ్రీ ఎం. ఓంకార్:— అధ్యక్షా, అసెంబ్లీ బిల్డింగుకు చాల సమీపములో వున్న ప్రదేశము. వారంతా హరిజనులు, ముస్లిమ్స్ కొద్దిమంది వున్నారు. ఇతర వెనుకబడ్డ తరగతులవారు వున్నారు. ఇప్పుడున్న వారే కాకుండా గడ్డను నెరసిన ముసలివారు పుట్టకపూర్వమునుంచి ఇక్కడ వుంటున్న ప్రదేశము. దాదాపు 100 సంవత్సరాలనుంచి కాపురం వుంటున్నారు. వారంతా నిరుపేదలు. ఎంతో కష్టపడి యిళ్లు కట్టుకొన్నారు. అవి పక్కా యిళ్లు అని చెప్పవచ్చు. అది ఏవిధంగానూ స్లమ్ ఏరియా కాదు. దానిని స్లమ్ ఏరియాగా పరిగణించామనే పేరుతో అక్కడి యిళ్లు కూలగొట్టడం చాల అమానుషమైన చర్య. కావాలని కక్షతో చేసిన చర్య అవుతుంది. అందానికి ఏమి అటంకము కాదు, రిట్జ్ హోటల్‌కి పోయే బాటకు ఏ విధమైన ఆటంకము లేదు. దాని వెనుక వస్తున్న ఆకాశపు అంతస్థుల మేడలకు అడ్డము రాదు. ఏ దృష్టితో చూసిన ఇక్కడి యిళ్లను కూలగొట్టడం మంచిది కాదు. మంత్రిగారు తమ అధికారుల చర్యలను సమర్థించడానికి ప్రయత్నం చేయకూడదు. అధికారులు కక్ష కట్టి వున్నారు. అధికారులు ప్రెస్టేజి యిష్యూగా తీసుకొంటున్నారు. పేదవర్గాల ప్రజలపట్ల ఈ రకమైన అవమానను కల్గివుండడం మంచిది కాదు. అక్కడ వున్న యిళ్లను అట్లాగే వుండనివ్వాలి. ఆ సైట్స్‌కి పట్టాలు యివ్వాలి. కనస్ట్రక్షన్ పర్మిషన్ లాంటివి యివ్వాలని మనవిచేస్తున్నాను

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఓంకార్ గారు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. అక్కడున్నవారిలో ఎక్కువభాగము హరిజనులు. ముందు తరమునుంచి ఆ స్థలాన్ని ఆక్రమించుకొని అక్కడ యిళ్లు కట్టుకొన్నారు. మునిసిపల్ టాక్స్ కడుతున్నారు. ఎలక్ట్రిసిటీ కనెక్షన్ వుంది. కాని సడెన్‌గా నోటీసు యిచ్చారు. నోటీసు తరువాత వారు కోర్టుకు వెడితే వారికి అనుకూలముగా కోర్టు తీర్పు యిచ్చింది. ఆ స్థలాన్ని ఖాళీ చేయించాలనే ప్రయత్నానికి వ్యతిరేకముగా కోర్టు తీర్పు యిచ్చింది. To defeat the Court Judgement they have invented a new method. Now, they have declared it as a slum area. మామూలు పద్ధతులలో వీరిని ఖాళీచేయించడం కష్టమనే ఉద్దేశ్యముతో దీనిని స్లమ్ ఏరియాగా డిక్లేర్ చేసి స్లమ్ క్లియరెన్స్ ప్రోగ్రామ్ క్రింద వున్న ప్రొవిజన్స్‌ని ఉపయోగించుకొని వెకేట్ చేయించడానికి ప్రయత్నం చేస్తున్నారు అధికారులు. నోటీసు యివ్వడం అన్యాయం, అక్రమం. తరతరాలుగా వున్నవారిని తొలగించటం మంచిది కాదు. బిర్లా టెంపుల్ యాజమాన్యము ప్రభుత్వంమీద వత్తిడి తీసుకు వచ్చారంటున్నారు. ఆ వత్తిడికి లొంగి పేదవారిని అక్కడినుంచి తీసివేయడంమంచిది కాదు. టెంపుల్ చాల పరిశుభ్రముగా వుంది. ప్రక్కన వున్న బిల్డింగ్స్‌కియిబ్బంది లేదు. రోడ్‌కి యిబ్బంది లేదు. హోటల్‌కి పోయే బాట బాగానే వుంది. మునిసిపల్ కుళాయి కూడ వుంది. డ్రైయిన్స్ వున్నాయి

డ్రెయినేజి ఫెసిలిటీస్ లేవు. పరిస్థితి అంతా బాగా వున్నపుడు ఎవరో చెప్పారని అధికారులు ఈ విధంగా చేయడం విచారకరం. అక్కడున్నవారిని తొలగించమనే హామీని మంత్రిగారు యిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

شری محمد افضل شریف ـــ هریجن کی بستی تقریباً ۱۰۰ سال سے ہے انکو تقریباً ۲۲ سال سے پریشان کیا جارہا ہے کلکٹر کی نوٹس پر ۵ اور ۶ مکانات کو گرا دیا گیا ـ هریجن لوگ عدالت کو گئے سٹی سول کورٹ سے مقدمہ جیت ائے وهاں پر وہ لوگ تقریباً ۲۰ سال سے رهتے هیں گورنمنٹ نے اس علاقعہ کو سلم area قرار دینا جاهتی هے اس تعلق سے ایک نوٹس بھی دی گئی ـ یہاں پر اچھی اچھی چیزیں هیں میں بھی خود جا کر دیکھا هوں پر فل هیں ٹیلیفون هیں وہ لوگ بلدیہ کو ٹیکس ادا کرتے هیں ـ انکے مکانات کو بلدیہ کے نمبرات بھی هیں جبکہ ایسی صورت میں ـ میں گورنمنٹ سے امید کرتا هوں کہ جہاں پسماندہ طبقات کو ترقی دی جارهی هے تو ضرور ان غریب لوگوں کے تعلق سے بھی انصاف کیاجائے

11-00 a.m. (ⓘ) డి. మునుస్వామి :— అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తునాను. ఈ విషయం 1965 నుండి కోర్టులో వుంది. గవర్నమెంటుకు వ్యతిరేకంగా ఆర్డరు ఇచ్చి కాస్ట్ కూడా గవర్నమెంటు నుండి ఇప్పించడం జరిగింది. తరువాత మళ్లీ మునిసిపల్ కార్పొరేషన్ వారు ఒక నోటీసు ఇచ్చారు. అక్కడ వున్నవారందరూ హరిజనులు. నైజాం నవాబు అక్కడ గుర్రపుశాల పెట్టుకున్నప్పుడు వీరంతా ఆ గుర్రపుశాలను రక్షించేవారుగా వుండేవారు. ఈ నాడు గుర్రాలు లేవు. గుర్రపుశాలా లేదు. ఇప్పుడు ఆ గుర్రపుశాలలను పర్మనెంటు కన్‌స్ట్రక్షన్ చేసుకొని వంద కుటుంబాలు అక్కడ వుంటున్నాయి. మంత్రిగారు చెప్పినట్లు అది స్లమ్ ఏరియా కాదు. మంత్రిగారిని స్లమ్ 'ఏరియాకు డెఫినిషన్ ఇవ్వమనండి. అధ్యక్షా, మీరు వెళ్లి చూడండి. అక్కడ స్లమ్ లేదు, అంతా కొండ ప్రాంతము, చాలా నీట్‌గా వుంది. అక్కడ బిర్లా దేవాలయం నిర్మించాడు కనుక ఈ హరిజనులను తరమాలని నోటీసు ఇవ్వడం న్యాయం కాదు. అక్కడ బిర్లా ఒక గెస్ట్ హౌస్ కట్టటానికి ప్రభుత్వంతో ఏమి లాలూచి పడుతున్నారో మాకు తెలియదు. అక్కడ వున్న హరిజనులను ఎవిక్ట్ చేయటానికి పూనుకుంటే అది మొత్తం రాష్ట్రంలో వున్న హరిజనులందరకూ అన్యాయం చేసినవారు అవుతారు. అక్కడ గవర్నమెంట్ ఎంప్లాయీస్ వున్నారు. ఫేమస్ ఫోటోగ్రాఫర్స్ వున్నారు. వారికి నోటీసు ఇచ్చి తొలగిస్తామనడం చాలా అన్యాయం. అక్కడ వున్న ఇండ్లను పెరికివేయుము అన్న ఒక్క మాటను మంత్రిగారు సమాధానం చెప్పి వాళ్ళను సంతృప్తి పరచవలసిందని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అధ్యక్షా, పూర్వాపరాలు మిత్రులు చెప్పారు. మిత్రులు అది స్లమ్ కాదని చెప్పారు. స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ అంటే స్లమ్ డిమాలిషనా అని అడుగుతున్నాను. అక్కడ వారిని తొలగించి బిర్లా గెస్ట్‌హౌస్ కట్టే ఆలోచన వుందని ఇప్పుడే సభ్యులు చెప్పారు. అటువంటి ఆరోపణలు మా దృష్టికి కూడా వచ్చాయి. ఆ ఆరోపణలలో సత్యం లేదని, ఆ భూమిని తీసుకోవాలనే ఆలోచన లేదని మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

شری سلطان صلاح الدین اویسی — جناب اسپیکر صاحب - یہ مسلہ ایسا نہیں ہے جیسا کہ یہاں پر بتایا جارہا ہے یہ مسلہ ہے غریبوں اور برلا سیٹھ کا فیصلہ حکومت پر ہے کہ وہ غریبوں کی ہمدردی کا اظہار کرتی ہے یا ہندوستان کے بڑے سرمایہ‌دار برلا سیٹھ کا ساتھ دینا چاہتی ہے - کیونکہ یہ لوگ ہمیشہ سے وہاں پر رہتے ہیں ان غریب لوگوں پر مقدمات ڈالے گئے وہ مقدمات جیت لیئے - اِن لوگوں کے تمام چیزیں ناکام ہوگئے - اس کے بعد ان لوگوں کو ہٹانے کیلئے اس علاقہ کو سلم میں لینا چاہتے ہیں اور اس تعلق سے ان غریب لوگوں کو نوٹس دی گئی - شہر حیدرآباد میں اور کئی سلم علاقے ہیں لیکن کبھی اس طرف خیال نہیں آیا - اس وقت ہماری کارپوریشن کو برلا سیٹھ کا خیال آیا - اب فیصلہ حکومت کریں کہ وہ برلا سیٹھ کو وہ زمین دلانا چاہیئے یا غریب لوگوں کو دلانا چاہیئے -

శ్రీ కె. భాస్కర రావు (ఆచంట) :— అధ్యక్షా, నౌబత్‌పహాడ్ పై హరిజనులను ఖాళీ చేయవలసిందిగా నోటీసు ఇవ్వడం ఎలా జరిగిందో, ఆ లోపం ఎక్కడ వున్నదో తెలుసుకొని అలా జరగకుండా దానిని సవరించాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:— నౌబత్ పహాడు, కాలాపహాడు అనేవి రెండు వేర్వేరు ప్రాంతాలు. షెడ్యూల్డు కులాలకు, వెనుకబడిన తరగతులకు, ఇతర కులాలకు చెందిన సుమారు 165 కుటుంబాలవారు కాలపహాడు వద్ద గత 30 నుండి 40 సంవత్సరాలుగా ఉంటున్నారు. వాస్తవ ఆక్రమణ క్రింద గల ప్రాంతం రెండు ఎకరాలని అంచనా. నౌబత్‌పహాడుకు వెళ్లే దారి పాక్షికంగా ఆక్రమించి ఆ పహాడు వద్దనున్న మునిసిపల్ భూమిలో ఇటీవలె సుమారు 30 నుండి 40 గుడిసెలు వేసుకున్నారు. ఈ ఆక్రమణలను తొలగించవలసి ఉంటుంది. ప్లానిటోరియంకు కేటాయించిన స్థలాన్ని మాత్రం ఎవ్వరు ఆక్రమించ లేదు.

2. కాలాపహాడుకు సంబంధించినంతవరకు మురికి వాడల అభివృద్ధి చట్టం క్రింద స్థలాన్ని సేకరించే ప్రతిపాదన ఉన్నది. ఇందువల్ల నిరాశ్రయులైన వారికి యూసఫ్‌గూడాలో ప్రత్యామ్నాయంగా ఇండ్లస్థలాలను ఇవ్వడం జరుగుతుంది. కాలాపహాడువద్ద ఉన్న స్థలాన్ని సేకరించేందుకు గాను హైదరాబాదు మునిసిపల్

కార్పొరేషను ప్రత్యేక అధికారి, 1956, ఆంధ్రప్రదేశ్ మురికివాడల అభివృద్ధి (భూసేకరణ) చట్టం లోని 3 (1) విభాగం క్రింద 14–7–82 తేదిన ఒక ప్రకటన జారీ చేశారు. ఆ ప్రకటన 22–7–82 తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురితమైంది. ఆంధ్రప్రదేశ్ మురికివాడల అభివృద్ధి (భూసేకరణ) చట్టం 3 (2) విభాగానికి గల మినహాయింపు నిబంధన క్రింద 18–5–83 తేదీన ఆ కుటుంబాల వారికి సంజాయిషీ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇంతవరకు 155 కుటుంబాల వారు తమ ఆక్షేపణలను దాఖలు పరచారు. అవి పరిశీలనలో ఉన్నాయి. అధ్యక్షా, గౌరవసభ్యులు ఈ విషయం గురించి చెప్పారు. ప్యాలేసికి అడ్డుగా వుంటుందని స్లమ్ ఏరియా క్రింద వారిని ఖాళీ చేయించి వేరే చోట ఇవ్వాలని మునిసిపల్ కార్పొరేషన్ ఆలోచించింది. ఆ విధంగా వుంచినట్లయితే స్లమ్ డెవలప్ చేయవలసిన అవకాశం వుంది. అప్పుడు బెటర్ మెంట్ ఛార్జ్ కట్టే విషయం కూడా వుంది. గౌరవ సభ్యులు వారిని ఇక్కడే వుంచాలి అని చెప్పిన దానికి రెండు రెమిడీస్ వున్నాయి. వారు బెటర్ మెంట్ పే చేయగలిగితే స్లమ్ ఇంప్రూవ్ మెంటుకు వీలు వుంటుంది. మరొక ఆలోచన మల్టి స్టోరీడ్ బిల్డింగ్ కట్టి వారిని షిఫ్ట్ చేయాలనేది. వారిని నిరాశ్రయులు చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. గౌరవ సభ్యులు వారిని అక్కడే వుండాలని చెప్పడం జరిగింది. దానిపై తగిన శ్రద్ధ తీసుకుని వారికి న్యాయం జరిగేటట్లు చూస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— మంత్రిగారు రెండు విధాలైన సమాధానం చెప్పారు. మొదటిది వ్రాసుకొచ్చిన స్టేటుమెంటు చదివారు. రెండవ భాగంలో మేము చెప్పింది కన్సిడర్ చేస్తామన్నారు. ఈ రెండు పరస్పర విరుద్ధంగా వున్నాయి. ఈ విషయంలో ఏదో ఒక స్పష్టమైన ప్రకటన చేయవలసివుంది. అక్కడ ఇప్పుడు గజం 2 వేలరూపాయలవరకూ వుంది. కోటీశ్వరులను అయితే వారి జోలికి పోరు. 50 గజాలు వున్న వారిని ఎవిక్ట్ చేయిస్తామంటారు. ఇక్కడ ఎవిక్ట్ చేయ దలచుకుంటే మొత్తం హైదరాబాదులో అన్ని చోట్ల చేయించండి. పద్మాలయ స్టూడియోకి స్థలం ఇస్తే బెటర్ మెంటు కట్టనక్కరలేదు. వీరు పేద వారు కాబట్టి వీరు బెటర్ మెంట్ కట్టాలి. వీరు బెటర్ మెంట్ చార్జి కట్టకపోతే వీరిని తీసేస్తామని అంటున్నారు.

11-10 a.m. శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, సిటీ సివిల్ కోర్టు యిచ్చిన జడ్జిమెంటులో జిరాక్స్ కాపీని మీకు పంపుతున్నాను. రెండు యిస్యూస్ వున్నవి. మొదటిది ఏమంటే, వారిని అక్కడి నుండి కదిలించకుండా వుండడం, అందుకే మొదచే మనవి చేశాను, డిపార్టుమెంటు వారు వ్రాసిన రిపోర్టు చదవకండి అని. రెండవది, ఖబ్జా కాలం ఎక్కువ తక్కువ విషయము. సరే వారికి అనుకూలంగా వుండడానికి ఖబ్జా కాలమును తక్కువ చెబుతారు. కాలాపహాడ్ నవబత్ పహాడ్ ఏదో ఒక పహాడ్, అవి ఒకే చోట వున్నవి. పాయింటు ఏమంటే,

స్లం ఏరియా డెవలప్ చేయాలన్నప్పుడు మునిసిపల్ రూల్సు ప్రకారం అప్లయి చేయండి. బెటర్‌మెంటు చార్జెస్ కట్టాలా వద్దా, హరిజనులు కట్టాలా వద్దా, యితర పేదలు కట్టాలా వద్దా, ఎంత రేటు కట్టాలి అనేది జనరల్ రూల్సు వర్తించేవి వీరికి వర్తిస్తాయి. దానికోరకు యిక్కడ ఆ షరతుల్లోకి పోవలసిన అవసరం లేదు. ప్రధానమైనటువంటిది ఒక్కటే. వారిని అక్కడి నుండి తొలగించము, వారిని అక్కడనే వుంచుతామనే హామీ కావాలి. ఈ కాపీ మీకు పంపుతున్నాను. ఇది రాను రాను శాంతిభద్రతల సమస్య అవుతుంది. రాష్ట్రములోని మొత్తం హరిజనులు ఒక తిరుగుబాటు వుద్యమంగా చేసేవరకు పోతుంది. పేద ప్రజలు పంఘటితమై వున్నారు కావాలని చిక్కులు కొని తెచ్చుకోకండి.

مسٹر سلطان صلاح الدین اویسی ـ جناب اسپیکر صاحب آپ جو بٹرمنٹ چارجس کی بات کررہے ہیں میونسپل کارپوریشن ایکٹ میں گورنمنٹ کو یہ بھی اختیار ہے کہ وہ بٹرمنٹ چارجس کو معاف بھی کرسکتی ہے - جتنے سلم area ہیں ـوہاں پر بٹرمنٹ چارجس لیتے ہیں - دوسرا یہ کہ ھارز کو غلط طور پر لےجا رہے ہیں ایک کالا پہاڑ ہے دوسرا نوبت پہاڑ ہے جب کالا پہاڑ بنایا جارہا تھا اس وقت لیبر جھونپڑیاں ڈال لئے تھے - اس وقت آپ ایسا ست کیجئے صاف صاف کہہ دیں کہ آپ برلا کی تائید کرنا ہے یا غریب عوام کی - ہمیں غلط قسم کا جواب مل رہا ہے-

శ్రీ డి. మునుస్వామి:— సర్, ఇది చాలా జటిలమైనటువంటి సమస్య. ప్రత్యేకంగా హరిజనుల సంక్షేమముతో కూడిన సమస్య. ఇది ప్రభుత్వ పాలసీ విషయం కూడ. దయచేసి ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని వెంటనే అక్కడ హరిజనులకు రక్షణ యిస్తానని, హరిజనులను అక్కడి నుండి తొలగించమని చెప్పవలసిందిగా మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కె. భాస్కర రావు:—అధ్యక్షా, నౌబత్ పహాడ్‌లో వున్న వేంకటేశ్వర స్వామి గుడివద్దకు వెళ్లడానికి మార్గం లేదని, మార్గం కోసం యిది చేయాలని చెబుతున్నారు. నేను కూడ ఆ ఏరియా అంతా చూచి వచ్చాను. అక్కడ ఒక పోష్ లోకాలిటి వుంది. ఆదర్శనగరు కాలనీనుండి వెహికల్స్‌ను గుడి వద్దకు రానివ్వడం లేదు, అక్కడ బలమైనటువంట పీపులు వుండడం వల్ల. ఇక్కడ హరిజనులు వుండడం వల్ల యిక్కడ వేయడానికి చూస్తున్నారేమో, అధికారులు మిస్‌గైడ్ చేస్తున్నారేమో చూసుకొమన్ని మంత్రిగారికి చెబుతున్నాను. బెటర్‌మెంటు చార్జెస్ గురించి చెబుతున్నారు. ఏదైనా లేఅవుట్ వేస్తే రోడ్లు అభివృద్ధి చేస్తేనే గాని బెటర్‌మెంట్ యివ్వగలరు గాని లేఅవుట్ లేకుండా బెటర్

మెంటు చార్జెస్ వేసి అది కట్టడానికి వారు సిద్ధంగా వున్నారా అని అనడం ఎంతవరకు సమంజసమునేది ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:— గౌరవసభ్యులు ఓంకారు గారు జడ్జిమెంటు గురించి చెప్పడం జరిగింది అది నవబత్ పహాడ్‌కు అప్లయి కాదు కాలా పహాడ్‌కు తప్ప. అయినప్పటికీ గౌరవసభ్యులు చెప్పిన ప్రకారము యీ ప్రభుత్వం కూడ హారిజనుల కొరకు వుంది గాబట్టి వారికి అన్యాయం చేయదు. తప్పకుండా వారికి న్యాయం చేకూరుతుంది, కాకపోతే యీ స్లమ్‌ను డెవలప్ చేయాలి. ఒకవేళ క్లియరెన్సు చేస్తే వేరే చోట వీరికి యివ్వాలి- స్లం యింప్రూవ్‌మెంటు క్రింద. స్లం యింప్రూవ్ చెయవచ్చు. స్లం యింప్రూవ్ చేయాలి లేకపోతే అక్కడ మల్టి స్టోరీడ్ బిల్డింగు కట్టి వారందరిని అందులోకి షిఫ్ట్ చేసి మిగతా ప్రదేశాన్ని యీ పాకేజ్ క్రింద చేయాలని, యిట్లా రెండు ఆలోచనలు వున్నవి. ఆ రెండు ఆలోచనలు దృష్టిలో పెట్టుకొని వారికి ఏ విధమైనటువంటి అన్యాయం జరుగకుండా తగిన చర్య తీసుకుంటామని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నేను రెండు విధాలా చెప్పాను. ఒకటి, స్లం యింప్రూవ్ చేస్తామనే వుద్దేశం వుంది. అదేవిధంగా మల్టీ స్టోరీడ్ బిల్డింగు కట్టాలనే ప్రతిపాదన వుంది. రెండింటిలో ఏది అనేది సత్వరమే ఎగ్జామిన్ చేసి తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— అల్రెడీ ఎంతో ఖర్చు పెట్టుకొని వారు పర్మనెంటు యిండ్లు కట్టుకొని సంవత్సరాల తరబడి ఆ యిండ్లలో వుంటున్న వారిని తొలగించి మల్లీ ఖర్చు పెట్టి కడుతామనే దానికన్నా, వున్నవారు పద్ధతిగానే కట్టుకొని వున్నారు, ఆ యిండ్లలో వారు సంతృప్తి చెందుతున్నారు, సభలో ఎవరు కోరకున్నా, ప్రభుత్వమే వాటిని పడగొట్టి మల్లీ మల్టి స్టోరీడ్ బిల్డింగు కడుతామని చెప్పవలసిన అవసరం లేదు. ప్రభుత్వానికి దానివల్ల అదనపు ఖర్చు అవుతుంది. అది లేకుండా అక్కడ వున్నావారు, మేము కట్టుకున్న యిండ్లలో సంతృప్తి చెందుతున్నాము, పర్వా లేదు అని చెబుతున్నారు. ఈ విషయం వచ్చిన తరువాత 10,15 రోజుల క్రింద వేసుకున్నటువంటివారిని తొలగిస్తే పర్వాలేదు, గాని ఏండ్ల తరబడి అక్కడే నివాసం చేస్తున్నవారిని, శాశ్వత గృహాల నుండి ఎవరిని కూడ తొలిగించకుండా వుండే విధంగా చేస్తామని స్పష్టమైన హామీ యిస్తే యీ యిబ్బంది వుండదుగదా. When they don't want why do you go for multistoried building. ఒక ప్రక్కన మల్టీస్టోరీడ్ బిల్డింగ్సును పడగొడుతున్నారు, మరో ప్రక్కన మల్టీస్టోరీడ్ బిల్డింగ్సును కడుతామంటాన్నారు.

మిస్టరు స్పీకరు:— మీరు అడిగిందే అడుగుతున్నారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— తిరిగి అదే సమాధానం చెప్పారు గాబట్టి అదే ప్రశ్న వేయవలసి వస్తున్నది. If the passage is required, if acquisition of land is required, then take over the buildings of those people who are rich, who are multi-millionaires occupying vast spaces. I know people in Naubat-Pahad who have been occupying large extent of land. You want to take lands of poor people.

Mr. Speaker:—You can't compel the Minister to take a decision.

Sri S. Jaipal Reddy:—Through our pleas we want to impel the Minister to give a right answer. We don't want to compel.

(interruptions)

శ్రీ యం. ఓంకార్:—పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. ఇదివరకున్నటువంటి ప్రభుత్వం ఖచ్చితంగా ఒక హామీ యిచ్చింది; ఎట్టి పరిస్థితుల్లోను పేదలను తొలగించే సమస్య లేదని, అక్కడ వున్నటువంటి యిండ్లు వారికే యివ్వబడుతాయని. అది ఏ రకంగా స్లం ఏరియా క్రింద రాదు. ఇంతవరకు యిచ్చినటువంటి ప్రభుత్వ హామీ దృష్ట్యా యిప్పుడున్న వాస్తవ పరిస్థితుల దృష్ట్యా వారిని తొలగించవలసిన అవసరం లేదు. దానిమీద, ముఖ్యమంత్రిగారు, పూర్వపు ప్రభుత్వం యిచ్చినటువంటి హామీని అయినా కనీసం అమలు చేస్తారా లేదా? మళ్లీ కొత్త చిక్కులు ఎందుకు తెచ్చుకుంటారు? ముఖ్యమంత్రి గారిని సమాధానం చెప్పమనండి ప్రభుత్వం కట్టించిన ఇండ్లు ఎంత బాగా వున్నవో వనస్థలి పురములో చూచివచ్చాము, వారు చచ్చిపోయేట్లు వున్నారు, ఆ సంగతి తరువాత చూద్దాము. ముందు దీని సంగతి చెప్పండి. ముఖ్యమంత్రిగారు జోక్యం కలగజేకోవాలి. ఇటువంటి పాలసీ విషయాలను కేవలం మంత్రిగారికే వదలి పెట్టకూడదు అనాథుడిలాగా. ఇది చాలా సీరియస్ విషయము. పాలసీ విషయం. ముఖ్యమంత్రిగారు చెప్పాలి. లేకపోతే పరిపాలనను యీ రకంగా నడపలేరు, చాలా చిక్కులు వస్తాయి. మామూలు సాంప్రదాయం ఏమంటే యిలాంటి డెలికేట్ విషయం వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు. మినిస్టరు గారి మీద నాకు పూర్తి గౌరవం వుంది. కాని యిది డెలికెట్ యిస్యూ ఇలాంటి డెలికెట్ విషయాలలో యిదివరకు సాంప్రదాయం ఏమంటే ముఖ్యమంత్రిగారిని అడగకుండా కనసరన్డె మినిస్టరు కొన్ని విషయాలలో నిర్ణయాలు తీసుకోలేదు. అది వాస్తవ విషయము, వారిలో సదుద్దేశము వుంది, వుద్దేశాన్ని శంకించడం లేదు, వారి యిబ్బందులను అర్ధము చేసుకుంటున్నాము. ఇది డెలికెట్ యిస్యూ, దీని పరిష్కారము ఒక ముఖ్యమంత్రిగారు యివ్వగలరు, వారు హౌస్‌లో వున్నారు, వారిని చెప్పమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు:—గౌరవసభ్యులు చెప్పినట్లు తప్పకుండా ఏమాత్రం హరిజనులకు అన్యాయం జరుగదు, నేను చెపాను యిప్పుడు రెమిడీస్ గురించి,

వాటిగురించి ఆలోచిస్తున్నాం అప్పటివరకు ఏ విధంగాను వారిని డిస్టర్బ్ చేయమని చెబుతున్నాను.

11-20 a.m. మిస్టరు స్పీకరు:—డిస్టర్బ్ చేయము అని చెప్పారు కదా.

శ్రీ వై. రామకృష్ణుడు: వారిని డిస్టర్బ్ చేయము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— కాంగ్రెస్ ఐ ప్రభుత్వం కాని ఈ ప్రభుత్వం కాని హైదరాబాద్, సికింద్రాబాదు నగరాలలో పేదలకు లాండు ఎసైన్ చేయలేదు.

శ్రీ వై. రామకృష్ణుడు:—వారిని ఏ విధముగాను డిస్టర్బు చేయము. I am saying that they will not be disturbed at any time.

Mr. Speaker.—That is the end of the matter.

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:—మొన్న శనివారంనాడు మంత్రిగారు పొగాకు గురించి విధాన నిర్ణయం చేస్తామని అన్నారు. కాని సభకు చెప్పలేదు. పొగాకు రైతులు వచ్చి తిరుగుతున్నారు. ఈవేళ విధాన నిర్ణయం ప్రకటిస్తామని అన్నారు. ఇప్పుడు మంత్రిగారు సభలో ఉన్నారు, వారిచేత ప్రకటన చేయించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:—అధ్యక్షా, ఆ విషయం గురించి గత 3, 4 రోజులుగా అధికారులతో చర్చిస్తున్నాము. నిర్ణయం ఇంకా పూర్తి కాలేదు. ఎన్.టి.సి వారిని కొనుగోలు చేయమంటే ఒక విధమైన ఇబ్బంది ఏర్పడుతున్నది, కోఆపరేటివ్ డిపార్టుమెంటును చేయుమంటే లోను ఇబ్బంది ఉంది, ప్రభుత్వం ఏమైనా సబ్సిడి చేయాలని అంటే ఒక విధమైన ఇబ్బంది ఉంది. ప్రభుత్వం ముందు ఇటువంటి ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ విషయం గురించి శనివారంనాడు చర్చించడం జరిగింది. అధికారులకు ఒక నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి తెలియజేయాలని చెప్పాము. తరువాత రోజు ఆదివారం వేరేపని మీద నేను నల్గొండ వెళ్లాను. సెక్రెటరీకి ఫోనుచేసి దానిని పూర్తి చేయాలని చెప్పాను. సభ నుంచి పోయిన వెంటనే ఈ నిర్ణయం గురించి కూర్చుంటాము.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:—ఈ విధంగా ఎన్ని రోజులు చేస్తారు. ఒక నిర్ణయం చేయమని అధికారులకు చెప్పామని మంత్రిగారు చెప్పారు. ప్రభుత్వానికి ఈ విషయంలో రిస్కు ఉంది. నేను కూడా ఒప్పుకుంటాను. ఇది ఆందోళన కలిగించే సమస్య. ఇందుతో ప్రభుత్వ ప్రిస్టేజు కూడ ఇమిడి ఉందని చెప్పాను. ఈ విషయాన్ని వాయిదా చేయడంవల్ల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పైరింగు జరిగి ఇదివరకు కొంతమంది చనిపోయారు. సెంట్రల్ గవర్నమెంటు 18 కోట్లతో కొని ఊరుకున్నారు. ఇప్పుడు వారు అపహాయస్థితిలో ఉంటే వీరు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. రేపు ఉదయం అయినా ఈ సభలో స్పష్టమైన ప్రకటన చేస్తారా? Though Postponement is not to our liking but atleast by tomorrow you can inform.

శ్రీ బి. హెచ్. భూపతి రావు:—రాష్ట్రప్రభుత్వమె 4, 5 కోట్లతో పుగాకు కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రిగారు ఇదివరకు హామీ ఇచ్చారు. కాని ఒక్క రూపాయి పెట్టి కూడ కొనలేదు. సెంట్రల్ ఎన్‌టిసి వారు కొంత కొన్నారనుకోండి అది వదిలిపెట్టండి. 4, 5 కోట్లు పెట్టి మన రాష్ట్రంలో కొంచే సరిపోతుంది, ఇంకా కాలయాపన చేయడం తగదు వెల్ఫేరు బడ్జెటులో తెలుగుదేశం పార్టీ సభ్యులు రైతులు రైతులు - ని చెప్పారు. ఇప్పుడేమి మాట్లాడరే?

(ఇంటర్రప్షన్సు)

శ్రీ టి. సీతారాం. - రైతులకు ఏమి చేయాలో మీ కన్నా మాకు బాగా తెలును

(ఇంటర్రప్షన్సు)

శ్రీ కె. జానా రెడ్డి:—అధ్యక్షా, ప్రభుత్వం ఏదోవిధంగా వారికి సహాయపడే నిర్ణయం తీసుకొంటుంది సహాయపడే విషయంలో అధికారులమీద ఆధారపడలేము. ఏవిధమైన పద్ధతి అనుసరించాలో ఆలోచించమని అధికారులకు ఆదేశించాము. ప్రభుత్వ నిర్ణయం వారిని చేయమని చెప్పడం కాదని మనవిచేస్తున్నాను. సభ్యులు రైతులు బాధపడుతున్న పరిస్థితిని, వారి ఆవేదనను సభకు వ్యక్తం చేసారు. అంతకన్నామిన్నగా, వారికి సహాయపడాలని మాకు కూడ ఉందని మనవిచేస్తున్నాను. ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యా వారికి చేయవలసిన నిర్ణయం గురించి కొంత ఆలస్యం జరుగుచున్నది. అతిత్వరలో సాధ్యమైనంత రీతిలో సహాయం చేయడానికి నిర్ణయం తీసుకుంటాము. అది రేపు చెప్పడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను.

## Calling Attention to Matters

re : Appointments of P.G. Students as Junior Lecturers through Director of Higher Education.

Sri P. Anand Gajapathi Raju:—Government in G. O. Ms.No.652 Education dated 26 6. 76 have brought the posts of Junior Lecturers in Government Junior/Degree Colleges within the purview of Andhra Pradesh Public Service Commission, Hyderabad with effect from 26. 6. 76. The Public Service Commission had conducted limited recruitments confined to S Cs/S.Ts and one General recruitment in the year 1980 and 81 and 82 respectively. Again Public Service Commissioner notified the vacancies on 23.4.83 for General recruitment for the second time. After obtaining application from qualified candidates the Public Service Commission are now conducting the written Test for the selection of candidates from 31-8-83.

2. Since the public Service Commission could not select and furnish the list of selected candidates for filling up the vacancies of junior lecturers that arose after 26-6-76. in Govt. junior/Degree Colleges, temporary appointments were made by the Director of Higher Education

drawing the candidates (Post Graduate Degree Holders) through Regional Employment Exchange, Ramkote in all the subjects up to 5-3-82 in order to meet the heavy pressure from the students to post junior Lecturers and to avoid the dislocation of instructional work, informing the candidates that the posts are under the purview of Public Service Commission and they will be replaced as and when the Public Service Commission furnish the list of selected candidates.

3. There has been a proposal with the Government to hold a special qualifying test for the junior Lecturers recruited by the Director of Higher Education calling for names from the Regional Employment Officer, Ramkote till 5-3-1982. The matter is under consideration. when once a decision is taken in this regard it is likely that most of the junior Lecturers recruited till that date through the Regional Employment Officer, Ramkote may get regularly absorbed as junior Lecturers in Junior Colleges.

4. In the above circumstances, it is not desirable and practicable to adopt the old system of appointment by drawing the candidates from the Regional Employment Officer, Ramkote instead of following the present system of recruitment of candidates to the posts of Junior Lecturers through the Andhra pradesh Public Service Commission.

11-30 a.m.

శ్రీ కె. మృత్యుంజయం (కరీంనగర్):— అధ్యక్షా, ఇక్కడ ప్రభుత్వ విధాన నిర్ణయం గురించి నటువంటి సమస్య. 1976 లోనే ఏదో ఒక జి ఓ. ప్రకారంగా మరి ఎ.పి.పి ఎస్.సి. ఈ జూనియర్ లెక్చరర్సు నియామకంగురించి నిర్ణయంగైకొన బడ్డది అని చెప్పడం జరిగింది. కాని 1987లో మాత్రం ఒక రిటెన్ టెస్టు పిలిచి సెలక్షన్ చేయడం జరిగింది. ఇంతవరకు వారిని ఎవరిని రిక్రూట్ చేయడం జరగలేదు. కాని 1976 నుంచి రిక్రూట్ మెంటు ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా జరిగినది అనేది మాకు తెలియని విషయం. ఇది మరొకసారి ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను. అయితే ఇంతకుముందు డి. హెచ్. ఇ. ద్వారా ఈ జూనియర్ లెక్చరర్సుని అప్పాయింటు చేసే పద్ధతి ఒకటి ఉంది. వారంతా ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో పేర్లు నమోదు చేసుకున్న తరువాత వాళ్ల ద్వారా పిలవడం అనేది ఒక పద్ధతి ఉన్నది. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని వారందరిని ఎ. పి. పి. ఎస్. సి. ద్వారా రిక్రూట్ చేయాలి అని అనుకున్నప్పుడు మరి వారంతా 7, 8 సంవత్సరాల నుంచి మాకు ఈవేళో రేపో ఉద్యోగం వస్తుంది అనుకున్నప్పుడు ఇప్పుడు వారందరికి సైతే లేకుండా పోతున్నది. తరువాత ఇంకొకటి కూడా దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. పది సంవత్సరాల క్రిందటి విద్యావిధానం వేరు. ఇప్పుడు వస్తున్నటువంటి విద్యా విధానం వేరు. వాళ్లని వీళ్లని ఒకే మూసలో పోసి వారందరిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎగ్జామినేషనుకి పంపిస్తే మరి ఇక్కడ ఏమి అవకతవకలు జరుగుతున్నాయి ఏమిటి అన్న విషయం మనం పత్రికల ద్వారా డాక్టర్ల గురించి ఎ. పి. పి. ఎస్. సి. ద్వారా జరగాలి అన్నప్పుడు వారంతా ఈ ప్రభుత్వ నిర్ణయాన్ని కాదని అక్కడ జరుగుతున్నటువంటి అవకతవకలు పత్రికా ముఖముగా ప్రజల దృష్టికి అప్పుడు

కూడా తీసుకురావడం జరిగింది. అక్కడ ఎంత అన్యాయం జరుగుతున్నది అన్న విషయాన్ని. మరి అది ప్రభుత్వ దృష్టికి కూడా వచ్చింది అటువంటప్పుడు మరి ఈ అవకతవకలు అన్నిటిని సమర్థించుకుంటూ మరి ఎ.పి.పి.ఎస్.సి. ద్వారానే వాళ్లని తీసుకోవాలి అని అనుకుని సీనియారిటీఉన్న కాండిడేట్స్ని కాదని వారందరిని నిర్లక్ష్య పరచినటువంటి సందర్భం ఏర్పడుతుంది అధ్యక్షా. మరి ఆ పరిష్కారంగా వారు హైకోర్టుకి పోయారు. ఎం. బి. బి. ఎస్. వారు. మరి గౌరవనీయమైన హైకోర్టు కూడా వారికి స్టే ఇచ్చింది. ఇది తప్పు పద్ధతి, వాళ్లని ఎంప్లాయిమెంటు ద్వారానే తీసుకోవాలి అని చెప్పి ఇప్పుడు ఇచ్చింది. మరి ఇలాంటి ప్రాబ్లెమ్స్ అన్ని వారికి రేపు ఎదురు అయ్యే అవకాశం ఉంది. ఎ. పి. పి. ఎస్. సి. ఏజి గవర్నమెంటుకి ఉన్న ఏజికి తేడా ఉంటుంది. ఇప్పుడు ఎ. పి. పి. ఎస్. సి. కి వ్రాసినట్లయితే వాళ్లకి ఏజ బార్ అయిపోయిందని వారు అసలు అప్లికేషన్స్ రిజెక్టు చేస్తున్నారు. మరి అటువంటప్పుడు 8 ఏళ్లనుంచి రిజిస్ట్రేషను చేసుకుని ఇప్పుడు ఎ. పి. పి. ఎస్.సి గవర్నమెంటు అక్కడ ఏజి బార్ అయిపోతే వారి గతి ఏమి కాను, మరి ఇవి అన్న దృష్టిలో పెట్టుకుని కనీసం నా సలహా ఒక్కటే. మిరు పోలసీ తీసుకున్నప్పుడు అప్పటినుంచి ఉన్నవారందరికి క్రొత్త గవర్నమెంటు ఒక పోలసీ మీద లేదా ఏ గవర్నమెంటు ఏ పోలసీ తీసుకున్న అప్పటినుంచి ఉన్నవారందరిని ఎ. పి. పి. ఎస్. సి. ద్వారా పిలవండి. కనీసం ఒక స్టేజి ఫిక్సు చేసి ఈ స్టేజి వరకు ఎంప్లాయిమెంటులో రిజిస్ట్రేషను చేసుకున్న వారందరిని ఈ ఎంప్లాయిమెంటు ద్వారానే తీసుకుంటాము అన్నది ఒకటి ఫిక్సు చేస్తే బాగుంటుంది. అది చేయకపోతే రేపు ఎం. బి. బి. ఎస్. కి ఏమి జరిగింది వైద్య విద్యార్థులు మరి హైకోర్టుకి పోతే ఏమి జరిగింది ఇవి అన్నీ కూడా దృష్టిలో పెట్టుకోవలసినటువంటి అవసరం ఉన్నది. దీనిని గురించి ముఖ్యమంత్రిగారికి, ఇది విధాన నిర్ణయం. ఎడ్యుకేషను మంత్రిగారే ఒక నిర్ణయం తీసుకోలేక పోవచ్చు. వారికి లైబ్రేరియన్స్ కూడా అట్లనే ఉన్నారు, ఇంకా వేరే సమస్యలు కూడా అట్లనే ఉన్నాయి. దీనిమీద ఒక అండర్ స్టాండింగు ఒక క్లియర్ డెసిషన్ ప్రభుత్వం తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి ఆనంద గజపతి రాజు:— స్పీకర్ సర్, 1980, 81, 82, లో రిక్రుట్ చేయడం జరిగింది. దాని తరువాత 9-8-1983 లో కూడా రిక్రుట్ చేయడం జరిగింది ఇప్పుడు కొందరు జూనియర్ లెక్చరర్స్ అక్కడ డ్యూటీ పెర్ ఫారమ్ చేస్తున్నారు. వారిని ఎబ్ జార్బు చేయడానికి గవర్నమెంటు డిసైడు చేస్తుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

re: Obtaining the valuable manuscripts including palm leaf scripts etc from the State Archives of Tamilnadu.

Sri P. Anand Gajapath raju:—The valuable pam leaf manuscripts are not available in the Tamilnadu archives, but they are available in the Saraswathi mahal Libray, tanjore.

2. The State Archives, Andhra Pradesh, Hyderabad had already microfilmed 697 palm leaf and paper manuscripts available in saraswathi mahal library, Tanjore and they were brought to the Andhra Pradesh State arehives, Hyderabad in 1969-70 and they were transferred to the Director, Oriental Manuscript Library and Research Institute' Hyderabad for their use and preservation.

3. TheDirector,Oriental Manuscrips library and research Institute is taking further action with regard to the acquiaition of remaining manuscripts if any available at Saraswathi Mahal Library, Tanjore.

4. According to the decision taken at the Inter-State Conference of Officers of Andhra Pradesh and Tamil Nadu held in 1961 at Madras and also according to the Memorandun of Tamil Nadu Government Dated 10-10-1953, all the records from 1920-53 exclusively relating to Andhra Districts now part of Andhra Pradesh and also typed copies of record of common interest were transfrred to the Andhra Pradesh State Archives.

5. The Chief Minister of Andhra Pradesh requested the Chief Minister of Tamil Nadu in this D.O. letter Dated 19-4-1983, to transfer the famous mackengie records, and material in archives museums under the control of Government of Tamil Nadu, Saraswathi Nilayam in Tanjore and various other collectons. No reply has been received from the Government of Tamil Nadu in this regard. The matter is under correspondence.

6. An Assistant Diretor, Office of the Commissoner of State archives is being deputed for the purpose to finalise the issue.

డా వై.ఎస్. రాజశేఖర రెడ్డి:— సెప్టెంబరు 1982 లో తమిళనాడు గవర్నమెంటు వాళ్లు వాళ్ల దగ్గర ఉన్న రికార్డ్సు మొత్తము జి.ఓ.లతోపాటు ఇవ్వడానికి ఫ్రీ ఆఫ్ కాస్టు ఒప్పుకున్న మాట వాస్తవమా? తరువాత ముఖ్య మంత్రిగారు తమిళనాడు ముఖ్యమంత్రిగారు ఇక్కడికి వచ్చినప్పుడు తెలుగుగంగ ప్రోజెక్టు ఎగ్రిమెంటు సైనింగు సందర్భంగా వాళ్ల దగ్గర ఉన్న 1857 నుంచి 1919 మొత్తం మాన్‌స్క్రిప్ట్సు మెకంజీ రికార్డ్సు అవి అన్నీ కలిపి ఇవ్వడానికి తమిళనాడు గవర్నమెంటు ఇన్ ప్రిన్సిపుల్‌గా ఒప్పుకున్నాక మన ప్రభుత్వం నుంచి కావలసిన విధంగా డబ్బు ఏ విధంగా డిసైడు చేసుకోవాలి డిస్ట్రిబ్యూట్ చేసుకోవాలి ఈ ట్రాన్స్‌ఫరుకి సంబంధించింది అనే ప్రపోజలు కాంక్రీటుగా పంపక పోవడం అనే విషయం వాస్తవమా?

Sri P. Ananda Gajapathi Raju :—Regarding 1982 request of the Government to get the manuscripts from the Tamilnadu Archives, that information is not available with us. But our hon'ble Chief Minister had addressed a D.O. letter to the Chief Minister of Tamilnadu on 19-4-83 to transfer the famous Mackengie records and other material in Archives. The matter is being pursued. An Assistant Director, Office of the Commissioner of State Archives is being deputed to finalise the matter.

డా వై. ఎస్. రాజశేఖర రెడ్డి:—గవర్నమెంట్ ఆఫ్ టామిల్‌నాడు నుంచి అసలు 1982 సెప్టెంబరులో లెటరు వచ్చిందా లేదా? మీదగ్గర ఉన్న జి.ఓ.లు అన్నీ ఇస్తామని, ఆ ఇన్‌ఫర్మేషన్ కూడా లేదా ప్రభుత్వం దగ్గర?

Sri P. Anand Gajapathi Raju:— The letter addressed in 1982 is not available in the records.

శ్రీ ఎం.ఓంకార్:—అధ్యక్షా, ఇది చాలా కాలం నుంచి నలుగుతున్నటువంటి సమస్య. మద్రాసు రాష్ట్రం విచ్ఛిత్తి అయి ప్రత్యేక ఆంధ్ర ప్రాంతం ఏర్పడ్డప్పుడు కొన్ని ఒప్పందాలు జరిగినాయి. అందులో ఒరిస్సాకు సంబంధించిన రికార్డులు కూడా అప్పుడు ఒరిస్సాలో కొంత భాగము మద్రాసులో ఉంది; వాళ్ల ప్రాంతానికి సంబంధించినంత వరకు సమస్త రికార్డులు పోయినాయి. ప్రధానంగా 1857 నుంచి 1919 వరకు ఆ మధ్య కాలపు చాల అమూల్యమైన రికార్డ్సు తాళపత్రి గ్రంథాలు అవి అన్నీ కూడా ఏ కారణం అని నేను ఉద్దేశాలు అంటకట్టడం లేదు గాని మొత్తం మీద మనకు రాకుండా చేస్తూ వస్తున్నారు. మన ప్రభుత్వం ఎట్లా ఉంది అంటే అసలు ఈ పాత పురావస్తుకి సంబంధించినటువంటి ఈ గ్రంథాల మీద సరి అయిన ఇంటరెస్టు ఎప్పుడు తీసుకోలేదు. ఆ డిపార్టుమెంటుకి పంపబడే అధికారులు ఎటువంటి వారిని పంపుతూ ఉంటారు అంటే ఏదో వారి పీడ వదలించుకుందాము అనుకున్నటువంటి వారిని పంపిస్తూ ఉంటారు. అందులో పోయిన వారు అధికారులు ఏమి చేస్తూ ఉంటారు అంటే ఏదో ఒకరిద్దరు మహానుభావులు తప్ప మిగిలిన వాళ్లు అంతా తొందరగా ఈ పీడనుంచి అవతలకి పోతే బాగుంటుందిరా అని వారు చేస్తూ ఉంటారు. చివరకి ఫలితం ఏమిటయ్యా అంటే మన రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఈ విలువైన పత్రాలు తెచ్చుకోవడంకోసం ఎవరూ సరి అయిన ప్రోత్సాహం ఇంత వరకు తీసుకోలేదు. ఇప్పుడు మనకు ఒక ఛాన్సు వచ్చింది. తెలుగు గంగను మనం ప్రారంభించాము. ఉభయ రాష్ట్ర ముఖ్య మంత్రుల మధ్య ప్రభుత్వాల మధ్యన నిత్య సంబంధాలు ప్రగాఢముగా బలపడుతున్నటువంటి సమయం. అందులో మన ముఖ్యమంత్రిగారు అడిగారు తెలుగు గంగ ఒప్పందం మీద సంతకం చేసే రోజున. అయినప్పుడు ఆ ముఖ్యమంత్రిగారు అంగీకరించారు ఇది మనకు శుభ సమయం. దీనికి ఏమైనా మామూలు పద్ధతులు వ్రాతలు కోతలు కాకుండా ఇటువంటి అంశాల మీద ఇంటరెస్టు ఉన్న అధికారిని

అయ్యా, నువ్వు ఏమి పని చేయకు, ఈ గుర్తులు ఉన్న పాత కాగితాలు అన్ని ఆ రికార్డు అంతా కూడా సేకరించేదానికి నువ్వు అక్కడనే ఉండి చేయమని అవసరమైన అధికారాలు, సదుపాయాలు, కావలసిన అసిస్టెంట్లను ఇచ్చి మీరు ఏమైనా పురమాయిస్తేనే పని అవుతుంది లేకపోతే ఇంకో పది సంవత్సరాల తరువాత వచ్చిన ఎం.ఎల్.ఏలు ఇదే ప్రశ్న వేయవలసి వస్తుంది.

Sri P. Anand Gajapathi Raju:—It is not correct to say that the State Government is not taking any interest in the matter. Way back 1961 there was an inter-State conference held in which the officers of Andhra Pradesh and Tamilnadu participated and in that conference all these matters should have been raised then and there, but it was not raised. Fortunately our Chief Minister addressed a letter to the Chief Minister of Tamilnadu and also raised the matter, Definitely action will be taken to see that these Archives material is received.

## PAPERS LAID ON THE TABLE

re: Amendment issued to A.P. Forest Produce Transit Rules, 1970 & A. P. Sandalwood and Red Sanders Wood Transit Rules, 1969.

Sri K- Jana Reddy:—Sir, I beg to lay on the Table a copy of amendment issued to Andhra Pradesh Forest Produce Transit Rules, 1970 and the Andhra Pradesh Sandal Wood and Red Sanders Wood Transit Rules, 1969 issued in G O.Ms. No. 170 Forests and Rural Development (For.III) Department, dated 13-4-1982 and published at pages 198-205 of Rules Supplement to part-II of Andhra Pradesh Gazette issue No 23 dated 29-7-1982, as required under sub-section (3) of section 68 of the Andhra Pradesh Forest Act, 1967.

Mr. Speaker:—Paper Laid.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:- ఈ నోటిఫికేషను ఎస్ చేసింది యెప్పుడో గెజిట్ పబ్లిష్ చేసింది యెప్పుడో యీహౌస్‌కు పెడుతున్నది యెప్పుడో చూడండి. దీనిని డిస్‌పెన్స్ చేయడం మంచిది. లేదా అందరి అభిప్రాయం తీసుకోవడం మంచిది. ఎప్పుడో ఒకప్పుడు దీనిని హౌస్‌కు పెట్టడం, 295 పేజీలు ప్రింట్ చేయడం, యీ సభ యొక్క కొంత టైము పోవడం. పేపరు కాస్ట్ ప్రింటింగ్ కాస్ట్ వృధా అవుతున్నది. కనుక దీనిని డిస్‌పెన్స్ అయినా చేయండి లేదా స్ట్రిక్ట్‌గా అది ఏజ్ సూన్ ఏజ్ యిట్ వజ్ పబ్లిష్డ్ యిన్ ది గెజిట్ యిమీడియెట్ యిన్ ది నెక్స్ట్ సెషన్‌లో పెట్టించే యేర్పాటు చేయండి, Let the Government take a decision. ఈ మంత్రిగారు యీ విధంగా సభకు ఆలస్యంగా పెట్టడానికి కారణాలేమైనా ఉన్నాయా? ఈ విధంగా ఆలస్యంగా పెట్టెదానికి ప్రత్యేక కారణాలు యేమైనా ఉంటే చెప్పి పోయినసారి దీనిని పెట్టలేకపోయినాము యీసారి పెడుతున్నామని చెప్పాలని యింతకు ముందు తమరు, పాత స్పీకరుగారు చెప్పి ఉన్నారు. అటువంటి

కారణం యేమైనా ఉందా? మంత్రిగారు చూసినారా? ఇదెప్పుడు పాస్ అయింది? ఇది వారి దృష్టికి యెప్పుడు వచ్చింది?

శ్రీ కె. జానారెడ్డి:— ఇది ఆలస్యం జరిగిన విషయం వాస్తవమే. ఇదెప్పుడో పెట్టవలసింది. 1982లో జూలై 29న గజిట్ పబ్లిక్ యేర్పాటు చేయడం జరిగింది. అయినప్పటికీ గతంలో సభ్యులు యిటువంటి ఆలస్యములు చెప్పిన పరిస్థితులు దృష్ట్యా మేము అధికారులకు గతంలో ఉన్నవి యేమైనా ఉంటే యీ సెషన్ అయ్యేవరకు తొందర తొందరగా పెట్టాలని అవి యిన్‌టైములో రావాలని ఆదేశాలు యివ్వడం. నోట్ సర్క్యులేట్ కూడా చేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ఇది ఒక మంత్రిగారే కాకుండా అందరూ కూడా యీ విధంగా చేస్తే బాగుంటుంది.

## PAPER PLACED ON THE TABLE

Sri N. T. Rama Rao:- Sir, I beg to place on the table a copy of the report on the decisions of the Bussiness Advisory Committee taken at its meeting held on 30th August, 1983, (See Appendix).

Mr. Speaker:- Paper placed.

## Adoption of the Report of the Committee of Privileges

Sri A. Bheema Reddy:- Sir, I beg to move:

"That the First Report of the Committee of Privileges of the Seventh Legislative Assembly presented to the House on 3rd September, 1983 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

(Pause)

Mr. Speaker:— The question is:

"That the First Report of the Committee of Privileges of the Seventh Legislative Assembly presented to the House on 3rd September, 1983 be taken into consideration."

The motion was adopted.

Sri A. Bheema Reddy:— Sir, I beg to move:

"That the House agrees with the recommendation contained in the report."

Mr. Speaker:— Motion moved:

(Pause)

Mr. Speaker:— The question is :

"That the House agrees with the recommendation contained in the report."

The motion is carried and the House agrees with the recommendation contained in the Report.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇప్పుడు వారు ప్రివిలేజ్ రిపోర్టును పెట్టడం. ఆమోదించడం జరిగింది, నా సూచన యేమిటంటే ఇప్పుడు హౌస్‌లో పెట్టినారు. మేము దీనిని చదివినట్లు, మా అభిప్రాయాలు తెలిపినట్లు, దీనికి మా ఆమోదం తెలిపినట్లు యివన్నీ అయిపోయినాయి. వాస్తవానికి చాలామంది యీ పేజీలు విప్పలేదు. చూడలేదు. అందువల్ల యికముందు దీనిని హౌస్‌లో పెట్టి టైము యిచ్చి ఒక రోజు డిస్కషన్‌కు, యింకొక రోజు ఆమోదానికి యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :— సరే.

Sri M. Venkaiah Naidu:—It is only a certified copy and it was laid before the House.

Mr. Speaker:—It is a formality.

## GOVERNMENT BILLS

The Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) Amendment Bill, 1983.

Sri P. Mahendranath:—Sir, I beg to move:

"That Ieave be granted to inroduce the Andhra Prapesh Irrigation Projects (Special Land Tax) Amendment Bill, 1983.

Mr. Speaker: Motion moved.

(Pause)

Mr. Speaker:—The question is :

"That Leave be granted to introduce the Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) Amendment Bill, 1983."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

The Indian Treasure-Trove (Andhra Pradesh Amendment) Bill, 1983

Sri P. Mahendranath:—Sir, I beg to move:

"That Leave be granted to introduce the Indian Treasure-Trove (Andhra Pradesh Amendment) Bill, 1983."

Mr. Speaker:— Motion moved.

Mr. Speaker:—The question is:

"That Leave be granted to introduce the Indian Treasure-Trove (Andhra Pradesh Amendment) Bill, 1983"

(Pause)

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Amendment) Bill, 1983.

Sri K. Jana Reddy:—Sir, I beg to move:

"That Leave be granted to introduce the Andhra Pradesh Agricultural Indebtedness (Reliet) (Amendment) Bill, 1983.

Mr. Speaker.—Motion moved.

(Pause)

Mr. Speaker: The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Agricultural Indebtedness (Relief) (Amendment) Bill, 1983."

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Public Property (Prevention of Destruction and Loss) Bill, 1983.

Sri Y. Ramakrishnudu:—Sir, I beg to move:

"That leave be granted to introduce Andhra Pradesh Public Property (Prevention of Destruction and Loss) Bill, 1983."

Mr Speaker:—Motion moved.

(Pause)

Mr Speaker:—The question is:

"That Leave be granted to introduce Andhra Pradesh Public property (Prevention of Destruction and Loss) Bill, 1983."

The motion was adopted and the Bill was introduced.

Police Administration

Jails Administration

Stationery and Printing Department

Fire Services

Treasury and Accounts Administration

Pensions

Loans to Govt. Servants to other Miscellaneous Loans

Administration of Justice

Sri N. T. Ramarao:—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 89, 17, 96,000 under Demand No. XIII-- Police Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 6,10,84,000 under Demand No. XIV -- Jails Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 11,46.99,000 under Demand No. XV -- Stationery and Printing Department."

"That the Government be granted a sum not exceeding Rs. 4, 38, 73,000 under Demand No. XVII -- Fire Services."

Mr Speaker:—Motion moved.

Sri N. Bhaskara Rao:—Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 9, 79, 34, 500 under Demand No. XII -- Treasury and Accounts Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 141, 20, 28, 000 under Demand No. XVIII -- Pensions."

"That the Government be granted a sum not exceeding Rs. 17, 48, 00, 000 under Demand No. LII -- Loans to Government Servants and other Miscellaneous Loans."

Mr Speaker:—Motions moved.

Sri Y. Ramakrishnudu:—Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 13, 24, 94, 500 under Demand No. III -- Administration of Justice."

Mr. Speaker:—Motions moved.

Sri M. Omkar:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 13,24,94,500 for Administration of Justice by Rs.100/—

ఏళ్ల తరబడి పేరుకొని ఉన్నా కేసులను పరిష్కరించుటకు అవసరమైన అదనపు కోర్టులను నియమించనందుకు నిరసనగా

Sri M.Yerriah Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 13,24,94,500 for Administration of Justice by Rs. 100/—

నూతన తాలూకాలకు మున్సిఫ్ మెజిస్ట్రేటు కోర్టులను ఏర్పాటు చేయనందులకు నిరసనగా

Sri N. Raghava Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 13,24,94,500 for Administration of Justice by Rs. 100/—

నకిరేకల్లు తాలూకా, నల్లగొండ జిల్లాలో కోర్టునేర్పాటు చేస్తామని, అవసరమయిన భవనం చూసి, ఇప్పటికి కోర్టు ప్రారంభించని విధానానికి నిరసనగా

Sri T.N. Sreenivas Reddy :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 13,24,94,500 for Administration of Justice by Rs. 100/—

For not reducing the court fee in civil cases and for not providing District Munsif Court for each taluka.

Mr Speaker:—Cut motions moved.

Sri M. Omkar:—Sir I beg to move:

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/—

విపరీతంగా పెరుగుచున్న అవినీతి, ఏ నేరం చేయని ప్రజలను హింసించడంలాంటి చర్యలను అరికట్టనందుకు నిరసనగా

Sri M. Yerriah Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs.100/—

పోలీసుస్టేషనువారీగా అన్నిపార్టీలతో కూడుకొన్న ఎడ్వయిజరీ కమిటీలకు వేస్తానని గత ప్రభుత్వము చేసిన వాగ్దానాన్ని నెరవేర్చనందుకు నిరసనగా.

To reduce the allotment fo Rs. 19,17,96,000 for Police Administration by Rs. 100/—

నేర పరిశోధనకు ఆధునాతన పద్ధతులను అవలంబించకుండా మధ్యయుగాలనాటి బడితెబాదుడు, రోజులు, వారాలకొలది పోలీసు లాకప్పులో ఉంచుతున్నదానికి నిరసనగా

Sri Md. Rajab Ali :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/—

చీటికి మాటికి ప్రజలపై జరుపుతున్న పోలీసు లాఠీచార్జీలకు, మరియు కాల్పులను అరికట్టలేని ప్రభుత్వ విధానాలకి నిరసనగా

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/—

టంగుటూరులో రైతులపై జరిపిన కాల్పులపై న్యాయవిచారణ బహిరంగముగా జరిపినపుడు, న్యాయనిర్ధారణ జే ఇన్‌క్వయిరీ పర్సన్ అయినపుడు విచారణ పూర్తి కాగానే బహిర్గతం చేయలేని ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/—

అన్నపురెడ్డిపల్లిలో గిరిజనులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మరణించారు, అయినప్పటికి టంగుటూరు కాల్పులపై న్యాయవిచారణకు ఆదేశించిన ప్రభుత్వం ఇచ్చుటనేగాక రాష్ట్రంలో అనేకచోట్ల జరిగిన కాల్పులపై కేవలం మెజిస్టీరియల్ విచారణ జరిపించే, పాతిక ధృక్పధానికి నిరసనగా

Sri P. Ramachandra Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/—

For failure of detecting the crimes specially dacoits in Twin Cities of Hyderabad and Secunderabad.

Sri K. Nagarjuna Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/—

రాష్ట్రంలోని పోలీసుశాఖను ఆధునీకరణ చేయుటలో అలసత్వం చూపుతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/—

రాష్ట్రంలో, ముఖ్యంగా జంటనగరాలలోను, విజయవాడ, విశాఖపట్నం నగరాలలో దోపిడి దొంగలను అరికట్టుటలో, ప్రజలకు రక్షణ కల్పించుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/—

రాష్ట్రంలో బలహీనవర్గం ప్రజలపై జరుగుచున్న దౌర్జన్యాలను అరికట్టుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/-

రాష్ట్రంలో హరిజన, గిరిజన, ఇతర బలహీన వర్గాల మహిళలకు రక్షణ కల్పించుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/-

అర్ధరాత్రయినా తెలుగింటి ఆడపడుచు ఒంటరిగా యింటికి వెళ్ళడానికి తగిన రక్షణ ఏర్పాటు చేస్తామని అధికారపార్టీ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసినా పట్టపగలే మహిళలపై అత్యాచారాలు దినదినాభివృద్ధి చెందుచున్నా రక్షణ కల్పించలేనందులకు నిరసనగా

Sri N. Indrasena Reddy:— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 89,17,96,000 for Police Administration by Rs. 100/-

హైద్రాబాదు సిటిలోని మలక్‌పేటలో కాలాడేరా వద్ద వ్యభిచార గృహాలను నిలిపివేయనందుకు నిరసనగా

Mr. Speaker :—Cut motions moved.

Sri P. Ramachandra Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,10,84,000 for Jails Administration by Rs. 100/-

For not bringing the uniform Jail laws for Andhra and Telangana Region by adopting Common Jail Mannual.

Sri K. Nagarjuna Reddy:—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 6,10,34,000 for Jails Administration by Rs. 100/-

రాష్ట్రంలోని జైళ్లను ఆధునీకరణ చేసి, సదుపాయాలు పెంచుటకు యత్నించనందుకు నిరసనగా

Mr. Speaker:—Cut motions moved.

Sri K. Nagarjuna Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11,46,99,000 for Stationery and Printing Department by Rs. 100/-

విద్యార్థుల పాఠ్యపుస్తకముల అచ్చుపనిని నిలుపుదలచేసి ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెకు వ్యతిరేకంగా బుక్‌లెట్స్, లీఫ్‌లెట్సు వగైరాను టెక్స్టుబుక్ ప్రెస్‌లో ప్రింటుచేయించిన మూలంగా విద్యార్థులకు సకాలంలో పుస్తకములు అందనందుకు నిరసనగా

Sri N. Indrasena Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11,46,99,000 for Stationery and Printing Department by Rs. 100/-

ప్రాథమిక ఉన్నత పాఠశాల పుస్తకాలను సరియైన సమయములో సరఫరా చేయనందుకు నిరసనగా

Sri M. Omkar:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,38,73,000 for Fire Services by Rs. 100/-

ప్రతితాలూకా కేంద్రంలో కనీసం ఒక ఫైర్ స్టేషను నెలకొల్పనందుకు నిరసనగా

Sri K. Venkateshwara Rao and Sri K. Nagarjuna Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,38,73,000 for Fire Services by Rs. 100/-

ప్రతితాలూకా కేంద్రంలోనూ ఒక అగ్నిమాపక దళాన్ని ఏర్పాటు చేసే పథకం ఉన్నా అమలు పరచనందుకు నిరసనగా

Sri N. Indrasena Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,38,73,000 for Fire Services by Rs. 100/-

మలక్‌పేట ఏరియాలో ఒక ఫైర్ స్టేషన్ లేకపోవడానికి నిరసనగా

Mr. Speaker:—Cut motions moved.

Sri M. Omkar:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,79,34,500 for Treasury and Accounts Administration by Rs. 100/

నూతనంగా ఏర్పడిన తాలూకా కేంద్రాలన్నింటిలో సబ్ ట్రెజరీలు ఏర్పాటు చేయనిదానికి నిరసనగా

Mr. Speakre :—Cut motions moved.

DEMAND NO. XVIII - PENSIONS Rs. 141,20,28,000

Sri M. Omkar:— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 141,20,28,000 for Pensions by Rs. 100/-

వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యాన్ని అరికట్టనందుకు, మరియు అదనపు నిధులు కేటాయించనందుకు నిరసనగా

Sri K Nagarjuna Reddy:—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 141,20,28,000 for Pensions by Rs. 100/-

యువకులకు ఉద్యోగములు కల్పించేందుకై పదవీవిరమణ వయస్సును తగ్గింపు నిర్ణయం ఫలితంగా పదవీవిరమణ చేసిన 80,000 ఉద్యోగులకు పింఛను వగైరా క్రింద 140 కోట్లు యిచ్చేబదులు ఆ డబ్బుతో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు పూనుకొననందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 141,20,28,000 for Pensions by Rs. 100/-

పింఛనుదారులకు సకాలములో వారికి రావలసిన పింఛను వగైరా యివ్వడంలో ఆలస్యం జరుగుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 141,20,28,000 for Pensions by Rs. 100/-

పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావలసిన బకాయిలు చెల్లించుటలో తీరని ఆశాభంగం కలిగిస్తున్నందుకు నిరసనగా

Mr Speaker:—Cut motions moved.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఈ ఎనిమిది డిమాండ్లు ఈరోజు చర్చించ బడుతున్నాయి. మొదటిసారిగా ఒక విషయం చెప్పవలసి వుంది. తెలుగు దేశము అధికారంలోకి వచ్చిన తరువాత వారు నేర్చుకోవలసింది చాలా వుంది. ప్రతిపక్షములో వున్నవారి అనుభవము వారికి లేదు. పరిపాలన అనుభవము వారికి అంతగా లేదు. నేర్చుకుంటే భవిష్యత్తులో వుపయోగకరంగా వుంటుంది. కేవలము కాంగ్రెసు వారు లోగడ చేసిన తప్పులమీదనే ఆధారపడి బ్రతుకుదా మనుకుంటే సాధ్యము కాదు. ఆ తప్పులను వారుచేయకుండా వుండాలి. పోలీసు డిమాండుపై మొదటిగా ఒక హెచ్చరిక చేయవలసి వుంది. పోలీసు డిపార్టుమెంటు ఇంతవరకు అనేక విధాలుగా చెడిపోయి, అప్రతిష్ఠపాలయింది. 11-50 a. m.

దీన్ని ఏదోవిధంగా దారిలోకి తీసుకొని రావలెనని అప్పుడున్న పోలీసు ఆఫీసరు, ఆనందరాం గారు చాలా కృషి చేస్తూ వచ్చారు. అలాంటి ఆఫీసరును ఈ ప్రభుత్వము తనదగ్గర పనిచేయకుండా సెలవుమీద పోయే పరిస్థితిని కల్పించడం చాలా విచారకరమైన విషయం. ఆ విధమైన ఉత్తమ సేవకుణ్ణి రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడకుండా చేసింది ఈ ప్రభుత్వము. తిరిగి వారు వచ్చేవిధంగా, పరిస్థితులు కల్పించాలని కోరుతున్నాను. పోలీసు డిపార్టుమెంటులో వున్న డెడికేటెడ్ ఆఫీసర్లను ప్రోత్సహించాలి. అవినీతికి పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగ యంత్రాంగములో వారి పాత్ర ఏమి? పోలీసులు జైళ్లు, కోర్టులు రాజ్యాంగములో చాలాకీలకమైన పాత్రవహిస్తున్నాయి. ఒక ప్రభుత్వం యొక్క పాలసీల జయాపజయాలు దీనిమీదనే ఆధారపడి వుంటుంది. పోలీసు అనేది లా ఎన్ఫోర్స్మెంట్ యొక్క ఏజెన్సీ. ఏ వర్గము కోసము ఈ ప్రభుత్వము పనిచేస్తున్నదో, ఈ రాజ్యాంగ యంత్రాంగాన్ని, ముఖ్యంగా పోలీసులు, జైళ్లను ఆ వర్గాల ప్రయోజనం కోసం వుపయోగిస్తారని అనుకొంటున్నాము. ఆ రకంగా చూచినప్పుడు ఒకటే ఒక ప్రశ్న వస్తుంది. దోపిడి వర్గాలకు అనుకూలంగా వుపయోగిస్తారా? లేక ధనిక వర్గాలకు అనుకూలంగా వుపయోగిస్తారా? ప్రజాస్వామ్య పరిరక్షణ కోసము ఉపయోగిస్తారా? లేక నియంతృత్వ విధానాలకు ఉపయోగిస్తారా? అన్నవి కీలకమైన ప్రశ్నలు. శాంతి భద్రతల రక్షణ అనేది ప్రభుత్వము అనుసరించే విధానాలనుబట్టి వుంటుంది. దానియొక్క ఆర్థిక రాజకీయ విధానాలనుబట్టి వుంటుంది. అందుకు భిన్నంగా వుండడానికి అవకాశమే లేదు.

శ్రీ ఎ. నరేంద్ర:—దీనికి సంబంధించిన ముఖ్యమంత్రి గారు సభలో లేరు. మరి ఎవరు నోటు చేసుకొంటున్నారో తెలియకుండా వుంది.

శ్రీ వై. రామకృష్ణుడు: —నేను వున్నాను. నోటు చేసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:—వారు నోటు చేసుకోవడం, వారు వెళ్లి వారికి చెప్పడం సరేసరి. విన్నదే వారి బుర్రకు 100కి 99 వంతులు ఎక్కువు. వారు వెళ్ళి నేరుగా చెప్పితే వెయ్యో వంతులో ఒక వంతు కూడా ఎక్కదు. కాబట్టి పర్వాలేదు. అంతా పరమానంద శిష్యులే అంటే.... ఇప్పుడు పోలీసు విషయం చూస్తే, ఈనాడు భూస్వాములకు, పెట్టుబడిదార్లకు, బ్లాక్ మార్కెటీర్లకు, లంచగొండులకు, దోపిడిదార్లకు అండగా వుంది. ప్రజలకు ముఖ్యంగా కష్టజీవులకు బద్ధ వ్యతిరేకం. హరిజన, గిరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి, మైనారిటీ వర్గాలకు, ప్రజాస్వామ్యవాదులకు, కాస్త నీతినిజాయితీగా వ్యవహరించేవారికి అందరికి వ్యతిరేకము ఈ పోలీసు డిపార్టుమెంటు. ఇది అవినీతికి నిలయంగా వుంది. వ్యతిరేక శక్తులకు ఆశ్రయం. సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రము. దొంగలకు జూదరులకు నేస్తము. ఇది మన పోలీసు యొక్క పరిస్థితి, అంతేకాదు, మన నేషనల్ లెవెల్‌లో పోలీసు కమిషన్ వారు కొన్ని విషయాలు చాలా స్పష్టంగా చెప్పారు. ఎందుకు ఈనేరాలు పెరుగు

పెరుగుతున్నాయి? వారి రెండవ రిపోర్టులో 21వ పేజీలో ఇలా చెప్పారు. అందులో 1978 ఆగష్టు 5వ తేదీన హిందూ పత్రికలో వచ్చిన ఒక వార్తను వారు అంగీకరిస్తూ వారు చెప్పింది ఏమిటంటే The Panchayati elections like other elections in the recent past have demonstrated once again that there can be no sanctity in Bihar as long as politicians continue with all castes and gangsterism that is a significant point and this was the frank confession in the Assembly, the other day by Minister for Agriculture Mr. Kapil Dev Singh. He patronised and would continue to patronise gangsterism and criminals to fight and win the elections as long as long the existing system of fighting is not changed. Speaking in the Assembly, Mr. Singh declared ' It is well known that each one of us irrespective of all party affiliation, who is serious about fighting elections, patronise antisocial elements and enlist their support. It is another matter that we do not admit this. అని ఇది కోట్ చేసి తరువాత వారు ఏమి చెప్పారంటే, "The involvement of such people in political activities brings in its way antisocial elements who exploit their proximity to politicians to gain protection from possible police action under the law. The relationship between unscrupulous elements and politicians will particularly affect the enforcement of social and economic enactment such as those against prostitution, gambling, smuggling, black-marketing, hoarding, adulteration, prohibition etc. Whenever they involve politically influenced persons, the arrests and prosecution in a Court will attract political attention This also results in some kind of plea being established between elected representatives and the station house officers, in the day to day affairs of police stations, in which the local dadas frequently get involved. The link facilitate the practice of corruption and other malpractices of the police and politicians acting in pollution with each other. ఒక మాటలో చెప్పాలంటే మన అధికారంలో వున్న ప్రబుద్ధులు తమయొక్క అధికారం కోసము, స్వప్రయోజనం కోసము, సంఘ వ్యతిరేక శక్తులుచేసే దురాగతమైన పనుల మూలంగానే ఈ నాడు ఈదుస్థితి ఏర్పడిందనేది మరచిపోకూడదు. మన రాష్ట్రములో నేరాలు పెరిగిపోతున్నాయి. మీరిచ్చిన రిపోర్టులో నేరాలు తగ్గుతున్నాయని అంటున్నారు. అది వాస్తవము కాదు. వాస్తవంగా నేరాలు పెరుగుతున్నాయి నేరాలను తక్కువచేసి చూపడం కూడా ఒక ఫ్యాషన్ అయిపోయింది. దీన్ని గురించి కూడా నేషనల్ పోలీసు కమీషనర్ వారు తమ నాలుగవరిపోర్టులో ఈ విధంగా అన్నారు. (పేజ 1) Among al such factors, the most important one in our view is—aacounts for substantial volume of crime is going on un-registered. The anxiety of the political executive in the State Government is to keep the record of crime figures low, so as to claim before the State Legislature, Public and the Press that crime is well controlled and even is going down as a result of efficient police administration under their charge. The Chief of police and other

senior police officers also finding it easy and convenient to the line of the Government in developing such a statistical approach for assessing such a crime situation and evaluting the police performance. As a consequence, the attitude permits the entire hierarchy down the line and is reflected at the police station in their reluctance and their refusal to register the case, as and when the crimes are brought to the notice. ఈ విధంగా మనకు స్పష్టంగా కనబడుతున్నది. కావలెనని ఉద్దేశపూర్వకంగా నేరాలను రిజిస్టరు చేయడం లేదు. నేరాల సంఖ్యను స్పష్టంగా తెలియజేయడం లేదు. ఇక్కడ మన రాష్ట్రము ప్రత్యేకం కాదు. మినహాయింపు కాదు వారిచ్చిన లెక్కలు సరికావు. వాటికి రెట్టింపుకు పైగా వుంటాయి. ఇదే నేషనల్ పోలీసు కమీషనర్ వారు బీహారు, ఢిల్లీ ఉత్తర ప్రదేశ్‌లో ఏవిధంగా నేరాలున్నాయో వివరాలు చెప్పారు. నాకున్న టైంలో వాటినన్నింటిని చెప్పడానికి వీలు లేదు. వారు లెక్కలు ఎంతో తక్కువగా చెప్పినా, బాగా కళ్లకు కొట్టవచ్చినట్లు ఒక విషయం వుంది, అది ఏమిటంటే ఈ నేరాలు పెరుగుతూ వుండడానికి పోలీసు యంత్రాంగం దుర్వినియోగం అవడానికి కారణం ఏమిటంటే.
12-00 noon గవర్నమెంటు ఎంత తక్కువ వేసి లెక్కలు చెబుతున్నా కళ్లకు కట్టిన అంశం ఏమిటంటే యీ నేరాలు పెరుగుతూ ఉండడానికి పోలీసు యంత్రాంగం కారణం. ఇలా నేరాలు పెరుగుతున్నపుడు పోలీసుడిపార్టుమెంటు దీనికి కారణం అని ఆ డిపార్టుమెంటు దుర్వినియోగం అవుతూ ఉండడానికి కారణం ఏమిటో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఒపీనియన్, న్యూ ఢిల్లీ వారితో ఇమేజ్ ఆఫ్ ది పోలీసు ఇన్ ఇండియా అనే అంశంపైన ప్రజాభిప్రాయం సేకరించమని అన్నారు. 1978 సెప్టెంబరు, డిసెంబరు నెలలో వారు ఉత్తర ప్రదేశ్, బీహార్, తమిళనాడులలో ఒక్కొక్క రాష్ట్రంలో 4 జిల్లాల చొప్పున తీసుకొని జిల్లాలో 1000 మందిని తీసుకొని 4 జిల్లాలలో 4000 మందిని కలుసుకొని సమాచారం సేకరించి చెప్పింది ఏమిటంటే పోలీసులు ఎందుకు అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారంటే కారణం రాజకీయ వత్తిడులు, ధనాఢ్యుల ప్రాబల్యం అన్నారు. మరొక 100 కు 30 మంది ఏమి చెప్పారంటే డబ్బు, నీతి బాహ్యం, లంచగొండితనం వీటి వల్లయీ అధికార దుర్వినియోగం జరుగుతుందన్నారు. మరొక 30 మంది 100 కు రకరకాలు చెప్పారు. ఆ కారణాలు ఏమిటంటే గ్రామాలలో ఉన్నవారియొక్క, రాజకీయవత్తిడి ప్రధాన కారణం అన్నారు. కొందరు భూస్వాములు, లంచగొండితనం ప్రాధాన్యం అన్నారు. ఈనాడు పూర్తిగా పోలీసు పాలక వర్గము యొక్క, అవినీతిపరుల ప్రాబల్యం వల్ల జరుగుతున్నది అనేది స్పష్టం అవుతున్నది. ఇది గమనంలో ఉంచుకొన్నపుడు యీనాడు పత్రికలలో రోజూ చూస్తున్నాము. అవన్నీ ప్రభుత్వంవారు యిచ్చిన రిపోర్టులో లేకపోవచ్చును. ఎక్కడ చూసినా హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయి. అవన్నీ కూడా చాలా ఘోరంగా ఉన్నాయి. బాలిక మీద అమానుష చర్య. గృహిణి మానభంగం యిలా ఉన్నాయి. నా నియోజకవర్గంలో ద్వారకాపేట గ్రామంలో ఒక స్త్రీని సామూహికంగా మానభంగం చేసి

చంపి ఇంటిలో పడవేసారు. ఇంకొకటి ఉస్మానియా ఆసుపత్రిలో ఒక బాలిక మానభంగం. ఇంకొకటి వివాహం అయిన స్త్రీ మానభంగం, 5 ఏళ్ల పిల్లని 20 ఏళ్ల పిల్లవాడు మానభంగం. ఇవన్నీ కూడా చేసినవారికి రాజకీయ పునాది లేకుండా యీ పనులు చేస్తున్నారని అనుకోవడానికి వీలులేదు. ఇదివరకు కాంగ్రెసు పార్టీతో ఉన్నవారు యీనాడు తెలుగుదేశం పార్టీలో చేరి ఉన్నారు. ఇదివరకు కాంగ్రెసు పార్టీ వారి హయాములో జరిగినవే యీ రోజు తెలుగుదేశం పార్టీ హయాంలో జరుగుతున్నాయి. ఇంకా జరగబోతున్నవి కూడా. వరంగల్ జిల్లాలో గూడూరు తాలూకాలో కొల్లెపల్లి గ్రామంలో జనతాపార్టీ కార్యకర్త కొమాల్ రెడ్డిని మొన్న నెల రోజుల క్రిందట హత్య చేసారు. ఈ హత్య జరగబోతున్నదని జనతాపార్టీ వారు, నేను కూడా పోలీసులకు చెప్పడం జరిగింది. ఎవరూ పట్టించుకోలేదు. అట్లాగే నల్గొండ జిల్లా తుంగతుర్తి తాలూకాలో తంగిర్యాం గ్రామంలో యీ మధ్యనే ఒక సి.పి.ఎం. హరిజన కార్యకర్తని దారుణంగా చంపివేసారు. ఇది జరగబోతున్నదని పోలీసు వారికి తెలపడం జరిగింది. ఇట్లాగే మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ తాలూకా మల్లెందొడ్డిలో యీ మధ్య జరిగిన సంఘటన అసెంబ్లీలో కూడా చర్చకు వచ్చింది. అక్కడ ఆగస్టు 20 వ తేదీనాడు 7 గురిని దారుణంగా హత్య చేసారు. అందులో 5 గురిని సజీవ దహనం చేసారు. మిగిలిన ఇద్దరు ఆ తరువాత దెబ్బలకు చచ్చిపోయారు. ఇవన్నీ కూడా రాజకీయ హత్యలని మర్చిపోకండి. ఏదో కక్షలతో జరిగాయని వాటికి రంగు పులిమి తప్పును తప్పించుకోవడానికి పయత్నించకండి. కర్నూల్ జిల్లా ధోన్ తాలూకాలో ఆర్. టి. సి. బస్సులో పోలీసు రక్షణతో వస్తున్న వారిని పట్టుకొని పోలీసులు ఉండగా గూండాలు దాడిచేసి అనేకమందిని హత్యచేసారు. ఇవన్నీ రాజకీయాలు భాగమే తప్ప దానికి వేరే కారణం లేదు. ఈ నేరాలు జరుగుతున్నప్పుడు అవి పోలీసుల యొక్క ప్రత్యక్ష, పరోక్ష సహాయంతో జరిగినవే తప్ప వేరే విధంగా జరిగినవి కావు. అదే విధంగా పదిరికుప్పం సంఘటన తీసుకుంటే ప్రభుత్వం నివేదిక సభ ముందు దాని నివేదిక పెట్టండి అంటే ప్రభుత్వం వహించిన మొండి వైఖరి వల్ల ప్రతిపక్షాలవారు వాకౌట్ చేసారు. ఆ పదిరికుప్పం సఘటన మీ తెలుగుదేశం పార్టీకి తీసుకువచ్చిన మాయనిమచ్చ. అందువల్ల ఆ నివేదిక సారాంశం బయటపెట్టడానికి నిష్కల్మష హృదయంతో ముందుకు రావాలి. ఇక పోతే స్వయంగా పోలీసులే చేస్తున్న నేరాల సంగతి ఏమిటి? ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీసు కాల్పులు ఎన్ని? నా సమాచారం ప్రకారం 28 కి పైగా కాల్పులు జరిగాయి. అందులో 40 మంది చచ్చిపోయారు. అంటే తెలుగుదేశం వచ్చిన తరువాత 9 నెలలో 28 పైగా పోలీసు కాల్పులు, 40 మంది మరణాలు, 70 మందికి గాయాలు తగిలాయి. టంగుటూరు కాల్పులలో చనిపోయినవారు అత్యధికభాగం పొగాకు ఉత్పత్తిదారులు రైతులు అయితే భద్రాచలంలో చేపలు పట్టుతున్న కోయ ప్రజలు చనిపోయారు. ఈ సంఘటనల వల్ల పోలీసు డిపార్టుమెంటు రాష్ట్రంలో ఎటువైపు పోతున్నదో అర్థం అవుతుంది. అంతకంటే ముఖ్యమైనది ఏమిటంటే పోలీసు స్టేషన్‌లో లాకప్‌లో ఉండగా హత్యలు. ఋచ్చన్నపేట పోలీసు స్టేషన్‌లో లుంగీతో ఉరి పోసుకున్నాడట? అయ్యా పత్రికలు

ఉరిపోసుకోవడానికి పోలీసు స్టేషన్లేలే ఉన్నాయా? పోనీ యీ ప్రభుత్వం ఒక ప్రకటన పత్రికలద్వారా సోదరులారా భారతదేశంలో ఎక్కడయినా విసుగు పుట్టి ఉరి తీసుకోదలచుకుంటే ఆంధ్రప్రదేశ్ పోలీసు స్టేషన్లు సురక్షితంగా ఉన్నాయి అని ప్రకటన చేస్తే భారతదేశంలోని ప్రజలు చాలా హర్షిస్తారు. పోలీసు స్టేషన్‌లో ఉరిపోసుకున్నారని యిక్కడ ప్రకటనలు చేయడం తాడిచెట్టు ఎందుకు ఎక్కావయ్యా అంటే దూడగడ్డికోసమన్నట్లు ఉంది ఒక్కమాటలో చెప్పాలంటే యీనాడు ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద హంతకుడు ఎవరంటే యీ పోలీసు డిపార్టుమెంటే. ప్రజలమీద దౌర్జన్యం జరిపింది ఎవరంటే నెం. 1 గా పోలీసు డిపార్టుమెంటును చెప్పుకోవాలి. ఈ పోలీసు డిపార్టుమెంటు దొంగలకు రక్షణ యిస్తున్నది. దీనికి సి.ఐ.డి. శాఖలో ఒక ఇంటెలిజెన్స్ వింగు ఉంది. ఎవ్వడు వాని చంపాలి అనేది, వారివగ్గర ఉంటుంది. అమెరికన్ సి.ఐ.ఎ. ఇంటెలిజెన్స్ ప్రపంచ వ్యాప్తంగా ఏ విధంగా హత్యలు జరపడానికి మొదలుపెట్టారో అదే విధంగా అది చేస్తున్నది, అవసరం వచ్చినపుడు హిందూ ముస్లిమ్ కొట్లాటలు, అవసరం వచ్చినపుడు జనాన్ని రెచ్చకొట్టి అల్లర్లు లేవడం ఆ వింగ్ సృష్టిస్తున్నదే. అట్లాగే అవసరం వచ్చినపుడు రాజకీయ హత్యలు చేయించడం కూడా ఆ వింగ్ పనే. ఇవన్నీ శ్రద్ధగా యీ ప్రభుత్వం ఆలోచించక పోతే యికముందు ఏమి జరుగుతుందో యీ ప్రభుత్వానికే తెలుస్తుంది మాకు అందిన సమాచారం ప్రకారం పోలీసు లాకప్‌లో జరిగిన హత్యలు 10 చిత్రహింసల కేసులు ఎన్నో ఉన్నాయి. ఎవరికైన కష్టం వస్తే కనీసం పోలీసువారు ఉంటారు అని పోలీసు స్టేషనుకు పోయేవారు యిపుడు ఉన్నారా? పోలీసు స్టేషనుకు వెడితే వెళ్లిన వారిని విపరీతంగా చిత్రహింసల పాలు చేస్తున్నారు. ఎక్కడైన దొంగతనం జరిగినపుడు నా సొమ్ముపోయింది అని ఎవరూ చెప్పరు. దానికి కారణం ఏమిటంటే పోయిన సొమ్ము పోగా పోలీసులకు ఎదురుబెట్టాలి. పోలీసు స్టేషనుకు పోయినా, కోర్టుకు పోయినా తీర్పు అయిన తర్వాత కూడా ఆ దొంగిలింపబడిన సొమ్ము కాని వస్తువు కాని వస్తుందనే నమ్మకం లేదు. పోలీసు స్టేషనుకు వెడితే సాక్షాలకోసము వెళ్లినవానిని అనేక రకాల తిప్పలు పెడతారు. అనేక హత్య కేసులలో చంపిన వాడు సుఖంగా ఉంటాడు చంపబడ్డవాని కుటుంబం మాత్రం 16

12-10p.m. ఏళ్ల జైలు శిక్ష అనుభవించిన దానితో సమానమైన నరకయాతన అనుభవిస్తుంది. ఈ పోలీసు వ్యవస్థ ఈ రకంగా ఉంటే, అక్కడక్కడా రోడ్ల మీద "పోలీసులు మీ సేవకులు" అని వ్రాసి పెడుతున్నారు. ప్రజలు దానిని చూసి నవ్వుతున్నారు. పోలీసులు రక్షకులు కాదు, బాకులు, భక్షకులు; అందుకే ఈ స్థితిని గూర్చి ఇంత తీవ్రంగా చెబుతున్నారు. వాస్తవాన్ని కనుక చూడకపోతే లాభం లేదు. ఒక సంఘటనను గూర్చి చెబుతాను. మొన్న నాలుగు రోజుల నాడు కరీంనగర్ కలెక్టరు ఆఫీసులో ప్రభుత్వ గుమాస్తాలు రాత్రి పనిచేసుకుంటూ, టీ త్రాగడానికి బయటకు వెళ్లారు. అప్పుడు పెట్రోలింగ్ చేసే మన పోలీసులు, బాగా త్రాగి ఉన్న స్థితిలో, వారిని విపరీతంగా కొట్టారు. కలెక్టరు ఆఫీసులో ఉద్యోగులమని చెప్పినా వినిపించుకోలేదు. అందుకు వ్యతిరేకంగా కరీంనగర్‌లో బంద్ జరిగింది. ఎఖిటండి ఇదీ మరొక సంఘటన. శ్రీ కె. విఠల్ అనే వ్యక్తి సిటీ ఆర్మడ్ పోలీస్.

అతని నెం. 5:8. అతడి తమ్ముడిని పోలీసులు ఒప్పిచబుత్రాని పోలీసు స్టేషను పట్టుక వెళ్లారు. "ఎందుకు తీసుకు వెళ్లారు, మా వాడు ఏం తప్పు చేయలేదు" అని అన్నందుకు గాను, విఠల్‌ను ఎముకలు విరిగేట్లుగా కొట్టి, యమయాతనలు పెట్టారు. పోలీసు వారికే ఈ అవస్థ తప్పలేదు. "తలకాయ తమ్ముడు, కాలు బావమరిది" అన్నట్లుగా ఉంది ఈ పోలీసు డిపార్టుమెంటు వ్యవస్థ. రాజకీయంగా వాళ్ళు కావాలనుకున్న వారిని ఎంత హింసిస్తారంటే, రకరకాల బూటకపు కేసులు పెడతారు. ఒక దానినిగూర్చి చెబుతాను. ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా వినాలి. మహమ్మదాపురం గ్రామానికి చెందిన 60 మందిని సెక్యూరిటీ కేసుక్రింద పెట్టారు. వారి నేరమేమిటి? "On 9-8-1982 while proceeding to their Maize Crop on the way R.50 and R. 52 way- laid D.B carts and threatened with dire consequences." వారు పోతుంటే, వీరు ఆపి బెదిరించారట. అది ఒక నేరం. "On 2-10-1982 one Sri K. Janardhan gave a petition stating that the Re.1 and others threatened his farm servant and made him to stop to attend to his agricultural work." ఏ న్యాయ శాస్త్రంలో అయినా ఈ రెండూ సెక్యూరిటీ కేసుకు కారణాలా? రాజకీయంగా కక్ష సాధించాలి కనుక ఇవి పెట్టారు. ఏడాది అయింది. తిరగలేక ఎంతో బాధపడుతున్నారు. ఇట్లా ఉంది వ్యవస్థ. ఎన్ని నేరాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి? పోలీసులు ఎన్ని లాకప్‌లు చేశారు? ఫైరింగ్ ఎన్ని సార్లు జరిగింది. ఎక్కడ ఏమి విచారణ చేశారు? టంగుటూరులో న్యాయవిచారణ అన్నారు. ఆ రిపోర్టు ఇంత వరకూ ఎందుకు పెట్టలేదు? న్యాయ విచారణ సందర్భంలో, పొగాకు రైతుల స్థితి చాలా బాధాకరంగా ఉంది, ఆర్. డి. వో. ని అడిగితే కలెక్టరుకు అర్జీ ఇవ్వాలన్నారు. కలెక్టరుకు అర్జీ పెడితే, ఆర్. డి. వో.ను పోలీసు స్టేషనులో బాధించి, అతడు వ్రాసిన దానిని తిరిగి మార్పించడానికి ప్రయత్నించారు. ఆర్. డి. వో. మొదట వ్రాసిందేమంటే "నేను కాల్పులకు ఆజ్ఞ ఇవ్వలేదు" అని. ఆ తరువాత అతడితో "నేను కాల్పులకు ఆజ్ఞ ఇవ్వలేదు కాని కాల్పులు జరపడం ఆ ఉద్రిక్త పరిస్థితులలో సమంజసమే" అని వ్రాయించారు. ఆర్. డి. వో కు ఆ గతి పడితే ఏం చేయాలి? పోలీసు వ్యవస్థ ఈ రకంగా ఉంది. టంగుటూరులో పోలీసుల కాల్పులు జరిగాయి. కర్ఫ్యూ పెట్టారు. కర్ఫ్యూ విధించే అధికారం పోలీసు అధికారికి ఉంటుందా? డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు, డివిజనల్ మేజిస్ట్రేటు ఎక్కడ ఉన్నారు? ఇది వ్యక్తులకు సంబంధించిన సమస్య కాదు. ప్రభుత్వ సమస్య. పోలీసు రాజ్యం తప్ప, ప్రజాస్వామ్యం లేదు. మన ముఖ్యమంత్రి గారు ఏ కారణంతో కృష్ణా జిల్లా ఎస్. పి. కి మెజిస్టీరియల్ పవర్స్ ఇచ్చారు? ఏ కారణంతో విశాఖ పట్టణానికి పోలీసు కమిషనర్‌ను ఏర్పాటు చేశారు? దీనిని బట్టి చూస్తే, ఈ ప్రభుత్వం అంతా ఒక వైపుకు పోతోంది. పోలీసు రాజ్యాన్ని పరిపుష్టం గావించే వైపుకు పోతున్నారు ఇది చాలా ప్రమాదకరం. మిలటరీ అయినా సివిల్ అధికారుల క్రిందనే పని చేస్తుంది కాని స్వతంత్రంగా పని చేయదు. పోలీసు డిపార్టుమెంటు కూడా సివిల్ డిపార్టుమెంటు క్రిందే పని చేయాలి. లేకపోతే ఈ ఎన్నికలు ఎందుకు? ఏ గ్రామానికి పోవాలన్నా, స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి ఉంది.

స్థానిక పోలీసుల దయ ఉంటే బ్రతుకుతాము. లేక పోతే చిత్రహింసల పాలవుతాము. వీరి దౌర్జన్యం విచ్చలవిడిగా జరుగుతోంది. కాంగ్రెస్ హయాములోనే ఈ రకంగా జరిగింది. పోలీసుల నేరాలను, వారు తమ స్వార్థం కోసం బలపరిచారు. కనీసం తెలుగు దేశం వచ్చిన తరువాత అయినా ఇది తగ్గుతుందేమో అనుకుంటే, ఏమి మార్పు లేదు. చాతకాని ప్రభుత్వంగానే పరిగణించడం జరుగుతోంది. కాంగ్రెసు వారి కాలంలో జరిగిన వాటి కంటే ఎక్కువే ఇప్పుడు జరుగుతున్నాయి. సామాన్యుడు పోలీసు స్టేషనుకు వెళ్లడానికి వీలు లేని పరిస్థితి ఉంది. ఇదా తెలుగు దేశం రాజ్యం? ప్రభుత్వం లేదు. ప్రజా నాయకులు లేరు. ప్రజా ప్రతినిధులు లేరు. విచ్చలవిడిగా వారు తమ ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించవచ్చుననే ధోరణి ప్రభుత్వానికి వచ్చింది. దీనిని గురించి ఆలోచించకపోతే చాలా ప్రమాద పరిస్థితి ఏర్పడుతుంది. పోలీసు డిపార్టుమెంటులో కూడా నిజాయితీపరులైన అధికారులు కొందరున్నారు. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వండి; అన్న విషయాన్ని ఇది వరకే మనవిచేశాను. అదే సమయంలో పోలీసు డిపార్టుమెంటు ఏ రకంగా మార్చబడిందో కూడా చెప్పాను. ఆ డిపార్టుమెంటును చక్కబరచాలంటే రెండు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలి. దానిని గురించి తరువాత చెబుతాను. వారు చేసిన నేరాలకు, మామూలు వ్యక్తులను ఏ విధంగా శిక్షిస్తామో, అదే రకంగా శిక్షించాలి. పోలీసు స్టేషనులో నేరాలు జరిగితే జ్యుడిషియల్ ఎక్వయిరి పెట్టాలి. At page 62 of the Police Commission's Report; it is said: "The following categories of complaits shall invariably be covered by such judicial inquiries: (i) alleged rape of a woman in police custody, (ii) death or grievous hurt caused while in police custody; and (iii) death of two or more persons arising from police firing in the dispersal of an unlawful assembly as defined in sec. 141 of the Indian Penal Code. Grievous hurt for this purpose means— a. emasculation; b. permanent privation of the sight of either eye or the hearing of either ear; c. permenent disfiguration of the head or face; d. fracture or dislocation of a bone; e. destruction or permanent imparing of the use of any limb or member thereof." పోలీసు లాకప్‌లో ఒక్కరు చనిపోయినా, మానభంగం కేసు ఆరోపించబడినా, హత్య జరిగినా న్యాయవిచారణ జరిపించాలి. బహిరంగంగా కాల్పులు జరిపినప్పుడు, ఒకరు కానీ ఇంకా ఎక్కువ మంది కాని చనిపోతే న్యాయవిచారణ జరగాలి. తప్పని సరిగా ఏమైనా జాగ్రత్తలు తీసుకోవాలంటే, గుంపును చెదరగొట్టడానికి టియర్ గాస్‌ను ఉపయోగించడమో, నీటిని వెదజల్లడమో, లాఠీ చార్జి చేయడమో, రబ్బర్ గోలీలను పేల్చడమో లేదా ఏ కాలకో తగిలేట్లుగా కాల్పులు జరపడమో చేయాలి కాని, నేరుగా మెదడుకో, గుండెకో పేల్చే పద్ధతిని అరికట్టాలి. ఒకరి కంటే ఎక్కువ చనిపోతే న్యాయ విచారణ జరపాలి. ఈ సూత్రాన్ని ఖచ్చితంగా అమలు చేస్తే, నేరాలు తగ్గుతాయి. చాలా మంది కంప్లయింట్ చేస్తున్నారు. కోర్టులకు పోతున్నారు, ఒక్క సమన్ కూడా నిందుతులైన పోలీసు అధికారుల మీద తీసుకోవడం లేదు. రెండు మూడు సంవత్సరాలు అయినా కూడా వారు కోర్టుకు హాజరు కారు. ఏదో దేశం

వదిలిపెట్టారా అంటే రోజూ పోలీస్ స్టేషన్‌లోనే ఉంటారు. మరి కోర్టుకు ఎందుకు హాజరు కారు? వారు కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తున్నారు.

సెర్చి వారంట్ తీసుకుపోతే ఆ వకీల్ మీద దౌర్జన్యము చేస్తున్నారు. 12-20 p.m.
పోలీసుల వైఖరిని తీవ్రముగా మార్చవలసిన అవసరం వుంది. ఎస్.సి., ఎస్.టి. సెల్స్ విషయానికి వచ్చేటప్పటికి ఇది పేరుకుమాత్రమే వున్నది. ఏ ఎస్. సి.కి, ఎస్.టి.కి న్యాయము చేస్తారా అంటే లేదని చెప్పవలసివస్తుంది. ఒక కేసును సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. కుమారి పుష్పలీల అనే అమ్మాయి ఆర్.టి.సి. లో గుంటూరు డివిజన్ అసిస్టెంటు ఇంజనీరు అఫీసులో క్లర్క్‌గా పనిచేస్తున్నది. 1981 నుంచి ఆమెను అవమానపరచటానికి నానా రకాల ప్రయత్నం జరుగుతోంది. ఆమె దరఖాస్తులు పెట్టుకొంటూ వస్తున్నది. ఎవ్వరూ విచారించలేదు. హరిజన మంత్రి కదా అని మహేంద్రనాథ్‌గారికి ఆమె పిటిషన్ యిచ్చింది. ఎ.పి. ఎస్.సి. వెల్‌ఫేర్ అసోసియేషన్‌వారు వచ్చి యిచ్చారు. దానిపైన చర్య తీసుకోనలేదు. ఆమెపై జరిగే అవమానాలను, దౌర్జన్యాలను వ్రాస్తు ఉద్యోగానికి రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని సమర్పించినది. దీనిపైన విజయవాడ రీజినల్ మేనేజరు, ఆర్.టి.సి. లోతుపాతులు చూడకుండా ఆమె రాజీనామాను అంగీకరించారు. ఇదేనా ఎస్.సి. సెల్ పని చేసే తీరు? హరిజన స్త్రీకి యిచ్చే రక్షణ యిదేనా? మొత్తము కాగితాలన్నీ ముఖ్యమంత్రిగారికి పంపించాలని కోరుతూ మీకు పంపుతున్నాను. ఆ అమ్మాయిని వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలి. ఆమెకు జరిగిన అవమానాల మీద విచారణచేయాలి. ఆమె రాజీనామాను అంగీకరించటానికి వీలు లేదు. ఆమెను ఉద్యోగమునుంచి తీసివేయడానికి వీలులేదు. హైకోర్టు అడ్వకేట్ కోకా రాఘవరావుగారి యింట్లో బలరామ్ అనే హరిజనబాలుడు జీవముకోసం వుంటున్నాడు. శాస్త్రి అనే అయన కొడుకు ఆ పిల్లవానిని నానా చిత్రహింసలపాలు చేశాడు. రాష్ట్రము మొత్తం మీద ఆందోళన కల్గించిన విషయం యిది హరిజన పిల్లవాళ్లను చిత్రహింసల పాలుచేస్తే 1000 కి ఒక కేసు ప్రజల దృష్టికి వస్తాయి. ఈరోజువరకు ఈ సంఘటనమీద తీసుకొన్న చర్య ఎవరికి సంతృప్తిని కల్గించలేదు. ఒక సెక్షన్ పోలీసు అధికారులు దీనిని బయటకు లాగాలి అనుకొంటే మరొక సెక్షన్ మాఫీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. డిపార్టుమెంటు అధికారులు మధ్యనే ఒక తగాదాగా తయారైనది. పోలీసు వ్యవస్థలో ఈరకమైన పరిస్థితి వుండకూడదు. పోలీసు వ్యవస్థపైన విచారించడానికి వన్ మ్యాన్ కమిషన్‌ని ప్రభుత్వం నియమించినది. వారిచ్చిన క్వశ్చనీర్‌ని చాల జాగ్రత్తగా చదివాము. పోలీసు డిపార్టుమెంటుని సక్రమ పద్ధతిలో నడపడానికి వున్నారా అంటే లేదని చెప్పాలి. పోలీసులను ఎంత ఎక్కువ చేయాలనేదే ఆలోచనగా కన్పిస్తున్నది. అవసరమైతే పెంచండి. దానికి నారమ్స్ వున్నాయి. 60 వేల జనాభాకు, లేక 150 చ. కి. మీటర్ల వైశాల్యముగల ప్రాంతానికి ఒక పోలీస్ స్టేషన్ వుండాలని నేషనల్ పోలీస్ కమీషన్‌కూడా చెప్పింది. పోలీసు ప్రజాస్వామికవ్యవస్థలో ప్రజలకు జవాబుదారీగా వుండాలి. నిజామ్ కాలము, బ్రిటిష్‌వారి కాలములో వలె దోపిడీ వర్గాలకు అనకూలముగా వుండకూడదు శివ ప్రకరణలో యివ్వబడిన

ప్రాథమిక హక్కులను అర్థము చేసుకోవాలి. అమలుచేయాలి. ప్రభుత్వ హామీలను పేదలకు పంచే చట్టాలను, కౌలుదారీ చట్టాలు, కార్మికుల ట్రేడ్ యూనియన్ హక్కులు ఇచ్చే చట్టాలు, సివిల్ రైట్స్ చట్టాలు అన్నీ కూడ పోలీసులకు స్పష్టముగా తెలియచేయాలి. కేవలం దెబ్బలు కొట్టడమే వారి పని అనుకొనే కాలము పోయింది. ఇదే పద్ధతిలో నడిస్తే మంచి సదుపాయాలను కలుగచేయాలని కేటాయించిన 400 కోట్లు బడ్జెటు బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని వారు గుర్తించి ప్రజలకు సేవ చేసేటట్లు చేయాలి. మొత్తము పోలీసు డిపార్టుమెంటు వైఖరిలో మార్పు రావాలి. పీపుల్ ఓరియెంటెడ్ పోలీసు వుండాలి. లా ఎన్‌ఫోర్స్‌మెంటు ఏజెన్సీగా వుండేవిధంగా అవసరమైన శిక్షణ యివ్వాలి. ఎడ్యుకేటెడ్ పెర్సన్స్‌ని తీసుకోవాలి. పోలీసు ఎన్.జి.ఓ.లు ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెప్పారు మేము సమ్మె చేయకున్నా గత ప్రభుత్వం నష్టాన్ని కలుగచేసినదని చెప్పారు. ఈ ప్రభుత్వం హామీ యిచ్చింది ఈ రోజువరకు వారి సమస్యను పరిష్కరించలేదు. పోలీసు ఎన్. జి. ఓ నాయకుడు ఎస్.ఐ.డిస్మిస్ అయిపోయాడు. అయనతోపాటు 180 మంది కూడ ఉద్యోగము నుంచి తీసివేయబడినారు ఈ ఎక్స్‌ట్రాడినరీ యాక్షన్‌ని రద్దు చేయాలి. అసోసియేషన్‌ని పెట్టుకోము అన్నారు. కక్ష సాధింపు చర్య మంచిది కాదు. క్రమశిక్షణ చర్యను రద్దు చేయాలని మనవి చేస్తున్నాను. కర్నూలు బెటాలియన్‌ని పునరుద్ధరించాలి. వారికి, వారి పిల్లలకు మందులు, తిండి వసతి గురించి పరిశీలించాలి. అప్పాయింటుమెంట్స్ ప్రొమోషన్స్, ట్రాన్సఫర్స్‌లో అక్రమము జరుగకుండా చూడాలి. వారి యోగక్షేమాలు చూడాలి. పోలీసులలో 2 రకాలు, సివిలియన్ పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు. వీరి పరిస్థితి చాల అధ్వాన్నముగా వుంది. హైదరాబాదులో వున్నవారిని ఏ శ్రీకాకుళంలోనో వేస్తారు. 6 నెలలైన భార్యాభర్తలు ఒకరి మొగము ఒకరు చూసుకొనడానికి అవకాశం వుండదు. వారిలో మానవత్వం నశించడానికి అవకాశం ఏర్పడుతుంది. వారి కుటుంబాలకు అందుబాటులో వుండేవిధంగా, 15 రోజులకొకసారైనా వచ్చి పోయేవిధంగా వుండేటట్లు బదిలీలు చేయండి. పశ్చిమ బెంగాలు పోలీసులకు నిత్య జీవితావసర వస్తువులను సబ్సిడి రేట్స్‌మీద యిస్తున్నారు. మూడింట రెండు వంతుల రేటుకు యిస్తున్నారు. పోలీసుల యోగక్షేమాలను దృష్టిలో పెట్టుకొన్నపుడు ఆ మాత్రము సదుపాయాలను వారికి కలుగచేయడం అవసరము. ఎందుకు అడ్డగోలుగా ఐ.జి.పి ల సంఖ్యను పెంచుతున్నారు? వారి సంఖ్యను పెంచడం మంచిది కాదు. ఐ.పి ఎస్, ఐ.ఎ ఎస్. ఆఫీసర్స్, ఐ పి.ఎస్. ఆఫీసర్స్ పోలీసు అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించినవారు వీరిని మరొకరకముగా ఉపయోగించుకొనడానికి వీలులేదు. డైరెక్టరు జనరల్ అఫ్ పోలీసు ఒకరు, లా అండ్ ఆర్డరు కోసము ఇంకొక ఐ. జీ. పి. ద్వంద్వ వైఖరిని సృష్టించుటవల్ల అంతః కలహాలకు దారి తీస్తున్నది. థామస్ గారికి జరిగిన అన్యాయం చూడండి. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వుండగా సుబ్బరామిరెడ్డిగారి సిమెంటు కుంభకోణాన్ని ధైర్యముగా పట్టుకొన్నదానికి యిచ్చిన ఫలితమా యిది?

విజిలెన్స్ కమీషన్ డైరక్టరేట్‌ని రద్దు చేశారు. ఎదో స్పిన్నింగ్ మిల్ చైర్మన్‌గా వేశారు. ఫిషరీస్ డిపార్టుమెంటుకు పంపారు ఇది దివాలా తీసింది. దానిని వయబుల్ యూనిట్‌గా తీసుకువచ్చేవరకువుంచి తరువాత పంపించేశారు. ఆయనకు 9 నెలల నుంచి జీతము లేదు. ఇల్లు కట్టుకొనడానికి తెచ్చుకొన్న అప్పునుంచి ఖర్చు పెట్టుకొంటున్నారు. ఇప్పుడు ఇన్‌స్టిట్యూట్ అఫ్ సివిల్ డిఫెన్స్‌కి పంపించారు. సమర్థులైన ఆఫీసర్లను శాంతి భద్రతలను కాపాడడానికి ఉపయోగించుకోవాలి. అయనకు రావలసిన ప్రొమోషన్స్‌ని ఆపివేశారు. జమ్మలమడుగు డి. ఎస్. పి. నాయుడు గారు గాంబ్లర్స్‌ని పట్టుకోవడానికి ప్రయత్నం చేస్తుంటే అయన ఇంటి మీద బాంబులు వేయడానికి గూండాలను తరలించారు. ఇదేనా ఎఫిషియెంట్ ఆఫీసర్లకు యిచ్చే మద్దతు? రాయదుర్గ్ పోలీస్ స్టేషన్‌మీద దాడి చేశారు. నిమిషాలమీద అక్కడున్న అధికారిని మార్చి వేశారు. తప్పులు చేస్తే శిక్షించండి. ఇండిపెండెంట్‌గా పని చేయడానికి అవకాశము యివ్వాలి. డ్యూటీలో తప్పుచేస్తే ఒక రకముగా చూడాలి. ఉద్దేశ్యపూర్వకముగా తప్పుచేస్తే మరొక విధంగా చూడాలి. రెండింటిని కలపడం మంచిది కాదు. పరిపాలనలో ఈ విశృంఖల జోక్యము చేసుకొనడం మంచిది కాదు.

కోర్టుల గురించి ఒక విషయం చెప్పాలి. ప్రజలలో కోర్టుల పట్ల ఇమేజ్ పడిపోతున్నది. రాజకీయ, డబ్బు ప్రభావాలకు లోనౌతున్నదిఅనే అప్రదిష్ట వస్తున్నది. దానిని దూరం చేయవలసివుంది. కోర్టుల స్వయం ప్రతిపత్తిని కాపాడాలి. వారికి ఇవ్వవలసిన అధికారాలు వారికి యివ్వండి వారికి ఫైనాన్సియల్ విషయంలో అధికారం లేదు. ఒక టైప్ రైటర్ కొనాలంటే, ఒక టైపిస్ట్‌ను ఎప్పాయింట్ చేసుకోవాలంటే వారికి అధికారం లేదు. స్టేట్ లెజిస్లేచర్‌కు తన ఫైనాన్సెస్‌పై ఎలాటి ఇండిపెండెంట్ అథారిటీ వున్నదో అలాటి స్వతంత్ర ప్రతిపత్తి కోర్టుకు కూడా ఇవ్వాలి. చీఫ్ జస్టిస్ మాధవరావుగారు ఒక ప్రకటన చేశారు, అది హిందూలో వచ్చిది. మన రాష్ట్రంలో 170 మున్‌సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులలో మునసిఫ్ మేజిస్ట్రేట్స్ లేరు. అవసరమైన వారికి ట్రయినింగ్ ఇవ్వాలి. మనకు ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఎందుకు? వారిచ్చే తీర్పు అమలు కావడంలేదు. తీర్పులు అమలు చేయండి, లేదా దానిని రద్దు చేయండి. మూడు సంవత్సరాల నుండి ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు చైర్మన్ లేడు. హైకోర్టు జడ్జిని పెట్టారు, అది మంచిది కాదు. పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, గవర్నమెంట్ ప్లీడర్స్ నియామకాలలో పక్షపాతం చూపడం జరుగుతున్నది. కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరి విషయంలో కేవలం విచారణ జరపడమే గాక వారికి శిక్షించే అధికారంకూడా వుండాలి

( మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్ )

అయ్యపురెడ్డిగారు లా మంత్రిగా వున్నప్పుడు కోర్ట్ ఫీ మినహాయింపుకు, లీగల్ ఎయిడ్ ఇవ్వటానికి బిల్లు తీసుకువస్తామని వాగ్దానం చేశారు. కాని ఆ బిల్లును ఇంతవరకూ తీసుకురాలేదు. వారు కోర్టు ఫీజ్ తగ్గిస్తామంటే ఈ ప్రభుత్వం కోర్టు

ఫీజ్ పెంచుతూ బిల్లు తీసుకువచ్చారు. అది మంచిది కాదు. ఆదాయాన్ని రాబట్టే మార్గాలు వేరు వున్నాయి. వాటి గురించి ఆలోచించాలి.

ఇక, పోలీసు డిపార్టుమెంటులో ఆర్థిక నేరాలను పట్టుకోటానికి స్పెషల్ వింగ్ ఏర్పాటు చేయవలసివుంది. దానికి అవసరమైన మార్పులు చట్టంలో తీసుకురావాలి.

జైల్స్ విషయానికి వస్తే అక్కడ భోజన వసతి సరిగా వుండటం లేదు. మీరిచ్చే రేషన్ చాలటం లేదు. మిస్ఎప్రొప్రియేషన్ జరుగుతున్నది. మందులు సరిగా సప్లయి కావడంలేదు. కరీంనగర్‌లో పిచ్చికుక్క కరిస్తే డాక్టర్ నిర్లక్ష్యం చేశాడని ఖైదీలు సమ్మె చేశారు. అభ్యుదయ పుస్తకాలు రాకుండా ఆపుతున్నారు. అది మంచి పద్ధతి కాదు. ఎడ్వైజరి బోర్డులు పెట్టారు. పోలీసువారి రిపోర్టుపై ఆధార పడకుండా వారి ప్రవర్తనపై ఆధార పడి నిర్ణయించాలి. విశాఖపట్టణంలో సూపరెంటెండెంట్ బాల నేరస్థులను కొట్టి చంపారు. అది మీ దృష్టికి వచ్చిందా. విచారణ జరిపారా, చర్యలు తీసుకున్నారా వాటి వివరాలు తెలియచేయండి. జైళ్లలో వుండే సిబ్బంది తమను పోలీసు వారితో సమానంగా చూసి జీతభత్యాలు వారితో సమానంగా ఇవ్వండి అని కోరుతున్నారు. పోలీసువారికి ఇస్తున్న డ్రెస్‌లో సగం కూడా జైలు సిబ్బందికి ఇవ్వడం లేదు. సంవత్సరానికి ఒక లాగు, ఒక చొక్కా చాలదు. వారిని పోలీసు వారితోపాటు సమానంగా చూడండి.

ఇక, ఫయిర్ సర్వీసెస్ అనేది నిర్లక్ష్యం చేయబడుతున్న డిపార్టుమెంటు. వారిస్టాఫ్‌ను ఎక్కువచేయాలి. వారికి వాహనాలు, ఇతర ఎక్విప్‌మెంటు ఇవ్వండి. లక్షరూపాయలు, రెండెకరాల భూమి ఇస్తే స్టేషన్ పెడతామని అంటున్నారు, ఇచ్చే చోట తీసుకోండి కాని అదే షరతు పెడితే చాలామంది భరించలేరు. ఆ నిబంధనను తొలగించండి.

మనకు వున్న పెద్ద ప్రింటింగ్ ప్రెస్‌ను మన పనులకు ఉపయోగించుకోలేకుండా ప్రైవేటువారికి ఇచ్చే దుస్థితిలో వున్నాము. అందులో పని చేసే అధికారులను వేయండి. విజయవాడ, వరంగల్లులలో గవర్నమెంటు ప్రెస్ పెడతామన్నారు ఇంతవరకు పెట్టలేదు. వెంటనే పెట్టండి. కార్మికుల నుండి ఎక్కువగా పని తీసుకొని వారి సమస్యలను పరిష్కరించండి. అదే విధంగా లక్షల విలువ చేసే యంత్రాలు పడి వున్నాయి. వాటిని సద్వినియోగ పరచండి. ఇక ముగింపుగా ఒక మాట చెబుతాను. కొత్తగా వచ్చిన తెలుగుదేశ ప్రభుత్వం తన వైఖరిలో మార్పు తెచ్చుకొని వ్యవసాయకార్మికుల, పేద రైతుల, కష్టజీవుల, ఇతర ప్రజల పారిశ్రామిక కార్మికుల విధానాలకు మేలు కలుగచేస్తూ వారికి మద్దతు ఇచ్చే పాలసిని అవలంబించాలి, దోపిడి వర్గాలకు సహాయపడే పరిస్థితులు వుండకూడదు. నేరాన్ని నేరంగా చూడాలి తప్ప రాజకీయ విచక్షణతో చూడకూడదని, నిజాయితీ పరులను ప్రోత్సహించాలని, నేరం చేసిన వారిపై వారెవరైనాసరే కఠినంగా శిక్షించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కిషన్‌రావు:—అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తున్నాను. తెలుగుదేశ ప్రభుత్వం న్యాయ

వ్యవస్థను, పోలీసు వ్యవస్థను చక్కగా రూపకల్పన చేసి ఈ డిమాండులను ప్రవేశ పెట్టిందని మనవిచేస్తున్నాను. గత ఎనిమిది మాసాలలో పోలీసు వ్యవస్థ చక్కగా లేదని చేసిన విమర్శలు వాస్తవానికి అతీతంగా ఉన్నాయని కూడా మనవిచేస్తున్నాను. ఇంతవరకూ ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగులు అందరూ కలిసి ఎప్పుడూ సమ్మె చేయలేదు. కాని ఈనాడు వారంతా కలిసి సమ్మె చేసినప్పటికీ ఎక్కడా ఎలాంటి లాఠిచార్జి కాని, హింసలు పెట్టటం కాని జరుగలేదు. ఇంత శాంతియుతంగా గత ముప్పయిఅయిదేండ్ల చరిత్రలో ఎప్పుడూ జరగలేదని మనవి చేస్తున్నాను. ఈ సమ్మె ఉధృతంగా జరిగితే, ఈ సమ్మె వల్ల ఈ ప్రభుత్వం పడిపోతుందని ప్రతిపక్షాలు ప్రగల్భాలు పలికారు. కాని ఉద్యోగులు సౌభ్రాతృత్వంతో, ప్రేమతో, ఆదరణతో, శాంతియుతంగా తమ డిమాండ్సును కోరిన వాటిని ప్రభుత్వం అంగీకరించటం ప్రభుత్వ విజయానికి శుభసూచన అని మనవి చేస్తున్నాను. అంతేకాదు, 12-40 p.m. అంతకంటే కూడా మనకు బాగా తెలుసు. ఎక్కడైతే మత సంఘటనలు జరిగాయో ఆరోజుల్లో జరిగిన సంఘటనలు గుర్తు చేసుకుంటే నిజంగా ఒక చక్కని వ్యవస్థ యీ రాష్ట్రములో వుండేనా అని భయకంపితులం అయ్యేవారము. ప్రత్యేకంగా హైదరాబాదు నగరములో మత కలహాలు వస్తున్నాయని ఆనాడు అనుకునేవారము. ఇండ్లు ఖాళీ చేసి ఎక్కడికైనా బయటకు వెళ్లిపోవాలనే విధానం వుంటూ వుండేది. గత 35 సంవత్సరాల చరిత్ర యిది అని మనవి చేస్తున్నాను. మొన్న మత కలహాలు జరిగినప్పుడు తప్ప యింతవరకు ఏ ముఖ్య మంత్రి స్వయంగా అక్కడికి వెళ్లి యీ సమస్యను పరిష్కరించి దానికి కావలసిన పోలీసు సిబ్బందిని సరైన పద్ధతిలో వినియోగించిన పాపాన పోలేదనేది సత్యం. ఆ సత్యాన్ని గుర్తించకుండా విమర్శే మా ప్రధాన కర్తవ్యమని మాట్లాడడం సరైన విధానం కాదని మనవి చేస్తున్నాను. ఆనాడు ప్రత్యేకంగా ఇక్కడ వుండే శాసనసభ్యులతో ముఖ్యమంత్రిగారు స్వయంగా పసీదుకు వెళ్లి హిందూ, ముస్లింల వద్దకు వెళ్లి మనమందరము సోదరులము యీ సమాజాన్ని కాపాడడం మన ధర్మమని ప్రబోధించడం, ఆ ప్రబోధముతో ఆనాడు శాంతి నెలకొనడం జరిగిందనేది సత్యం. ఈ నగ్న సత్యాన్ని ఎవరైనా కాదంటే అది ఆత్మవంచన తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. అంతేగాదు, అక్కడ జరిగినటువంటి విషయాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోడానికి అహోరాత్రులు కృషి చేసినటువంటిది యీ తెలుగు దేశము ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. పోలీసువారు ఎలాంటి కవ్వింపు చర్యలకు లోను కాలేదు. వారిలో అనైక్యత వుందనేది అర్థరహితమైనటువంటి విషయమని మనవి చేస్తున్నాను. వారందరు కూడా ఏకమై అనాడు వుండే పరిస్థితులలో కర్ఫ్యూ లేకుండా చేసినటువంటి ఘనత ఒక్క తెలుగు దేశానికే దక్కిందని మనవిచేస్తున్నాను. ఈ విధంగా మతకలహాలను అణచడం, ప్రభుత్వ అధికారులు మిగతావారు ప్రజల హక్కులను కాపాడుతూ ఒక న్యాయ పద్ధతితో పోలీసు వ్యవస్థను నిర్మాణం చేయడం జరిగింది. అయితే ఒక పద్ధతి జరుగుతున్నది, ఏమి చేస్తున్నారనే దానిగురించి మంచి మాటలు పేపర్లో రాక పోవడం విమర్శలు మాత్రమే రావడము వల్ల సమాజములో ఒక విధమైనటువంటి

వాతవరణం ఏర్పడుతున్నది వాస్తవాలను, నిజాలను సరైన పద్ధతిలో సమాజానికి అందించినాడే సరైన వాతవరణం, సుఖశాంతులు వుంటాయని మనవి చేస్తున్నాను. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టన్ చేయడం లేదు, దొంగతనాలు, దోపిడీలు జరుగుతున్నాయనే విమర్శలు రావడం జరుగుతున్నది, వాస్తవానికి దొంగతనాలు, దోపిడీలు జరిగిన వెంటనే పోలీసువారు ఎలాంటి పొలిటికల్ యింటర్‌ఫియరెన్సు లేకుండా వెంటనే ఆ దొంగలను, గూండాలను పట్టుకున్న సంఘటనలు కోకొల్లలు అని మనవి చేస్తున్నాను. ఈనాడు మేము ఎంత చేసినా తక్కువ చేశామని గుర్తించడం మా ప్రభుత్వం యొక్క ఐక్యమని పదే పదే మనవిచేస్తున్నాను. నేను యీ సందర్భంగా కొన్ని సూచనలు ముఖ్యమంత్రిగారికి చేస్తున్నాను. ఈనాడు ట్రాఫిక్ సమస్య గురించి శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది. ఆనాడు ఏ అవినీతి ధోరణితో ఎన్ని లైసెన్సులు యిచ్చారో మనకు తెలుసు. వాటి గురించి ప్రస్తావించదలచుకోలేదు. ఈనాడు చార్మినార్ చౌరస్తా చూచినా, ఆబిడ్స్ సెంటరు చూచినా, మోజాంజాహి మార్కెట్, అట్లా ముఖ్యమైన కూడలులను చూచినప్పుడు ట్రాఫిక్ విపరీతంగా వుంటున్నది. దానిని వెంటనే పరిష్కారం చేయవలసిన అవసరం వుందని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తునున్నాను. ఫ్లయిఓవర్ బ్రిడ్జెస్ కట్టాలనేది నా సలహా. రెండవది, అండర్ గ్రౌండు పెడెస్ట్రియన్స్ సబ్‌వేస్ నిర్మించడం చాలా అవసరమని భావిస్తున్నాను ఈ రెండు విషయాలలో అధిక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది దానికి డబ్బు సమస్య వచ్చినప్పుడు, మదరాసు నగరములో కావలసిన విధంగా వరల్డ్ బ్యాంకు అప్పు యిచ్చింది. వరల్డ్ బ్యాంకు నుండి గాని యితర దేశాల నుండి గాని ఏ విధంగా అయినా డబ్బు సమాకూర్చి ఫ్లయి ఓవర్ బ్రిడ్జెస్‌ను ఆబిడ్స్ సెంటర్‌లో, చార్మినార్ చౌరస్తాలో, మోజాంజాహి మార్కెట్ వద్ద, రాణిగంజ్ ప్రాంతంలో వెంటనే నిర్మాణం చేయడానికి కావలసిన చర్య తీసుకోవలసిన అవసరం వుంది. ఈ 5 సంవత్సరాలలో ట్రాఫిక్ ఎంత పెరుగుతుందనేదానికి అంచనా వేయడానికి కావలసిన నిపుణులను వేసి ఆ పని చేయించి అందుకనుగుణంగా ట్రాఫిక్ జామ్‌ను ఏ విధంగా కంట్రోలు చేయాలో దాని గురించి ఆలోచించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. లోడ్ షెడింగ్ అన్నప్పుడు అది ఎంతో దూరం వుంటుంది, కష్టముతో కూడిన సమస్య కాబట్టి అండర్ గ్రౌండు సబ్‌వేస్ పెడెస్ట్రియన్స్‌కు కావలసిన విధంగా నిర్మాణం చేయాలి. అంతేగాకుండా ప్రస్తుతం ఫలక్‌నుమా నుండి సికింద్రాబాదుకు వచ్చే రైళ్ళు సరిపోవు. దానికి కావలసిన విధంగా ఎలక్ట్రికల్ ట్రేన్స్‌ను ఏ విధంగా పెంపుదల చేయాలనేది ఆలోచించాలి. దాని గురించి మన ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి కావలసిన ఏర్పాట్లు చేయాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే, పోలీసు వ్యవస్థలో, యీ ట్రాఫిక్‌కు సంబంధించినంత వరకు హైదరాబాదు సికింద్రాబాదు జంటనగరాల్లోనే గాకుండా మిగతా నగరాలలో కూడా తగిన ఏర్పాట్లు చేయాలి. తగినన్ని పోలీసు స్టేషన్లు లేవు, పోలీసు సిబ్బంది కూడా తగినంత లేదు. అది వాస్తవం. దానిని దృష్టిలో పెట్టుకొని నేషనల్ పర్స్పెక్టివ్ ఎంత సిబ్బంది వుండాలనేది యిది వరకే తెలపడం జరిగింది,

దానికనుగుణంగా వెంటనే సిబ్బందిని ఏర్పాటు చేయాలి. ప్రత్యేకంగా సిటీలో సబ్‌ర్బన్స్‌లో కావలసిన పోలీసు స్టేషన్నును, పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలి.

ఇకపోతే డిటెక్షన్ పద్ధతి మాడర్నయిజ్ కాలేదు. యాంత్రికంగా పురోగమించిన అమెరికా పద్ధతి వుండాలని చెప్పడం లేదు. కాని యిప్పుడున్నది సరిగా లేదని భావిస్తున్నాను. ఈ డిటెక్షన్ పద్ధతి సరైన పద్ధతిలో లేకపోవడం వల్ల అమాయకులకు శిక్షలు పడడం జరుగుతున్నది. దాని గురించి అతి జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరముంది. వాస్తవంగా చూస్తే తప్పుచేసినవాడు తప్పించుకుని పోయినా పర్వా లేదు గాని తప్పు చేయనివాడికి శిక్ష పడడమనేది నిజంగా మహాద్రోహం. ఘోరమైనటువంటి విషయంగా పరిగణించాలి. కాబట్టి డిటెక్షన్ విధానాలను సరైన పద్ధతిలో కని పెట్టాలి. దానికి కావలసిన మోడర్న్ ఎక్విప్‌మెంటును ఏర్పాటు చేయవలసిన అవసరముందని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ఇక కోర్టుల వ్యవస్థకు వస్తే నిజంగా బాధాకరంగా వుందని మనవి చేస్తున్నాను. కేసులు పెట్టిన తరువాత ఎప్పుడు తీర్పు వస్తుందో తెలియకుండా వుంటుంది. తాను బ్రతికున్న రోజుల్లో వస్తుందా లేకపోతే చనిపోయిన తరువాత వస్తుందా ఆ జడ్జిమెంటు అనేది తెలియని దురదృష్టకరమైనటువంటి వ్యవస్థలో గత ముప్పది సంవత్సరాల నుండి వుంటున్నాము. ప్రాక్టీసింగు లాయరుగా నాకు వుండే అనుభవముతో చెప్పాలంటే ఎడ్జర్న్‌మెంట్స్, రిటన్ స్టేటుమెంట్స్, ఐ ఎ లు, ఫైలు చేయడం, వీటన్నింటిని బెంచ్ మీద గాకుండా కోర్టులో సూపరింటెంటు వద్ద ఫైలు చేసే విధానం ఏర్పాటు చేస్తే కాల్‌వర్కుకు పోయే సమయం మిగులుతుంది. కనీసం కాల్‌వర్కు గురించి రెండు నుండి మూడు గంటలు పని చేయవలసి వుంటుంది. కాబట్టి కాల్ వర్కు తగ్గించడానికి వెంటనే చర్య తీసుకొని సూపరింటెంటు ద్వారా గాని లేకపోతే ఆఫీసులో గాని దాఖలు చేసే విధానం ఏర్పాటు చేస్తే బాగుంటుంది అర్జంటు పిటిషన్సుకు కావలసిన రూల్సు వేరే వున్నవి. మామూలు అడ్జర్న్‌మెంటు టైమింగ్సు ఏవైతే వుంటవో, యిద్దరు పార్టీస్ ఏకమైనప్పుడు చేసే రూల్సుకు సంబంధించి అమెండుమెంటు చేయవలసిన అవసరముందని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. కోర్టులలో కూడా కరప్షన్ వుందనేది సత్యమైన విషయము. అందులో అడ్వకేట్సు మొట్టమొదట యివ్వవలసిన అవసరం వుంటుంది. అది మామూలుగా ఏర్పాటు చేసినటువంటి విధానం. ప్రాక్టీస్ చేసే ప్రతి లాయరుకు యిది అనుభవమే. 5, 10 రూపాయలు అక్కడ వుండే బెంచ్ క్లర్కుకో లేకపోతే మరో క్లర్కుకో యిస్తేనే వెంటనే అది నెంబరు అవుతుంది లేకపోతే ఎప్పుడో అవుతుంది.

ఈ విధానాన్ని రూపు మాపడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని 12-50 p.m. మనవిచేస్తున్నాను. పారిశ్రామికంగా అభివృద్ధి చెందే మన రాష్ట్రంలో ఒక విధానాన్ని ఏర్పాటు చేయాలి. ఈనాడు క్రయిమ్సు ఎక్కువ అవుతున్నాయి. అడల్ట్రేషను కేసులు ఎక్కువ అవుతున్నాయి. పొల్యూషన్ కేసులు ఎక్కువ

అవుతున్నాయి. వీటన్నింటిని ప్రభుత్వం చెకప్ చేయడం కష్టం. అందుచేత ప్రజలే వీటిని కోర్టుద్వారా తీర్మానం చేసే విధానాన్ని ఏర్పాటు చేయాలి. అటువంటి మార్పు మన లెజిస్లేషనులో రావాలని మనవిచేస్తున్నాను. వాటిని క్లాస్ యాక్షను సూట్సు అంటారు. వాటివల్ల ఏర్పడే పరిస్థితి గురించి చెబుతాను. ఎవరైనా ఫుడ్ అడల్ట్రేషను చేసారంటే వెంటనే ఆ ఫుడ్ పేకెట్సు తీసుకొని వెళ్ళి అక్కడున్నటువంటి నాన్‌ప్రాఫిటబుల్ ఆర్గనైజేషను లేకపోతే సోషల్ ఆర్గనైజేషనుకు అప్పగిస్తే వారు ఆ డామేజెస్‌కు దావా వేయవచ్చును. ఆ దావాకు కోర్టు ఫీజు ఏమీ ఉండదు. ఒకవేళ నాన్ ప్రాఫిటబుల్ ఆర్గనైజేషన్ దావా ఫైల్ చేసేది ఉంటే, సామాజిక సంఘ సంస్కర్తలు ఈ కేసు ఫైల్ చేసేది ఉంటే ఎలాంటి కోర్టు ఫీజు లేకుండా ఒక లక్ష రు. లకు కాని రెండు లక్షల రూపాయలకు కాని డామేజెస్‌కు దావా వేయవచ్చు. వాటికి కోర్టు ఫీజు కట్టవలసిన ఆవసరం లేదు. నేను అమెరికాలో నిక్సన్స్ అడ్మినిస్ట్రేషనులో లాయరుగా ఉన్నప్పుడు ఒక కేసు నా దగ్గరకు రావడం జరిగింది. ఒక యాపిల్ బాటిల్ ఉంది. అందులో ఒక కాక్‌రోచ్ ఉంది. ఆ బాటిల్ తీసుకొని వచ్చి నాకు ఇవ్వడం జరిగింది. దానిమీద దావా వేయాలని అన్నారు. నేను 25 వేల డాలర్సుకు దావా వేయడం జరిగింది. దానికి నేను ఎటువంటి కోర్టు ఫీజు కట్టలేదు. దానికి వెంటనే డిక్రీ కూడ ఇవ్వడం జరిగింది. 25 వేల డాలర్సు ఆ నాన్‌ప్రాఫిటబుల్ ఆర్గనైజేషనుకు ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఫుడ్ ఇనస్పెక్టరు చేస్తాడు లేకపోతే ప్రభుత్వాధికారి చేస్తారు అనడం కంటే ప్రజలకే ఆ అజమాయిషీ ఉండే విధంగా రూల్సు ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మిల్కు ఆడల్ట్రేషను, ఫీ అడల్ట్రేషను మొదలైన వాటిమీద, సబ్‌స్టాండర్డు గూడ్సుమీద ఈ క్లాస్ యాక్షను సూట్సుద్వారా దావా వేయవచ్చు. ఇప్పుడు గూడ్సు తయారు చేస్తారు, ఆ గూడ్సు సరిగా ఉండక పోవచ్చు. ఒక ఎలక్ట్రికల్ బల్బు ఉంటుంది. అది 20 రోజులు అయిన తరువాత కాలిపోతుంది. దానికి కారణం ఏమిటి? సబ్‌స్టాండర్డు అయి ఉంటుంది. కనుక టెక్నికల్ రిపోర్టు తీసుకొనివచ్చి సబ్‌స్టాండర్డు ఉందా లేదా అని కోర్టులో దావా వేసే విధానాన్ని ప్రజలకు ఇవ్వాలి. ఆ విధంగా ప్రజలు ఎప్పుడైతే కోర్టులో దావా వేస్తారో వారికి కోర్టుఫీజు లేకుండా చేయాలి. లీగల్ ఎయిడ్ సొసైటీ సక్రమంగా నడిస్తే ఆ లీగల్ ఎయిడ్ లాయరు ఫ్రీగా చేస్తాడు. కోర్టు ఫీజు లేకుండ వాదించడం జరుగుతుంది. ఈనాడు కంజ్యూమర్ ప్రొటెక్షను అనేది ఏర్పాటు చేయడానికి ఈ క్లాస్ యాక్షను సూట్సు అనేవి ఉపయోగంగా ఉంటాయని మనవిచేస్తున్నాను. రేషను షాప్సులోని బియ్యం కల్తీ జరుగుతున్నదని అదేవిధంగా వివిధ వస్తువులలో కల్తీ జరుగుతున్నదనే వార్తలు మనం వింటున్నాము. వీటిని ప్రభుత్వం కూడ కంట్రోలు చేయలేదు. వాటిని ప్రజలు కంట్రోలు చేయగలరు. ఏ ట్రేడరుకు అయిన ఇక లాభం లేదు. దావా వేస్తారనే భయం ఉండి సరైన వస్తువులు ఇచ్చే వ్యవస్థ ఏర్పాటు అవుతుందని మనవిచేస్తున్నాను.

మానవుడు సహజంగా చెడ్డవాడు కాదు అక్కడున్నటువంటి వాతావరణంవల్ల,

ఈ సమాజం పెట్టే బాధలవల్ల పడలేక చెడ్డవాడు అయ్యే అవకాశం ఉంది, జైలులో ఒక వ్యక్తి ఉన్నపుడు అతనికి సమాజం అంటే ఏమిటి, వ్యక్తిత్వం అంటే ఏమిటి అనే విధానం నేర్పాలి. అతనికి కావలసిన పనిని నేర్పే వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఈ బడ్జెటులో పొందు పరచడం జరిగింది. వారికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. జైలునుంచి బైటకు వచ్చిన తరువాత వాడి పరిస్థితి ఏమిటి? ఆతడు జైలుకు పోయి వచ్చాడని సమాజం ఎలివేస్తున్నది, ఆ పరిస్థితి ఉండ కూడదు. ఒకసారి పొరపాటు చేస్తే ఎప్పుడూ పొరపాటు చేస్తాడని అనుకోవడం పొరపాటని మనవిచేస్తున్నాను. అతను జైలులో ఏ పనులు నేర్చుకున్నాడో అదే ఉపాధి కల్పనా పథకాలను అతను జైలునుంచి వచ్చిన వెంటనే అమలు చేయాలని మనవిచేస్తున్నాను. ఈ సూచనలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వాటిని అమలు చేయడం బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు:— అధ్యక్షా, ఈ రోజున ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖా మాత్యులు, న్యాయ శాఖామాత్యులు పెట్టిన డిమాండ్సును హృదయ పూర్వకంగా బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. గత నెల రోజులనుంచి అసెంబ్లీలోను, బైట కాంగ్రెస్ పెద్దలు శాంతిభద్రతల గురించి మాట్లాడుతూ ఉంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది ఎందుకంటే 8 మాసాలలో ఏ రకంగా మార్పు వస్తుంది? ఈ ప్రభుత్వంలో మార్చాలనే ఆలోచనఉందా, లేదా, ఈ ప్రభుత్వాధినేతకు ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడలనేఅభిప్రాయం ఉందా, లేదా, ఏ పోకడలో పోతున్నది అనే ఆలోచన మిత్రులకు కలిగినట్లు లేదు. పోలీసు వ్యవస్థ గత 8 మాసాల నుంచి ఏమి చేస్తున్నది అని ప్రశ్నించేటటువంటి పెద్దలు ముఖ్యంగా గత 5 సంవత్సరాలలో తీసుకుంటే రమీజాబి, షకీలా లాంటి వారిని పోలీసు స్టేషనులో మానభం గాలు చేస్తే పట్టించుకోని కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అడుగుతున్నారు. కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా తాళ్ళపాలెంలో నలుగురు పెళ్ళికాని ఆడపిల్లలను మానభంగాలు చేస్తే ఆనాడు పోలీసు వ్యవస్థ పట్టించుకోకుండా ఉంటే, కాంగ్రెస్ పెద్దలు పట్టించుకోకుండా ఉంటే అప్పుడు శ్రీ ఎన్. టి. రామారావుగారు, నేను అక్కడికి వెళ్ళడం జరిగింది. అప్పటికి శ్రీ రామారావుగారు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. నేను నందిగామ సమితి అధ్యక్షునిగా ఉన్నాను. అప్పుడు శ్రీ రామారావుగారు అక్కడికి వెళ్ళి వెలవెల పడ్డ వారిని ఓదార్చి వెంటనే యాక్షను తీసుకోవాలని జిల్లా కలెక్టరుకు, ఎస్. పికి చెప్పడం జరిగింది. ఈనాడు మీరు ఎక్కడికైనా వెళ్ళండి పోలీసు స్టేషన్సులో ఇదివరకు ప్రజా నాయకుల ఒత్తిడి ఎక్కువగా ఉండేదని శ్రీ ఓంకార్ చెప్పారు. గతంలో శాసనసభ్యులు, రాజకీయ కార్యకర్తలు ప్రివిలేజెస్ ఎంజాయ్ చేసారు. ఈనాడు ఆ విధంగా మేము ఎంజాయ్ చేయలేకపోతున్నాము. ఈనాడు రాజకీయ పలుకుబడి, ఒత్తిడి తక్కువ అయిందని అధికారులు అంటున్నారు. ఇది కాదనడానికి లేదు. ఈనాడు రాజకీయ నాయకులు — ముఖ్యమంత్రినుంచి మంత్రి వరకు పోలీసు స్టేషన్సుమీద ఒత్తిడి చేయడమనేది లేదు. నందిని పిల్లిగా, పిల్లిని

నందిగా చేసే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను. అయినా ఇంకా మార్పు రావాలి గత 30 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడైనా ఒక పోలీసు అధికారిని సస్పెండు చేసాయా? శ్రీ పవిత్రన్‌ను సస్పెండు చేసిన ఘనత మా తెలుగు దేశం ప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను. విజయవాడలో విజిలెన్సు ఆఫీసరుగా ఉన్నటువంటి శ్రీ వెంకట రెడ్డిగారిని సస్పెండు చేసింది ఈ తెలుగు దేశం ప్రభుత్వం కాదా? అనేక మంది ఎస్. ఐలను — లంచాలు తీసుకున్న వారిని సస్పెండు చేసింది ఈ తెలుగు దేశం పార్టీ కాదా. ఈ ప్రభుత్వం కాదా? శ్రీ రాజశేఖర రెడ్డిగారు నవ్వుతున్నారు. గతంలో ఆయనకు ఈ అనుభవం లేదు. వారికి ఈ సస్పెన్షనులు అంటే ఏమిటో తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో ఎవరైనా తప్పుచేస్తే వారికి ప్రమోషను ఇవ్వడం అలవాటు ఉంది. ఈ వేళ ఈ పోలీసు వ్యవస్థలో ఐ.జి.పి. నుంచి మామూలు అధికారి వరకు తప్పు చేస్తే సస్పెన్షను జరుగుతుందనే భయం వారి హృదయాలలో లేక పోలేదు. గత 30 సంవత్సరాలుగా వారు అలవాటు పడ్డారు. ఈనాడు మార్చడానికి ప్రయత్నం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. అయితే ఇటీవల 8 మాసాల కాలంలో ఏమి చేసారని అడుగుతున్నారు. ఈనాడు మనకు నేర ప్రవృత్తి పెరుగుతున్నది. అది సినిమాల ద్వారా కాని డిటెక్టివ్ పుస్తకాల ద్వారా కాని, అది జాతీయ, అంతర్జాతీయ ఫినామినా అని మనవిచేస్తున్నాను,

1-00 p.m. ఇటీవల మన రాష్ట్రంలో అందె వేసిన చెయ్యిగా పరిగణింపబడుతున్నటువంటి దోపిడీ గాంగులు 27 గాంగులను పట్టుకుంటే అందులో ఐదు గాంగులను మరాటా గాంగులను పట్టుకోవడం జరిగింది. ఈ రకముగా పెద్ద పెద్ద గాంగులను మరి ఎప్పుడైనా ఐదు సంవత్సరాల కాలములో గతములో పట్టుకోవడం జరిగిందా? ఈ వేళ హైదరాబాదు నగరములో శాంతిభద్రతలకు ప్రమాదము జరిగిందని చెప్పి మన శాసన సభలో ఆందోళన పడుతూ ఉంటే ఈ వేళ ఎక్కడో ప్లానుగా అర్గనైజుడుగా వచ్చినటువంటి గాంగులను పట్టుకోవడంలో పోలీసు సఫలీకృతం కాలేదా? ఈ రకంగా మనం వైఫల్యం చెందింది, పోలీసు లేదు అని చెప్పుకుంటూ ఉంటే అక్కడ ఉన్నటువంటి గాంగులు ఏ రకంగా ఆలోచిస్తారు. ఈ వేళ ఎక్కడనుంచో ఢిల్లీ నుంచి వచ్చినటువంటి గాంగులను వారు అనేక బాధలు పెడుతున్నప్పటికి కూడా వరుసగా బాంబులు వేసుకుంటూ పోతున్నప్పటికి మధిర పోలీసులు ఆ గాంగును పట్టుకుని మధిరలో అరెస్టు చేయడం జరిగింది, అది ఖమ్మం పరిధిలో జరిగిందని మనం మరిచి పోకూడదు. ఇక్కడ హైదరాబాదు నగరంలో క్రయిము బ్రాంచి ఆధ్వర్యంలో అనేక మైనటువంటి గాంగులను పట్టుకుని ఎక్కడనుంచో అక్కడ మరాటా నుంచి, ఉత్తర్ ప్రదేశ్ నుంచి మధ్య ప్రదేశ్ నుంచి ఢిల్లీ నుంచి వచ్చినటువంటి వారిని గురించి మన అందరికి తెలిసినటువంటిదే. అయితే ఇంక చాలడం లేదు. ఎప్పుడో 1972లో 27,000 కేసులు ఉంటే ఈ వేళ 54000 కేసులు అయినాయి అంటే సంవత్సరానికి డబుల్ కేసులు పెరిగేటటువంటి పరిస్థితి ఒక దశాబ్దానికి వచ్చేప్పటికి జరిగింది. కాని పోలీసుల సంఖ్య వెయ్యికి 9 మందే ఉన్నారు; 72లో ఈ వేళ కూడా అంతే మంది ఉన్నారు. ఆంధ్రదేశంలో వెయ్యికి 9 మంది మాత్రమే

ఉన్నారు. నేషనల్ వైజుగా చూసుకుంటే పోలీసుల సంఖ్య 12 మంది ఉన్నారు వెయ్యికి కనీసం భారత స్థాయిలో 12 మంది ఉంటే రాష్ట్రంలో కూడా అదే స్థాయిని పెంచకపోతే పెరుగుతున్నటువంటి ఈ నేరప్రవృత్తిని ఈవేళ అదుపు చేయడం కష్టం అవుతుంది. పోలీసు వ్యవస్థని మార్చాలని ప్రయత్నం చేస్తున్నటువంటి ముఖ్యమంత్రిని కూడా నేను అభినందిస్తున్నాను. నేను 1972 నుంచి 77 దాకా ఎం.ఎల్.ఏ.గా ఉన్నాను ఆ తరువాత ప్రజాహిత కార్యక్రమాలలో ఉన్నాను. ఈవేళ ఉన్నాను. హైదరాబాదు నగరంలో మత కల్లోలాలు జరిగితే మరి 20, 25 మంది కత్తి పోట్లు చచ్చిపోకుండా కనీసం జరిగినటువంటి సంఘటన 1983 జనవరిలో మొగల్‌పురాలో జరిగిన తరువాత ఒక రోజు కూడా కర్ఫ్యూ విధించకుండా శాంతిభద్రతలను కాపాడడంతో ఆనాడు ముఖ్యమంత్రి గారు పాద యాత్రలు జరపడమే కాకుండా మన మత సామరస్యం కోసం ఇక్కడ వివిధ వర్గాల వివిధ భిన్న జాతులవారిని కలిపి ప్రయత్నం చేయడం మనం హర్షించాలి. నిన్న హైదరాబాదు చార్‌మినార్ దగ్గర భాగ్యలక్ష్మి టెంపుల్‌ని ధ్వంసం చేయడానికి ప్రయత్నంచేశారని అంటే దాని పట్ల కూడా ఆవేదనతో 24 గంటల లోపల ఆ సమస్యను పరిష్కారం చేయడం కోసం ముఖ్యమంత్రి శాంతి భద్రతలను కాపాడడం కోసం చొరవ చూపుతున్నాడు అనడానికి నిదర్శనం కాదా అని చెప్పి నేను అంటున్నాను. ఈ పరిస్థితులలో మీకు తెలుసు. ఎన్.జి.ఓ.ల స్ట్రయికు వచ్చింది. ఏదిపోద్ది ఎక్కడైనా నాలుగు పోలీసు కాల్పులు జరుగుతాయి దాని పేరుతో సెంట్రల్ హోం మంత్రిగారికి రాష్ట్రపతి గారికి ప్రైమ్ మినిష్టరు గారికి ఉత్తరాలు వ్రాసి ఇక్కడ శాంతిభద్రతలు లేవు కాబట్టి ఈ ప్రభుత్వాన్ని దించవచ్చును అని చెప్పి చెట్టుక్రింద నక్కలలాగ కూర్చొన్నారు. పాపము అన్న ఎన్. టి. రామారావుగారు ఈనక్కల పాలిట భూడిద కొట్టారు. ఒక్క పోలీసు కాల్పులు జరగకుండా ఒక్క ఇన్‌సిడెంటు లాటీ చార్జి జరగకుండా 5 లక్షలమంది ఎంప్లాయిస్ ఉద్యోగులలో వారు స్ట్రయికుకి పోతే ఆంధ్రప్రదేశంలో ఎక్కడా కూడా పోలీసు కాల్పులు కాదు కదా కనీసం లాటీ జరగకుండా శాంతియుతమైనటువంటి ఆందోళన ఆంధ్రదేశంలో ఒక 15 సంవత్సరాలు రాజకీయ అనుభవము కలిగిననాకు రాని ఘటన అనే విషయాన్ని నేను మనవిచేస్తూన్నాను. దీనికి ఈ ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం లేదా? అంతేకాని ఈవేళ ఉన్నటువంటి పరిస్థితులలో ఈవేళ నేను పొగడడం లేదని పోలీసులను భుజాన వేసుకోవడానికి నేను సిద్ధముగా లేను. కాని పోలీసు వ్యవస్థను మార్చడానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకున్నది అనేది నేను ఖచ్చితముగా చెప్పగలను. శాంతిభద్రతలను కాపాడడంలో మాన భంగాలు అరికట్టించడంలో ప్రయత్నం చేస్తూ ఉంది. ఆవేదన ఉంది. ఎక్కడైతే బాధ ఉందో ఎక్కడైతే ఆవేదన ఉందో ఎక్కడ అయితే సోషల్ అన్‌రెస్టు ఉందో అక్కడికి ఈప్రభుత్వం పరుగిడుతూ ఉందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఈవేళ నిమ్మకు నీరెత్తినట్లుగా కూర్చోవడం లేదు. ఎక్కడైతే ఈ వేళ సోషల్ ఇన్‌జస్టిస్ జరుగుతూ ఉన్నదో అక్కడికి వెళ్లాలి అనే పిలుపు ఈవేళ మా ప్రభుత్వ అధినేతలు దగ్గర నుంచి మాకు ఉన్నది. కనుక

ఈవేళ మేము పోలీసు వ్యవస్థను మార్పించడం కోసం ప్రయత్నం చేస్తూ ఉన్నాము. ఇంకా నాలుగున్నర సంవత్సరాలు ఓపిక పట్టవలసింది గా నేను మీకు మనవి చేస్తున్నాను. మీ సహాయం కూడా కావాలి. కేవలం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం తోనే కాదు. అన్ని పక్షాల బాధ్యత ఇది. పోతే నేను ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుకి ఒక విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. మీరు కేంద్ర ప్రభుత్వానికి ఒక సూచన చేయండి. ఇండియన్ క్రిమినల్ ప్రొసీజర్ కోడు మార్చాలి. పోతే పోలీసు వ్యవస్థని మార్చినా మనం ఎంత గందరగోళాన్ని మనం ఈవేళ ఉన్నటువంటిది ఎంత సరిదిద్దాలని ప్రయత్నం చేసినా ఈవేళ మనం ఇండియన్ క్రిమినల్ ప్రొసీజరు కోడు రాజ్యాంగంలో ముద్దాయిలకు సరిఅయినటువంటి శిక్ష జరగడం లేదు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం నిదర్శనమైనటువంటి ఈ లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగంలో ఈవేళ దుష్టులు కోర్టుల ద్వారా అయితేనేమి లేకపోతే ఈవేళ వాళ్లకి చట్ట రూపేణా ఉన్నటువంటి అధికారాల రూపేణా అయితేనేమి వాళ్ళకి భద్రత చేకూరుతూ ఉంది. కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అడగండి. మీరు ఇండియన్ క్రిమినల్ ప్రొసీజరు కోడుని మార్చాలి. దుష్టులను శిక్షించడంకోసం ఈ చాడు ప్రొవిజన్ తీసుకురావాలిని నేను మనవి చేస్తున్నాను. ఈవేళ మానభంగాలు చేసినటువంటి దానికి మూడుమాసాల కాలంతో వాడి శిక్షని రద్దు చేస్తే వాడు మానభంగాలు ఎట్లా అపుతాడు అని అడుగుతూ ఉన్నాను. ఈవేళ దోపిడీలు బందిపోటు దొంగతనాలు, హత్యలు చేసినటువంటి వాడిని ఈవేళ మీరు వెంటనే కఠినమైన శిక్షలు విధించడంకోసం ఈవేళ మనకు ఉన్నటువంటి ఇండియన్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ను మార్చకపోతే సాధ్యం కాదు కనుక మీ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి సూచించవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. అంతేకాదు ఈవేళ అనేకమైనటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఈవేళ మనం కానిస్టేబుల్సుని పెంచడంకాదు. ఇంప్రుడు టెక్నాలజీని ఉపయోగించాలి. కంప్యూటర్ సిస్టాన్ని పోలీసు వ్యవస్థలో మార్చాలి ఎక్కడో అన్యాయం జరిగిందని ఒక పోలీసు కానిస్టేబులు తన కేంద్ర కార్యాలయానికి చెప్పాలి అనుకుంటే వెంటనే చెప్పగలిగేటటువంటి వైర్ లెస్ సెటిలే కాకుండా అక్కడ కంప్యూటర్ సిస్టమ్ లేటెస్టు టెక్నాలజీ ఉండాలని మనవి చేస్తున్నాను. ఇంకొకటి ఉంది పోలీసు వ్యవస్థలో. ఎవరైతే తప్పుచేస్తాడో ఒక ఎస్.ఐ.యో లేకపోతే ఒక ఎస్.పి.యో, వాడిని తీసుకుపోయి ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్సులో పెడతారు. అక్కడైతే మోడరనైజేషన్ కావాలి అభివృద్ధి చెందాలి చక్కటి శిక్షణ ఇవ్వాలి అంతే, అక్కడికి తీసుకుపోయి అవినీతిపరుడుని చేయడం కాదు, అక్కడికి తీసుకువెళ్లి ఎఫిషియంటుని అనుభవజ్ఞుడని సమర్థుడని చేసి ఆయన ద్వారా శిక్షణ ఇప్పించాలిగాని అవినీతిపరుడు అయిన వాడిని పనిష్‌మెంటు క్రియాగా ఇక్కడ ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్స్‌లో వేయకూడదు అని చెప్పినేను ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అంతేకాదు, ఇంకా అనేకమైనటువంటి ట్రాఫిక్ విషయాలలో మన మిత్రుడు కృష్ణారావుగారు చెప్పినట్టుగా, మనం ఈవేళ మద్రాసులో బెంగుళూరులో మనము చూస్తూ ఉన్నాము. అక్కడ

సబ్ వేస్, ప్లాయి ంవరలో ఈ వేళ దేశంలో పెరుగుతున్నటువంటి ఇండస్ట్రీలు ఈ ట్రేడు యూనియన్ వీటి అన్నిటివల్ల అన్‌రెస్టు పెరిగేటట్టు ఉంది వీటికి తతణ మైనటువంటి కట్టుబాట్లుచేయవలసినటువంటిది అవసరంఉన్నది. కనక ఈ పరిస్థితిలో పోలీసు వ్యవస్థలో మానసికమైనటువంటి వారికి ట్రేడిషనల్ ఏటిట్యూడ్యషనల్ మార్పు తీసుకురావడానికి కూడా ప్రయత్నం చేయాలని యు.కె.లో, జపానులో ఇట్లాంటి ట్రయినింగు ఉంది అట్లా ఆ ఒక ట్రయినింగు ఉంది. ఇట్లా వాళ్లలో ఒక ఏటిట్యూడులో మార్పు తీసుకువచ్చి మరి వాళ్లు ప్రయత్నం చేసి దానికి మార్పు రావాలి అని ఉద్దేశం పైన నేను మాట్లాడుతూ ఈవేళ ఈ ప్రభుత్వం తీసుకుంటున్న టువంటి చర్యలను నేను సమర్థిస్తూ జైలు విషయంలో చెబుతాను. మన జైళ్లు విషయం మానవతా దృష్టితో చూడాలి ఒక మానవుడు తప్పుచేయడం సహజం. తప్పుచేసిన తరువాత అతనిని బాధ పెట్టాలి అనేటటువంటి ఉద్దేశంతో అతను వెళ్లిన తరువాత పాశ్చాత్తాపము పడవచ్చు. ఆ పాశ్చాత్తాపము మనము గమనించాలి. దాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైతే అక్కడ ఆధునికమైనటువంటి నూతన పద్ధతులను మనం జైలులో ఉపయోగించాలి. అదే విధంగా ప్రిమెచరర్సు రిలీజ్‌కి కూడా అవకాశాన్నిచ్చి దానికి ఈ ప్రభుత్వం ఉదారంతో వ్యవహరించాలి, పెరోలు ఇచ్చేదానిలో కూడా పెట్టే కండిషన్సుని చాల జాగరూకతతో ఆలోచించి ఎప్పుడో అతడు ఆవేశంగా ఉద్రేకంగా చేసినటువంటి హత్యనో తప్పునో ఎల్లప్పుడు ఉంటాడు అన్నటువంటిది కాకుండా అతను పట్ల మానవతా దృష్టి చూపెట్టాలని మనవి చేస్తూ న్యాయశాఖకు సంబంధించి శాతగారు కోర్టులో కేసు వేస్తే మనవుడు దాకా కేసు చూసే పరిస్థితిని సివిల్ లిటిగేషను పోతూ ఉంది. అసలు దీనిమీద మనకు అజమాయిషీ లేదు. కోర్టులు అంటే మనకు పెద్దభయం. లీగల్ అంటే లెజిస్లేషను పట్టించుకోకూడదు. ఎగ్జిక్యూషన్ పట్టించుకోకూడదు అనే రాంగు కన్‌సెప్టు ఉంది దానిని మార్చాలని మనవిచేస్తున్నాను. ఒక సివిల్ లిటిగేషను ఒక తాలూకా మేజస్ట్రేటు దగ్గర వడేస్తే సబ్ జడ్జి దగ్గర నుంచి జిల్లా సేషన్సు దగ్గర నుంచి హైకోర్టు దగ్గర నుంచి సుప్రీమ్ కోర్టుకి వచ్చేవ్పటికి లిటిగేషన్ ఉన్న ఆస్తి శాస్త్ర అమ్ముకోవలసిన పరిస్థితి ఒడిపోయినవాడు వెంటనే ఏడిస్తే గెలిచిన వాడు ఇంటికి వచ్చి ఏడ్చే పరిస్థితి కోర్టుల వ్యవస్థ ఉంది. ఎందుకు ఈ సిలేని మనం ఆపలేము? వెంటనే కోర్టులో కేసు వేస్తే ఆ కేసులో ఉన్నటువంటి మెరిట్సు డిమెరిట్స్ మీన ఆలోచించి మరి కేసులు పెండింగు లేకుండా ఆలోచించడానికి లీగల్ సైడుగా వారు ఏక్షను తీసుకోకూడదు అని అడుగుతూ ఉన్నాను. ఇటీవల ఆంధ్రదేశంలో చాల కొత్త తాలూకాలను పెట్టారు. ఆ తాలూకాలలో మేజస్ట్రేటు కోర్టులు లేవు. మున్సిఫ్ మేజస్ట్రేటు కోర్టులు లేవు. ఎందుకు మీరు అన్ని తాలూకా హెడ్‌క్వార్టర్సులో మున్సిఫ్ మేజస్ట్రేటు కోర్టులు పెట్టడానికి వీలు లేదు? ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంలో ఘోషిస్తూ ఉన్న పేద వారికి న్యాయ సహాయం చేస్తాము అని. ఏ పేద వాడికి న్యాయ సహాయం చేస్తూ ఉన్నారు? వెంటనే లీగల్ ఎయిడును పూర్ పీపుల్‌కి మీరు అందించడానికి ప్రయత్నం చేయండి. ఈ పరిస్థితులలో ఆ రకమైన ఆలోచనలు తీసు

కోండి. ఫైరు సర్వీస్‌కి సంబంధించి అన్ని తాలూకా కేంద్రాలలో ఫైరు స్టేషనులు పెట్టకుండా ఎక్కడో రివెన్యూ డివిజనల్ హెడ్‌క్వార్టర్సులో ఫైర్ స్టేషనులు పెడుతూ ఉంటే ప్రతి వేసవి కాలంలో అందులో ఉష్ణోగ్రత అధికంగా ఉన్నటువంటి కోస్టల్ ఆంధ్ర ప్రాంతం, తెలంగాణా రాయలసీమ ప్రాంతాలలో ఈ వేళ తాలూకా హెడ్‌క్వార్టర్సులో లేవు. అక్కడ ఏదో ఫైరు స్టేషనులు పెట్టాలి అంటే నాలుగు ఎకరాలు స్థలము పెద్ద బిల్డింగు కట్టించి ఇవ్వమంటే కనీసం అక్కడ చాల పేదరికముగా ఉన్నటువంటి బలహీన వర్గాలు నివసించేటటువంటి వెనుకబడ్డ తాలూకాలలో ఏ రకముగా ఇస్తారు అని అడుగుతూ ఉన్నాను.

1-10 p.m. కనుక యిప్పటికి రైతాంగం శ్రమ జీవులు, కష్టజీవులు పన్నులు రూపేణా యీ ప్రభుత్వానికి యిస్తూ ఉంటే మరల యిండివిడ్యువల్‌గా యివ్వవలసిన అవసరం యేమి ఉంది? అందువల్ల మీరు తాలూకా హెడ్‌క్వార్టర్సులో కనీసం రెండు తాలూకాలకు అయినా సరే ఒక ఫైరు స్టేషను పెట్టండి. అది పెట్టేప్పుడు వారు విరాళాలు యివ్వాలని, స్థలాలు యివ్వాలని, బిల్డింగులు కట్టించాలని యిన్‌సిస్టు చేయకుండా ఉచితంగా యేర్పాటు చేయవలసిన నైతిక బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దీనిని విస్మరించడం సాధ్యం కాదు. శాంతి భద్రతలు కాపాడడం ఏ విధంగా అవసరమో అదేవిధంగా డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ యే రకంగా కాపాడాలని మన బాధ్యత అనుకుంటామో ఆ విధంగానే మన ప్రజల ఆస్తులను కూడా కాపాడడానికి అక్కడ ఉచితంగా ఫైర్ స్టేషన్స్ పెట్టాలి. ఇకపోతే విజయవాడలో 5 సంవత్సరముల నాడు కట్టించిన ప్రింటింగు ప్రెస్ ఉంది. అక్కడ ప్రాంతీయ ముద్రణాలయం పెట్టినామన్నారు. అది ఐడిల్‌గా ఉంది. అక్కడ విజయవాడ ముత్యాలంపేటలో కొన్ని లక్షలరూపాయలు ఖర్చు పెట్టి అక్కడున్నటువంటి ప్రాంతీయ ముద్రణాలయం పెడతారని కృష్ణా జిల్లాలో నిరుద్యోగ యువకులు యెదురు చూస్తూ ఉంటే దీనిని వాయిదా వేసి కూర్చోవడంలో ప్రయోజనం యేమిటి? ఈ విధంగా ప్రజలు ధనాన్ని ఆర్థిక వనరులను ఈ నాడు దుర్వినియోగం చేయడంలో ఉపయోగం యేమిటి? కనుక వెంటనే విజయవాడలో ప్రాంతీయ ముద్రణాలయం ప్రారంభించాలని కోరుతున్నాను. ఆర్థిక మంత్రిగారు పెట్టిన పెన్షను స్కీము ఉంది. ఒక ఉద్యోగస్థుడు ఉద్యోగంలో ఉండి చచ్చిపోతే అతనికి యివ్వవలసిన పెన్షన్ అతను భార్య హైదరాబాదు చుట్టూ తిరగలేకపోతున్నప్పుడు ఆ విషయంలో ఆ చనిపోయిన ఉద్యోగస్థునికి రావలసిన పెన్షను, పి. ఎఫ్. యిటువంటివి వెంటనే యిప్పించేందుకు ప్రయత్నం చేయండి తర్వాత వృధాప్యపు పెన్షను ట్రెజరీ నుంచి రావడం చాలా కష్టంగా ఉంది. ఇవన్నీ అజమాయిషీ చేయాలి. మన విజయవాడలో ఒక ఎస్.పి.ని యెందుకు పెట్టినారు, అట్లాగే విశాఖపట్నంలో కమీషనరుగారిని ముఖ్యమంత్రిగారు యెందుకు వేసినారని ఓంకార్ గారు అడిగితే నాకు ఆశ్చర్యంగా ఉంది. విజయవాడలో 4 సంవత్సరముల నాడు ఒక మానవుడు మానవుడుగా, ఒక స్త్రీ సాధారణంగా వెళ్లి సాయంత్రానికి వస్తుందనే నమ్మకం లేదు. విజయవాడలో ఎస్.పి.ని పెట్టడం వల్లనే అక్కడ లా అండ్ ఆర్డరు బ్రహ్మాండంగా మెయిన్‌టైన్

అవుతున్నది. అక్కడ పేరు మోసిన యాంటీ సోషల్ ఎలిమెంట్స్, నేను, పేర్లు చెప్పవలసిన అవసరం లేదు. ప్రతిపక్షాల వారికి తెలుసు; వారు యీ నాడు యేమీ చేయలేని పరిస్థితిగా విజయవాడలో ఎస్.పి.ని వేయడం వల్లనే శాంతి భద్రతలు కాపాడబడుతోంది. అక్కడ పోలీసు వ్యవస్థను మార్చడం వల్ల, ప్రత్యేకమైన పోలీసు విభాగాన్ని పెట్టడం వల్లనే జరిగింది. ఈ నాడు మహారాష్ట్రలోను, పూనాలోను, తమిళ నాడు మున్నగు మన పక్క రాష్ట్రాలలో కమీషనరేట్‌లు ఉన్నప్పుడు మన ఆంధ్రదేశంలో విశాఖపట్టణంలోను, విజయవాడలోను యీ కమిషనరేట్స్‌ను పెట్టి అక్కడ శాంతి భద్రతలను కాపాడండని ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యకు మద్దతు ప్రకటిస్తు యీ నాడు పోలీసు స్టేషన్స్ అనేక బాధలలో ఉన్నాయి. ఏ నాడో బ్రిటిషు వారి కాలం నాటి పోలీసుస్టేషను ఉన్నాయి. అద్దెకు తీసుకున్నా యిళ్లల్లో ఆత్మహత్యలకు అవకాశం కూడా ఉంది. అందువల్ల లాకప్‌తో కూడిన ఆధునిక పోలీసు స్టేషన్లు పెట్టి వ్యవస్థను మార్చండి. పోలీసు స్టేషన్లు పెంచడంతో పాటు కానిస్టేబుల్స్, సబ్ యిన్స్‌పెక్టర్స్ సంఖ్య పెంచండి. శాంతి భద్రతలు కాపాడడానికి సి.ఎం. గారు చేసే కృషిని ముందుకు సాగించి, ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్య 6 కోట్ల మంది జనం గర్విస్తున్నారు. నేను యీ డిమాండును సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా ఈ నాడు ముఖ్యమంత్రిగారు సభ ముందు పెట్టిన పోలీసు ఆడ్మినిస్ట్రేషన్ డిమాండునోట్‌ను, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దీనిని చదివి పెట్టినారో, చదవకుండా పెట్టినారో సందేహంగా ఉంది. ముఖ్య మంత్రిగారు దీనిని చదివి ఉంటే దీనిని అప్రూవ్ చేయమని, దీనిని ప్రవేశపెట్టి డిస్కషన్ చేయమని అనుమతించే వారు కాదు. కేవలం పోలీసు వారు వ్రాసి యిచ్చిన రిపోర్టు మాత్రమే యీ సభ ముందు యీ నోట్ పెట్టినట్లుగా కనపడు తోంది. ముఖ్యమంత్రిగారు పెట్టినట్లు కనపడడం లేదు. ఈ డిమాండు నోట్‌లో ముఖ్యమంత్రిగారు గవర్నమెంటుకు శాంక్షను కొరకు పెట్టినామంటున్నారు. అంటే ఆంధ్రప్రదేశ్‌లో యింకొక గవర్నమెంట్ ఉన్నదా? అనే సందేహం కల్గుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో యింకొక గవర్నమెంటు పని చేస్తే దానికి ముఖ్యమంత్రి యెవరని అడుగుతున్నాను. ఈ నోట్‌లోనే పేజి నంబరు 19 కనుక చూస్తే దీనిలో ఉన్నటువంటి Scheme for 1983-84 ఒకసారి చదివి చూడండి. ఈవిధంగాఉన్నప్పుడు ఈ సభలో సభ్యులుఅమాయకులు, అసమర్థులు అనుకున్నారా? ఏమి అనుకొని ఈ సభముందు యీ డిమాండు నోట్ పెట్టడం జరిగింది. ముఖ్య మంత్రి హోదాలో ఎన్.టి. రామరావుగారు ప్రవేశపెడుతున్న ఈ నోటు యెవరు పెడుతున్నారనే సందేహం ఉంది. దీనిని చూడకుండా యే విధంగా పెట్టినారు ఐ.జీ. గారు పెట్టినట్లుగా కనపడుతోంది. పేజీ నంబరు 19 లో అయితే "Scheme for 1983-84"--- For 1983-84, an amount of Rs.70,00 lakhs as Government of India share has been provided in the Budget. Under the State Component also a sum of Rs. 82 lakhs has been provided in the Budget, for the scheme the details for 1983-84 have been called for from

the Units and proposals will be submitted to the Government for administrative sanction. In the meantime sanction for a sum of Rs. 42.40 lakhs for the purchase of 53 jeeps have been received for 1983–84. ఎవరి ద్వారా ఎవరికి అందినాయి? రిసీవ్డ్ అంటున్నారు. ముఖ్యమంత్రిగారు రిసీవ్ చేశారా? ఐ.జీ.పి. గారు రిసీవ్ చేశారా? అర్థం కాకుండా ఉంది It is said "Have been recived for 1983-84 under modernisation scheme from the State Government" ఇంకొక గవర్నమెంటు ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తోందా అనేది అనుమానంగా ఉంది. ఇదే కాదు 27 వ పేజీలో చూస్తే యిది కూడా చిన్న తప్పు అనుకోవడానికి లేదు. అమాయకంగా పెట్టినారనడానికి నికి వీలులేదు. ఏమి చూసుకోకుండా యిచ్చిన రిపోర్టును యధాతథంగా చదవడమే ధ్యేయంగా పెట్టుకున్న యీ ముఖ్యమంత్రిగారు వీరిని అనుసరిస్తున్న మంత్రులు యీ పద్ధతినే నడపాలనుకుంటే యీ ప్రభుత్వం యెంతో కాలం నడవదు

Sri A. Madan Mohan :—Sir, under the Demands putforth by the Chief Minister in his capacity as the Home Minister, as pointed out by the Hon' ble Member it is mentioned "that the sanction of the Government is awaited", This is certainly an alarming situation. Well, I am unable to understand as to who is the Government, So for as the concept of the Government is, naturaly, the Ministers and the Chief Minister and the Chief Minister as head of the State, has presented the Demand. For him to say "that it requires sanction of the Government"–has to be explained to the House. So I request the Chief Minister, through you as to what he means by Government?

Mr. Speaker :—What is the impropriety in it?

Sri A. Madan Mohan :—Sir, I am not questioning the impropriety but that is not the correct form of putting it.

(INTERRUPTIONS) (BELL)

Mr. Speaker :— Why do you worry about their English.

Sri S. Jaipal Reddy:—Sir, the impropriety in this is :—This note has been circulated to the House by the Minister Whether it is Minister or Chief Minister, it is the Government. There fore there is no distinction between the Chief Minister and the Minister and it is better that Smt. Prasunagaru understands it. As Sri Narendra rightly pointed out, it reads like a note presented by the Department to the House. It does not read like a note presented by the Minister to the House. Under the Rules of procedure in the House, a note has to be presented to the House by the Minister. The department cannot do it straight away. That is exactly the point of Order. The point here is, this note was supplied to the Minister-in the particular case to the Chief Minister by the Department. While presenting the Reoprt, the drafting must have been suitably readopted. It was

not done. The department cannot present the note to the House at all. This only shows that casual, mechanical and cavilier manner in which the notes are prepared and supplied to the House

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—నా పాయింట్ ఏమిటంటే the presentation of the Report is with defective drafting of the Report by the people concerned. హోం డిపార్టుమెంటు వారు నోటు తయారు చేశారు. ఆ నోటును సభకు ఇచ్చేటప్పుడు సంబంధించిన మినిష్టరు వారు గాని, ఆఫీసు గాని మాడిఫయి చేసి, వారి పేరుతో సభకు సబ్‌మిట్ చేయాలి. ఇది మన ప్రాక్టీసులో వుంటున్నది. ఉదా. పెన్షన్‌కు కేటాయించాలని అనుకొంటున్నాము, ఇది ప్రభుత్వ ఆలోచనలో వుంది అని అన్నపుడు అందులో తప్పులేదు. ఎందుకంటే ప్రభుత్వము కన్సిడర్ చేస్తున్నది కాబట్టి. అంతేగాని, ఎవరో మామూలుగా వారు వ్రాసించారు. ప్రభుత్వ పరిశీలనలో వుంది అంటే ఏ ప్రభుత్వము? ఎవరు? అందువల్ల వ్రాసిన నోటు డిఫెక్టివ్‌గా వుంది. తమరు కూడా రూలింగ్ ఇవ్వాలి. సభలో డిమాండ్సు మూవ్ చేసేటప్పుడు, డిమాండు ఫస్ట్‌పర్సన్‌లో వుండాలి. సి.ఎం. గారో లేక మినిష్టరు గారో ఎవరు మూవ్ చేస్తున్నారో, వారి పేరుతో వారి భాషలో వుండాలి. 1.20-p.m.

Mr. Speaker:—What is wrong in it? It may be defective in the printing.

Sri N.T. Rama Rao:—Sir, I express my regrets to the House through you that it is a technical drafting mistake.

శ్రీ ఏ. నరేంద్ర:—ఇంకొకటి చెప్పవలసి వుంది. పేజి 27-ఎలక్ట్రిఫికేషన్-ఇందులో మరొకటి గమ్మత్తుగా వుంది. "During the year 1982-83, no funds have been provided for electrification of buildings from lumpsum grants. However, four administrative buildings and 39 quarters have been ordered to be electrified during 1982-83 with a budgetted total expenditure of Rs. 51,185 and sanction for 12 administrative buildings and 350 duarters, at a total expenditure of Rs. 3,21,850-all to be electrified, for which the Government sanction is awaited." ఈ విధంగా వుంటే రిగ్రెట్ చేస్తున్నానంటే సరిపోతుందా? ఈ విధమైన అవకతవకలద్వారా ఈ విధమైన పద్ధతిన ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వము నడుస్తున్నదా లేదా అనేది దీన్నిబట్టి తెలుస్తుంది. ఈవిధమైన పద్ధతిద్వారా కేవలము ప్రజలను మభ్యపెట్టడమే కాకుండా పోలీసు యంత్రాంగము ఏవిధంగా పనిచేస్తున్నదో దానిని గురించి ఉపన్యాసిస్తూ, తెలుగుదేశం ప్రభుత్వమును స్థాపించుకునేముందు, ఎన్నికల ప్రణాళికలో అనేక వాగ్దానాలు చేశారు. ఇప్పటికి మీరువచ్చి 8 నెలలు అయినా, ఆ వాగ్దానాలను నిలబెట్టుకొనుటకు ఏమాత్రం ప్రయత్నించలేదు. పోలీసులు ప్రజలను రక్షిస్తారనే నమ్మకము ప్రజలలో పోయింది. కలుకుబడిగల వారి సొమ్మును కాపాడడం, విద్రోహ చర్యలకు పాల్పడేవారిని భలపరచడం ఈవిధంగా పోలీసు శాఖలో అన్ని

స్థాయిల్లో అవినీతి పెచ్చుపెరిగి పోయింది. పోలీసుశాఖలో రాజకీయ నాయకుల జోక్యముకల్ల పోలీసు సామర్థ్యము దెబ్బతింటూవుంది. అధికారంలో వున్న వారి ప్రయోజనాలను పరిరక్షించడమేనని పోలీసు శాఖ భావిస్తున్నట్లు తోస్తున్నది. తెలుగు దేశం ప్రభుత్వము అధికారంలోకి రాగానే పోలీసు శాఖను ప్రక్షాళణం చేసి, పటిష్టవంతం చేస్తుంది. అవినీతిపరులను ఏరివేస్తుంది, నిజాయితీపరులైన అధికారులకు వారి విధి నిర్వహణలో ఎలాంటి అవరోధాలులేకుండా చేస్తుంది, పోలీసు శాఖ పనులలో రాజకీయ నాయకుల జోక్యము లేకుండా నివారణ చర్యలు తీసుకంటుందని, పోలీసు శాఖలోని ఉద్యోగుల వేతనాలను మెరుగుపరస్తూ, సిబ్బందికి గృహ నిర్మాణం వగైరా సదుపాయలు కలిగిస్తుంది, ఏ కేసయిన 3-4 నెల్లలో పూర్తి అయేటట్లు చూస్తుంది, కోర్టులలో వున్న కేసులను ప్రారంభిచిన నాలుగు నెల్లో ముగించేలా తెలుగుదేశం ప్రభుత్వము ప్రయత్నిస్తుందని, అంతే కాకండా, పోలీసు పనితీరును పర్యవేక్షించడానికి, ఒక బోర్డును ఏర్పాటు చేస్తూ, అందులో గవర్నరు, ముఖ్య మంత్రి గారు హూం మినిష్టరు, అసెంబ్లీ స్పీకరు, విధానపరిషత్తు చైర్మన్, ప్రతిపక్ష నాయకులు, వైస్‌చాన్సెలర్, 4-5 ప్రముఖ వేత్తలు, రిటైర్డు జడ్జెస్, పాత్రికేయులుగాని, లేకపోతే సీనియర్ ప్రభుత్వ అధికారులు గాని వుండేటట్లుచేసి అవినీతిని నిర్మూలిస్తారని అనుకొన్నాము. వచ్చి 8 నెలలయినా ఏమాత్రం చర్యలు తీసుకొన్నది? పోలీసు శాఖలోని మనస్తత్వాన్ని మార్చిందా? పోలిసుల్లో వున్న జటిలత్వాన్ని రూపుమాపిందా? ఈనాటికి కూడా భేదం ఏమి కనిపించడం లేదు. పాత పరిస్థితులే వారిలో కనబడుతున్నవి. అత్యాచారాలు తగ్గుతున్నాయి అని మంత్రులు గాని, ముఖ్యమంత్రి గాని ప్రశ్నల సమయంలో సమాధానాలు ఇస్తున్నారు. ముఖ్యమంత్రిగారు యిచ్చిన ఈ నోటు చూస్తే పెరుగుతున్నాయి అనేది కనబడుతున్నది ఈ రిపోర్టులో యిచ్చిన ఐ.పి.సి. క్రింద ఎన్ని నేరాలు మోపబడ్డాయో, ఆనేరాల గురించి, పేజి 28లో ఒకసారి చూడండి.

హైదరాబాదు నగరంలో 1982లో 6151 నేరాలని వారంటున్నారు. 1982లో అయితే, 83లో ఇది కేవలము నాలుగు మాసాలవరకే అంటే ఏప్రిల్ వరకే తీసుకొని ప్రవేశపెట్టారు. ఈనాలుగు మాసాలలో నే 2124 నేరాలు నేది రిజిష్టరు చెయబడ్డాయి. నాలుగు మాసాలు అయిపోయి 9వ మాసంలో వున్నాము. అంటే ఐదు మాసాలు గడిచిపోయాయి, అయితే ఈ ఐదు మాసాలలో ఎన్ని నేరాలు జరిగాయో ఇక్కడ నోటులో లేదు. తొమ్మిది మాసాల నేరాల వివరణ చూస్తె 6 వేలకు మించిపోయినట్లు కనబడుతున్నది. 6151 కేసులు 1982లో అయితె కేవలం నాలుగు మాసాలలోనె రెండు వేల చిల్లర వున్నట్లు కనబడుతున్నది.

1.30-p.m. ఈ విధంగా ఏ విషయాన్ని గురించి చూసినా హత్యలు హైదరాబాదు నగరంలో 1982 సంవత్సరంలోనే 43 హత్యలు జరిగాయి. తరువాత 4 మాసాలలో 1983 ఏప్రిల్ నాటికి 19 హత్యలు అయినాయి. ఈ 5 మాసాల తరువాత కాలంలో యింకా ఎన్నో హత్యలు జరిగినవి. ఇక బందిపోటు దొంగతనాలు 1982 లో 12 జరిగాయి, ఇది గవర్నమెంటు వారే ఒప్పుకుంటున్నారు.

హైదరాబాదు నగరంలో 1982 లో కేవలం 12 బందిపోటు దొంగతనాలు జరిగితే యీ ప్రభుత్వం వచ్చిన తరువాత 4 మాసాల కాలంలో 9 బందిపోటు దొంగతనాలు జరిగాయి. నేరాలు సంఖ్య పెరుగుతున్నదా, తగ్గుతున్నదా అంటే యీ విషయాలన్నీ పరిశీలిస్తే అర్థం అవుతుంది. నేరాలు ఏమి తగ్గలేదు. వారు యిచ్చిన నోట్ ప్రకారం చూస్తే 1982 లో తెఫ్ట్–హౌస్ బ్రేకింగు కేసులు 5046 కేసులు అయినాయి అందులో డిటెక్షన్ అయిన కేసులు 52.66 మాత్రమే.

మిష్టర్ స్పీకర్ :—ఈ సమావేశమును 6–9–1983 వ తేదీ ఉదయం 8-30 గంటలవరకూ వాయిదా వేస్తున్నాను.

సమావేశం 1-31 నిమిషంకు వాయిదా పడినది.

## APPENDIX

## REPORT OF THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 30TH AUGUST, 1983

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 30th August, 1983 in regard to the Business to be transacted in the Assembly in the evening sitting from 4-00 p.m. on 13th September, 1983.

| | | |
|---|---|---|
| 13-9-1983 (Tuesday) | Evening 4-00 p.m. | 1. The Andhra Pradesh Horse Race (Abolition of Turf Agencies) Bill, 1983. |
| | | 2. The Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited (Merger of certain Co-operative Societies) Bill, 1983. |
| | | 3. The Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) Bill, 1983. |
| | | 4. Sri Padmavathi Mahila Viswa Vidyalayam Bill, 1983. |